$F = 2^n$

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT

Eleventh day of the Third Session of
The Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 1st September, 1969.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

PIG IRON INDUSTRY AT JAGGAYYAPET

801 —

*410 (1696)Q. Sri T.V.S. Chalapathi Rao (Vijayawada East) :- Will hon. the Chief Minister be pleased to state :

(a) is it a fact that the Government proposed to establish a Pig Iron Industry at Jaggayyapet in Krishna District ;

(b) if so, when it was established ;

(c) if not, the reasons therefor ;

(d) is it not a fact that the iron ore available in that area was exhausted ; and

(e) what are the new Industries that the Government propose to establish in the District of Krishna under their new District-war Industrialisation Plan ?

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :— (a) No, Sir.

(b) Does not arise

(c) There are no special factors favouring the location of a Pig Iron Plant at Jaggayyapet.

(d) Available ore is not adequate for economic operations.

(e) Government do not propose to establish any new industries on their own excepting to provide the facilities for the growth of industries by way of Test Houses, Quality Marking Centres, Development Areas. I would like to further add that Government also are considering to set up on their own or, to promote on their own some projects here and there in the State.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— పక్క కొశ్చన్‌కు 'నో' అన్నారు. 59 లో ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంటువారు రెండు వాల్యూమ్స్ పబ్లిష్ చేశారు. 'పోటెంషియల్ ఆఫ్ ఇండస్ట్రీస్, ఆంధ్ర ప్రదేశ్ అని, వాల్యూమ్ - 1 లో సర్వే చేశారు. వాల్యూమ్ - 2 లో ఇండికేట్ చేశారు ఏ డిస్ట్రిక్టులో ఏమేమి పెడతామనేది. అక్కడ పిగ్ ఐరన్‌కు సూటబుల్ కండిషన్స్, ఐరన్ ఓర్ వున్నదని, దాని పెరసెంటేజ్ బాగున్నదని వాల్యూమ్ - 2 లో ప్రభుత్వమే నాకే ప్రకటించారు. అది చూసే నేను ఈ ప్రశ్న వేయడం జరిగింది. అయితే ప్రపోజల్ లేదంటున్నారు. దయచేసి, యింకొకసారి పరిశీలన చేయిస్తారా ?

Sri K. Brahmananda Reddy :- An area of 333.05 hectares near Jaggayyapeta was sanctioned for mining on lease to the Andhra Pradesh Mining Corporation. The Corporation mined and exported a total quantity of 3,24,317 tonnes of iron ore till the end of 1966-67 from the lease-hold. The mining lease was surrendered as the quantity of ore available in the area was not economically workable. The iron ore available in Jaggayyapeta area either in terms of quantity or quality does not merit the location of a pig iron plant there.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు : - ఆ రిపోర్టు ఏ టేబిల్ మీద వచ్చినదో ముఖ్యమంత్రి గారు చెబుతారా ? ఈ డిస్కవరీ — 'రామెటీరియల్ ఫాక్ట్ ఫిట్ ఫర్ ఓపెనింగ్ ఎ పిగ్ ఐరన్ ఫ్యాక్టరీ ఎట్ జగయ్యపేట' అనే రిపోర్టు వచ్చింది అన్నారు. దాని తేదీ ఏమిటో చెబుతారా ? 59లో వచ్చిన రిపోర్టు ఆ విధంగా వున్నది అన్నారు. అంతేగాక, ఆంధ్ర సిమెంటు కంపెనీవారు సిమెంటు మాన్యుఫ్యాక్చరింగ్ అనుకుని, దానిని పిగ్ ఐరన్ ఫ్యాక్టరీగా కన్‌వర్ట్ చేయడానికి లైసెన్సుకు ఎప్లయ్ చేశారు. అదికూడా — 'అండర్ యాక్టివ్ కన్‌సిడరేషన్ ఆఫ్ ది గవర్నమెంటు' అని చెప్పారు. అసలు యిప్పుడు అదేమీ లేదంటున్నారు. తరువాత, యీ మైనింగ్ కార్పొరేషన్‌కు పట్టాలిచ్చారు యిచ్చి, లీజ్ ఆంతా ఏ జరిగిందో.... అదంతా ఒక పెద్ద చరిత్ర. ఆ విషయాలను నేనిప్పుడు వాటిని అడగదలచలేదు. అసలు యిప్పుడు ప్రపోజలే లేదంటున్నారు. అందువల్ల నేను అడుగుతున్నాను.

Sri K. Brahmananda Reddy :— If the hon. Member wants us to have a re-look into the matter we can look into it, Sir. But the information that is here now does not enable us to promote an industry there.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— డిస్ట్రిక్టువారి స్కీమ్సులో కృష్ణాజిల్లాకు ఏమైనా ఎలాట్ చేస్తున్నారా ? అని అడిగితే లేదు అన్నారు. అంతకుముందు ప్రభుత్వంవారు ఒక పాలసీ ఎనౌన్స్ చేశారు. ఈ 'గ్రీన్ రివల్యూషన్' వచ్చిన తరువాత, దూరప్ ఏరియాస్‌లో ఎర్ల్స్ వెట్ వున్నదని, దానిని ఎ ట్రార్ చేయడానికి డిస్ట్రిక్టువారీగా స్కీమ్సు తయారుచేశామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ విధంగా ప్రకటించినందువలననే, కృష్ణాజిల్లాకు ఏమి యిస్తున్నారు ? అని నేను అడిగాను. అది కూడా లేదు అన్నారు. ఎందువల్లనో దయచేసి చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— కృష్ణాజిల్లాలో కూడా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ తరఫున కొన్ని ప్రొమోట్ చేశారు. ఇంకా కొన్ని ప్రమోట్ చేస్తున్నారు. బహుశా, ఇండస్ట్రీస్ డిమాండు వచ్చినప్పుడు మీకు కొన్ని డిటెయిల్స్ క్లుప్తంగా చెప్పే అవకాశం వుంటుందని అనుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) :— 'ఫార్టర్స్ ఫేవరింగ్'గా లేవని అన్నారు. ఏ ఏ ఫాక్టర్స్ కావాలి? కర్నూలు జిల్లా డోన్ ప్రాంతంలో పిగ్ ఐరన్ ఎక్కువగా వున్నదని.

మిస్టర్ స్పీకర్ - ప్రత్యేక ప్రశ్న వేయండి. అది కృష్ణాజిల్లాకు సంబంధించిన ప్రశ్న.

శ్రీ పి. సుబ్బయ్య :— ఏ ఫాక్టర్స్ వుంటే ఫేవరింగ్‌గా వుంటుందో సెలవివ్వమని అడిగాను. అలాగే కర్నూలు జిల్లాలో కూడా సరియైన, ఫేవరింగ్ ఫాక్టర్స్ వున్నట్లుగా తెలుస్తున్నది. ప్రభుత్వం అక్కడ కూడా ప్లాంటు స్టార్టు చేయడానికి ఆలోచిస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఆ ఫాక్టర్స్ వుంటే ఆలోచన చేయవచ్చు.

శ్రీ పి. సుబ్బయ్య : — ఆ ఫాక్టర్స్ ఏమిటి?

Sri K. Brahmananda Reddy :-- Iron ore is an essential raw material.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— కళా వెంకట్రావుగారు ఇండస్ట్రీస్ చూస్తున్న టైములో — అక్కడ ఐరన్ ఓర్ వున్నది. అది బయటకు పంపిస్తే మనం ఎప్పుడైనా నష్టపడతామేమో, యిక్కడనే దానిని ప్రిజర్వ్ చేయాలని, అమ్మకూడదని ఒకప్పుడు అనుకున్నారు. సరే, అమ్మారు. మైనింగ్ కార్పొరేషన్‌కు యిచ్చాము అన్నారు. మైనింగ్ కార్పొరేషన్‌కు యిచ్చిన తరువాత, ఆ ఐరన్ ఓర్ వున్నదని, దానిని అమ్మకూడదని అనుకున్నారు, యిప్పుడది ఎట్లా పనికిరానిది అయిపోయింది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : - చెప్పానుగదా. మైనింగ్ కార్పొరేషన్ వారు ఐరన్ ఓర్ 3 లక్షల 24 వేల టన్నుల చిల్లర ఎక్స్‌పోర్టు చేశారు. ఇప్పుడున్న ఓర్ క్వాంటిటీగాని, క్వాలిటీ గాని పిగ్ ఐరన్ ప్లాంటును సమర్థించదు అని మనవి చేశాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు చుంకోక విషయం చెబుతున్నారు. క్వాంటిటీ తగ్గితే అది వేరే విషయం క్వాలిటీ మారిపోయింది, ఇప్పుడు అక్కడ పిగ్ ఐరన్ ప్లాంట్ పెట్టడానికి వీలులేని విధంగా మారిపోయింది అంటున్నారు. అదెట్లా జరుగుతుంది? ఇప్పుడు పట్టుకుపోయిన వారు ఓర్ పట్టుకెళ్లారా, లేక ఉత్తరాళ్లు పట్టుకెళ్లారా? ఓర్ ఒకప్పుడు చక్కనిది, ప్లాంట్ పెట్టడానికి సరిపోయినదని చెప్పినది యిప్పుడెట్లా మారిపోయింది?

Sri K. Brahamananda Reddy : The quantity and quality of the iron ore available at Jaggayapeta does not permit setting up of a plant there.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : క్వాంటిటీ తగ్గిపోయింది అంటే అర్థం చేసుకుంటాము. కాని, క్వాలిటీ మారిపోయింది అంటున్నారు. అదీ మనకు కావలసిన పాయింట్.

మిస్టర్ స్పీకర్ — మంచి క్వాలిటీ అంతా పోయిందండి. ఇది పుండేదంతా— not upto the quality.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఎట్లా పోతుందండీ? రాళ్ళు ఏరుకోవడం అయితే అట్లా జరగవచ్చు కాని ప్రస్తుతమున్న కొద్దీ, యింకా క్రిందికి పోయిన కొద్దీ మంచి క్వాలిటీ వస్తుంది తప్ప, క్వాలిటీ మారదు; తగ్గవచ్చు. అది వేరే విషయం.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—నా మనవి ఏమంటే— అక్కడ పిగ్ ఐరన్ ఫ్యాక్టరీ పెట్టాలని సంవత్సరాలు ప్రభుత్వంలో కూడా డిస్కస్ చేశారు. అప్పుడు మేమంతా వెళ్ళి మెమొరాండం యిచ్చాము, ప్రకాశంగారికి. ఇప్పుడు మా కంప్లెయింట్ ఏమిటంటే— ఇక్కడ దానిని ఉపయోగించకుండా ఎక్స్‌పోర్టు కొరకు పెట్టేశారు. ఇప్పుడు 60 శాతం పైన పెరస్ కంటెంట్ వున్నదని గవర్నమెంటు ఇండస్ట్రియల్ పిపార్టుమెంటు రిపోర్టులో వున్నది. పేజీ నం 25 వెనక నోటులోగారు కూడా చెప్పారు... That country which exports its raw-material is destined to ruin' యిప్పుడు ఆ పాలసీ అంతా రివర్స్ అయిపోయి, రా మెటీరియల్ అంతా ఎక్స్‌పోర్ట్ అయిపోతున్నది. కాబట్టి, ఐరన్ ఫ్యాక్టరీ పెట్టమంటే పెట్టకుండా అంతా ఎక్స్‌పోర్టు అయిపోయింది కాబట్టి యిప్పుడు చేయడం న్యాయమా?

Sri K. Brahamananda Reddy :—I have nothing to say. Iron ore is being exported to Japan under an agreement from Bailadella and other places.

GODAVARI WATER TO VISAKHAPATNAM

302—

*302 (7436) Q. Sarvasri Vavilala Gopala Krishnasya and K. Appala Naidu (Srungavarapakota).—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government are aware that a scheme of diverting Godavari water to Visakhapatnam at a cost of Rs 20 crores was submitted by Dr. K. L. Rao, Minister for Irrigation and Power, Government of India on 6-8-1968; and

(b) if so, what are the details and what was the action taken by the State Government thereupon?

Sri K. Brahmananda Reddy :- (a) The State Government have ordered investigation of the scheme on the suggestion of Dr. K. L. Rao.

(b) The scheme is only a water supply scheme to Vizag town. It is proposed to take water from Godavari through pipes and no irrigation is contemplated under the scheme The feasibility of the scheme is yet to be assessed after the investigation of the scheme is completed and the results of investigation are known.

COMPLETION OF INVESTIGATION FOR DIVERSION OF GODAVARI WATER TO VIZAG.

303—

*: 84 (1579) Q. Sarvasri P.O. Satyanarayana Raju (Yemmiganur), G. Sivaiah (Puttur) and K. Appala Naidu:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether there are any proposals before the Government to divert Godavari waters to Visakhapatnam district;

(b) if so, whether the investigation has been completed;

(c) the estimated cost of the scheme;

(d) whether any Central aid is sought; and

(e) when is the scheme likely to be commenced?

Sri K. Brahmananda Reddy:—(a) Yes, Sir.

(b) No, Sir.

(c) Government have ordered the investigation of the scheme. The present estimated cost of the scheme is about Rs. 25 crores.

(d) Not for the present.

The feasibility and time schedule of the scheme will be known only after the results of investigation are known.

శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య :—ఈ స్కీము గురించి రెండు రకాలుగా ఆలోచన జరిగింది. నీళ్లు పైపు ద్వారా యివ్వాలనేది ఒకటి; అట్లా గాకుండా, ఓపెన్ చానెల్ ద్వారా యివ్వాలనేది మరొకటి. కె. యల్. రావు స్కీమ్సులో రెండూ వున్నాయి. అమెరికా నుంచి లోన్‌గా వారు డబ్బు యిచ్చే పద్ధతిలో వచ్చే స్కీము—వాటర్, పైప్ ద్వారా; ఓపెన్ చానెల్ ద్వారా మొత్తం తీసుకు రావాలని. బ్రహ్మానందరెడ్డిగారు కూడా అక్కడకు వెళ్లినప్పుడు ఒక ఉపన్యాసంలో కూడా చెప్పారు. అది ఏ స్థితిలో వున్నదో చెబుతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ స్కీము యిన్వెస్టిగేషన్‌కు ఆర్డర్ చేశాము. ఇన్వెస్టిగేషన్‌పై ఏడు వేల రూపాయలు బిల్లర 68-69 లో ఖర్చు పెట్టారు. బాలన్స్ లక్ష 90 వేల 600 రు.లు కూడా యిన్వెస్టిగేషన్ కంప్లీట్ చేయడానికి గవర్నమెంటు జాబ్‌లో శాంక్షన్ కూడా చేసింది.

Sri G. Sivaiah: Sir, hon. the Chief Minister has said that the scheme is likely to cost Rs. 25 crores. Is the scheme mainly intended for drinking water purpose or drinking water purpose cum irrigation? If the scheme is not for irrigation purpose, will the Government take any further steps to add a little bit more to the existing scheme and have it for both drinking water and irrigation purpose?

Sri K. Brahamananda Reddy:—This present scheme is intended only to supply water to Visakhapatnam town-not only for drinking water for the growing population but also for the several industries that are coming and will be coming to that area.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— విశాఖపట్నం పారిశ్రామికాభివృద్ధి కొరకు వుద్దేశించినదీ స్కీము. మంచిదే. కాని, దీనితోబాటుగా గోదావరి నదిలో 90 టిఎంసిల నీరు వృథాగా సముద్రంలోకి పోతున్నది. దానిని కొంతవరకైనా డైవర్ట్ చేసి, యిరిగేషన్ పర్పసెస్ కొరకు ఒక స్కీము తయారు చెయ్యడానికి మన రాష్ట్ర ప్రభుత్వం యిన్వెస్టిగేషన్ చేయమని ఆర్డర్సు జారీ చేసినదా? అది ఎప్పుడు కంప్లీట్ అవుతుంది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ స్కీము వేరు. దానికీ దీనికీ లంకె లేదు. ఇది ఇండస్ట్రియల్ పర్పసెస్ కొరకు, డ్రింకింగ్ పర్పసెస్ కొరకు ఉద్దేశించినది. వేరే గోదావరి స్కీమును యిన్వెస్టిగేట్ చెయమని ప్రభుత్వం తలపెట్టింది. అది ఏ స్థితిలో వున్నదో యిప్పుడే నేను చెప్పలేను. వేరే ప్రశ్న వేస్తే చెప్పగలను. అది పెద్దస్కీము, నాలుగు మిలియన్ ఏకర్స్ యిర్రిగేట్ చేసేది. అక్కడ దాం కావాలా; యిచ్చంపల్లి, పోలవరం బరాజ్....మొదలైనవాటితో కూడిన పెద్ద విషయం. అయినప్పటికి, డిటెయిల్డ్ యిన్వెస్టిగేషన్ జరిపి, తయారుగా పెట్టుకోవాలని-అయిదవ ప్లాన్‌లో రానివ్వండి. ఎప్పుడైనాసరే యిది తప్పకుండా రావలసిన స్కీము. అందు వలన దానిని డిటెయిల్డ్‌గా యిన్వెస్టిగేట్ చేసి వుంచుకోవాలని ప్రభుత్వ సంకల్పం.

MEDICO PROJECTS

304—

*368 (1843) Q.—Sri G. Venkata Reddy (Parchur) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there is any representation made by G. Venkata Reddy, M.L.A., to the Honourable Minister on 2 7-68 regarding the manufacturing of Medico pooducts from the raw material salt at Chinagangam, Bapatla taluk, Guntur District, and

(b) if so, what is the action taken by the Government in this regard?

Sri K. Brahmananda Reddy :—(a) Yes, Sir.

(b) In their letter No. 2527/FI/68-5 Dated 7-11 1968, Government have informed Sri G. Venkata Reddy, M.L.A., that the information is already available with the Director of Industries about the possible industries that could be set up based on salt and allied items and the same will be sent to Collector, Guntur, who may enthus local entrepreneurs to take up one or other of them. The Collector, Guntur apparised the local entrepeneurs in the District during several meetings held recently, and as a result some persons have shown interest for starting salt and allied industries, in that District.

శ్రీ జి. వెంకటరెడ్డి :—ముఖ్యమంత్రిగారు సెలవిస్తూ—కలెక్టరుగారికి పంపిం చాము, లోకల్ ఎంట్రప్రినార్స్ వుంటే, యీ యిండస్ట్రీస్ పెట్టడానికి అవకాశం వుంటుంది అన్నారు. ఈ సాల్టును బేస్ చేసుకుని ఏ మెడికల్ ప్రొడక్ట్సు తయారు జేయడానికి అవకాశం వున్నదో ఒక కన్‌స్లాన్ రిపోర్టు ఏమీ లేదు.

They did not prepare so far any report so far as salt is concerned as to which product can be manufactured, what is the estimate of manufacturing cost etc. There is only one factory in India in Bhavnagar where they are manufacturing all these medical products out of salt as raw-material. It only costs Rs. 5 or 6 lakhs. Will the Government take up any such scheme?

Sr. K. Brahmananda Reddy :— Some entreprenenrs including the hon. Member have shown some interest in this. They have desired to see similar units existing in Bhavnagar, Sir and to hold discussion with the officers of the Salt Research Laboratories. I would suggest to them that they should soon go there and see and know. We also on our own way try to get as much information as possible.

Dr. T.V S. Chalapathi Rao :—What is the nature of medical products that are sought to be produced? For what is the potential there meant for and for what products? What is the report about? They must know the potentialities are like this. Otherwise, the report does not serve any useful purpose. May I request hon. the Chief Minister to clarify?

Sri K. Brahmananda Reddy :— I have not much information in this regard. As he rightly says, what are the products, how they would be useful either for Medical department or for other things also must be considered.

శ్రీ జి. వెంకటరెడ్డి :—అది నేనూ కంప్లెయిన్టు చేసేది. దీనినాధారం చేసుకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తయారుచేయవచ్చుననే అభిప్రాయమున్నది : జిప్సన్ తయారు జేయవచ్చుననే అభిప్రాయమున్నది. ఈ రెండు ప్రొడక్ట్సు తయారుచేయిడానికి ఎంత ఎస్టిమేషన్ అవుతుంది ? ఎంత ఖర్చు అవుతుంది ? ఈ విషయాలలో డిపార్టుమెంటు ఏ మాత్రంకూడా శ్రద్ధ తీసుకోలేదు.

Sri K. Brahmananda Reddy :—Certainly that has got to be done also.

BONE MEAL MANURE FACTORY

305 –

*451 (2005) Q.—Sri K. Muniswamy (Satyavedu) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there is any proposal with the Governmen to establish Bone Meal Manure Factory at Sullurpet, Nellore District and at Satyavedu at Chittoor District;

(b) if so, from when; and

(c) if not, the reasons thereof?

Sri K. Brahmananda Reddy :— (a) No, Sir,

(b) Does not arise.

(c) There are no such proposals under consideration of this Department for starting bone meal and manure factory at Sullurpet and Satyavedu in the public sector. In the private sector no one has come forward with such a proposal.

శ్రీ కె. మునుస్వామి :—నెల్లూరు సౌత్, చిత్తూరు యీస్టన యిలాంటి ఫ్యాక్టరీస్ ఏమీ లేవు. ఈ బోన్ మీల్ మెన్యూర్ అక్కడ ముఖ్యమైన క్రాప్స్ రాగి మొదలైన వాటికి చాలా వుపయోగపడతాయని అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు అడ్వయిజ్ చేస్తున్నారు. లారీలతో మద్రాసుకు పోతున్నది. అక్కడ యీ రా మెటీరియల్ చాలా ఎక్కువగా దొరుకుతుంది. దానిని గట్టిగా పరిశీలించి ఏర్పాటు చేసే అవకాశం వున్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పరిశీలించవచ్చును. పరిశీలిస్తాం. ఇక్కడ, యిదివరకే —పెనిన్సులర్ బోన్ మీల్....సూర్యనారాయణపురం, రేణిగుంట, చిత్తూరు డిస్ట్రిక్ట్ అని ఒకటి ప్రైవేటురంగంలో వున్నది. హిందూస్థాన్ ఫెర్టిలైజర్స్ అండ్ బోన్ మీల్, కుప్పం, అని డిస్ట్రిక్ట్లో ఒకటి ప్రైవేటుగా ఫంక్షన్ చేస్తున్నట్లు తెలుస్తున్నది.

NATIONAL HIGHWAYS

306—

303 (749?) Q.—Sri P.O. Satyanarayana Raju :—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether Government have requested the Centre to convert certain Highways as National Highways ;

(b) if so, the roads that are suggested for conversion into National Highways ; and

(c) the amount [illegible] for its maintenance during the year 1969-70 ?

The Deputy Chief Minister (Sri P. V. Narasinga Rao) :—(a) Yes, Sir.

(b) (i) Machilipatnam—Vijayawada Road;

(ii) Kakinada—Bombay Road ;

(iii) Nellore—Bombay Road.

(c) Government of India have not sanctioned any maintenance grant for the above roads during 1969-69 as the conversion of the roads into National Highways has not been sanctioned by Government of India.

PERMISSION TO V. OS. TO CONTEST PANCHAYAT ELECTIONS

307—

* 388 (1594) Q.—Sarvasri Y. Venkatarao (Vemuru) and M. Ch. Nagaiah (Prathipadu) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether there is any proposal to permit the village officers to contest the Panchayat Elections ; and

(b) if not, the reasons therefor ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :—(a) No Sir.

(b) Does not arise.

శ్రీ వై. వెంకట్రావు :—మునిసిపాలిటీస్‌లోనున్న విలేజ్ మునిసిఫ్‌ను మునిసిపల్ కౌన్సిలర్‌గా కన్‌టెస్ట్ చేయడానికి పర్మిషన్ యిచ్చారు. అట్లాగే, దానిని విలేజ్ ఆఫీసర్స్‌కు మాత్రం ఎందుకు ఎక్స్‌టెండ్ చేయకూడదు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ విధంగా, నావద్ద ఇన్‌ఫర్‌మేషన్ లేదు. మునిసిపాలిటీస్‌కు సంబంధించి . . సెక్షన్—14 క్రింద...."The person holding an office of profit under a municipality Central Government or State Government shall be disqualified for election or for holding office as councillor :

Provided that a person shall not be deemed to hold office o profit in a municipality by reason only that he is the Chairman or the Councillor of the Municipality." విలేజ్ ఆఫీసర్స్‌కు ఆ అవకాశం లేదు.

శ్రీ వై. వెంకటరావు :—తెనాలిలోనే ఒక విలేజ్ మునిసిఫ్ పెంపుపెట్టి, మునిసిపల్ కౌన్సిలర్ అవుతున్నాడు. తిరిగి వచ్చి మునిసిఫ్‌గా చేస్తున్నాడు. ఈ అవకాశం తతిమ్మ విలేజ్ ఆఫీసర్స్‌కు కూడా ఎందుకు యివ్వకూడదు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పరిశీలన చేస్తాం.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—వారు ఎలక్షన్సులో పాల్గొనడానికి వీల్లేదు అన్నారు. మంచిదే, వారిని ఎక్స్ అఫిషియో మెంబర్సుగా పంచాయితీలలో నామినేట్ చేసి, విత్ఔట్ రైట్ ఆఫ్ ఓట్, చేసినట్లయితే లోకల్ ఎడ్మినిస్ట్రేషన్‌కు చాలా ఉపయోగకరంగా వుంటుందని పంచాయితీరాజ్ కమిటీవారు సిఫార్సు చేశారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దానిపై ఏమి ఆలోచిస్తున్నారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నా దృష్టికి రాలేదు. అది ఏమైనావుంటే పరిశీలన చేయవచ్చు.

Sri V. B. Raju :—Sir, will the hon. Minister check up that there may be a provision in the Municipal Act permitting a village officer who has taken leave to contest elections and there is no provision in the Panchayat Act for such a thing? Will the anomaly be rectified? Will the hon. Minister examine that?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అటువంటి ఎనామలీ వుంటే తప్పనిసరిగా చూస్తాం.

శ్రీ ఆ. శివయ్య :—ఎక్స్-మినిస్టర్‌గారు చెబితే కూడా చూస్తాం, ఆలోచిస్తామనడమేనా?

మిస్టర్ స్పీకర్ :—ఎక్స్-మినిస్టర్‌గారు చెబితే చూస్తామనికాదు, తప్పనిసరిగా చేస్తామని చెప్పాలి.

శ్రీ పి. సుబ్బయ్య :—ఎనామలీ రద్దు చేస్తామనే కంటే అసలు ఎనామలీ లేకుండా, వారికి కూడా యిది ఎక్‌స్టెండ్ చేసే ఆలోచన చేస్తుందా ప్రభుత్వం?

Mr. Speaker :—He said he would examine it and so what can be done in the matter?

REMISSION OF LAND REVENUE IN KURNOOL DISTRICT

308—

* 988 (1526 M) Q.—Sri K. Eswara Reddy (Pattikonda) :—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) the talukwise number of villages in Kurnool district in the case of which the Government have declared remission of land revenue last year;

(b) whether orders have been issued to the Revenue officers about this remission;

(c) whether remission accounts have been prepared?

Sri P. Thimma Reddy :—(a) Markapur taluk —70 villages
Alur ,, 81 ,,
Pathikonda ,, 40 ,,

(b) Yes, Sir.

(c) Yes, Sir.

REMISSION OF L. R. TO DRY LANDS IN GIDDALUR TALUK

309—

* 593 (1601) Q.—Sri P. Subbaiah :—Will the hon. Minister for Revenue be pleased to state.

(a) whether remission was granted to dry lands in Giddalur taluk, Kurnool district in the Fasli 1375 ;

(b) if so, what amount ;

(c) whether it is also a fact that the Village Officers of Giddalur taluk are now collecting the remitted revenue from the ryots ; and

(d) if so, the reasons for the same ?

Sri P. Thimma Reddy : —(a) Yes, Sir.

(b) Rs. 32,992.60 Ps.

(c) No Sir.

(d) Does not arise.

శ్రీ పి. సుబ్బయ్య :—దాదాపుగా 85 వేలు అన్నారు. ఆ మొత్తం రైతులకు వాపసు చేయలేదు. ఈ విషయమై ఎన్నిసార్లు చెప్పినప్పటికి, వాపసు చేయకుండా పెట్టుకుంటున్నారు. కారణమేమిటో చెబుతారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వాపసు చేయనట్లు లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—వాపసు చేయలేదు. అక్కడ వున్న ఆర్. డి. ఒకరు కూడా రిప్రజెంట్ చేశాము. 14-సి ఎక్కౌంట్‌లో పెట్టామన్నారు. 14-సి లో పెడితే ఆ రైతుకు తెలియదుగదా. కాబట్టి ఏ ఏ గ్రామానికి ఎంతెంత రెమిషన్ యిచ్చారో తెలియజేయవలసినదిగా మేము చెబితే యింతవరకూ చర్య తీసుకోలేదు. ఆ విధంగా చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ పద్ధతి ఏమీ లేదు. ఎక్కడయినా ఎక్సెస్ కలెక్షన్స్ జరిగితే నెక్స్ట్ టైమ్ కలెక్ట్ చేసేటప్పుడు లాండ్ రెవిన్యూలో ఎడ్జస్ట్ చేస్తారు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇది ఎక్సెస్ కలెక్షన్ విషయం కాదు. రెమిషన్ 32 వేలు వచ్చింది. దానిని అక్కడి గ్రామోద్యోగులు, రెవిన్యూ ఇనస్పెక్టర్లు కాజేశారు. ఈ విషయం అక్కడ వుండే రెవిన్యూ అధికారులకు తెలియజేశాము.

మిస్టర్ స్పీకర్ :—మీకు తెలియని విషయమేమున్నది, సుబ్బయ్యగారూ. ఒకసారి గవర్నమెంటు బొక్కసంలోకి పోయిన తరువాత. అంత సులభంగా వాపసు వస్తుందా ?

శ్రీ కె. గోవిందరావు :—ఒకసారి ప్రభుత్వ బొక్కసంలోకి వెళ్ళినప్పటికిని, దానిని ప్యూచర్ పసలీస్‌లో ఎడ్జస్టు చేయడమనే కనీస ధర్మం పాటించకపోతే.... వారంతా పంచుకుని తింటూ వుంటే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—ఉత్తరోత్తరా వచ్చినప్పుడు వారు ఎడ్జస్టు చేస్తామంటున్నారు.

శ్రీ కె. గోవిందరావు :—ఫ్యూచర్‌లో మళ్ళీ రెమిషన్ వచ్చినప్పుడా? అదెట్లా? టువర్డ్స్ లాండ్ రెవిన్యూ యిది ఎడ్జస్టు చేయాలిగదా?

మిస్టర్ స్పీకర్ :—ఫ్యూచర్‌లో మళ్ళీ ఎప్పుడైనా యివ్వవలసి వచ్చినప్పుడు ఎడ్జస్టు చేస్తామంటున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రెమిషన్ యిచ్చిన తరువాత ఏమిటి చేస్తున్నారంటే—రెమిషన్ యిచ్చినా వారికి చెప్పరు; వారిని అడిగితే ఫాజల్‌లో వ్రాశాము అంటారు. ఫాజల్‌లో వ్రాసినట్లయితే అతనివద్ద ఎకనాలడ్జిమెంటు తీసుకోవాలి. నేను డబ్బు రిలీవ్ చేసుకున్నాను, ముందు సంవత్సరానికి తీసుకున్నారు అని చెప్పవలసిన బాధ్యత వుంది. అది చేయడం లేదు. అది చేయకపోతే ఏమి జరిగిందో కూడా తెలియదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చక్కని పాయింట్. కన్సిడర్ చేస్తాం.

శ్రీ కె. ప్రభాకరరావు (బాపట్ల) :—ఇప్పుడు తాలూకా లెవెలులో రైత్వారీ ఎక్కౌంటు అని వుండదు. పట్టా నెంబరుపై యింత ఎమౌంటు వచ్చిందని వుంటుందితప్ప యీ రైతుకు యింత డబ్బు యివ్వవలసి వుంటుందని వుండదు. మనవద్ద కాగితాలేమైనా వుంటే చెబుతారు, లేకపోతే చెప్పరు. అందుచేత యీ మెథడ్ ఆఫ్ ఎక్కౌంటింగ్‌లోనే లోపంవుంది. వేరు అనడమేతప్ప అక్కడ ఎడ్జెస్టు చేయడముగాని రెమిషన్ యివ్వడంగాని ఏమీ జరగదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అటువంటివి జరుగుతూ వుండవచ్చు. దానికి ఏదైనా సర్దుబాటు చేస్తాం.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—ఈ రెమిషన్ లెక్కలు వ్రాయడంలోనే చాలా అన్యాయాలు జరుగుతున్నవని మంత్రిగారికి తెలుసు—గ్రామాధికారులపై పూర్తి బాధ్యత పెట్టినందువల్ల, ఈ పద్ధతి లేకుండా, ఎక్కడయితే పంటలు పండలేదో ఆ సమయంలోనే అధికారులు అజమాయిషీచేసి, లెక్కలు వేయడానికి బాధ్యత లేకపోతే చిక్కు వస్తుంది. దీనిని పరిశీలన చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది తప్పనిసరిగా చూడవలసిన విషయం.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :—ఈ రెమిషన్ గ్రాంటుచేసే పద్ధతి చాలా లోపభూయిష్టముగా వున్నదని గతసారి శాసనసభలో మాజీ మంత్రిగారు దీనిని సరిదిద్దుతామని హామీనిచ్చారు. దానిని యిప్పటి మంత్రిగారు పునః పరిశీలించి, త్వరలో సర్దుబాటు చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అలాగే చేస్తాం.

శ్రీ సి. హెచ్. నాగయ్య :—ఈ రెమిషన్ యిచ్చే సందర్భంలో—ఒక ఆయకట్టులో యిరవై ఎకరాలుంటే, ఆ ఇరవై ఎకరాలలో ఒక ఎకరం బాగుంది, తతిమ్మా పంధొమ్మిది ఎకరాలు ఎకరాలు చెడిపోయివుంటే ఆ ఆయకట్టు పూర్తిగా చెడిపోలేదుకాబట్టి రెమిషన్ యివ్వము అని మొత్తం కవర్ కాలేదని ఆయకట్టునంతా మినహాయించేస్తున్నారు. అది ప్రభుత్వదృష్టికి వచ్చిందా? దానిని రెక్టిఫై చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది నా దృష్టికి రాలేదు. ఇప్పుడు వారు చెప్పారు కాబట్టి దానిని పరిశీలన చేస్తాం.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—రెమిషన్స్ సందర్భంలో—ప్రతి రైతు వ్యక్తిగతంగా తాను యింత భూమిశిస్తు చెల్లించుకోవాలనే ఎక్కౌంట్ ఏమీ వుండడంలేదు. అందువలన రెమిషన్ వచ్చినప్పుడు ఆ రైతుకు అది చెందడం అసాధ్యంగా వున్నది. అందువలన, యీ రెవిన్యూ ఎక్కౌంటింగ్‌లోనే మార్పు తీసుకొచ్చి, ప్రతి రైతు యిండివిడ్యువల్‌గా ఎంత శిస్తు కట్టాలో అన్ని లెక్కలు తహసిల్ కార్యాలయంలో వుండేట్లు చూస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది చాలా రోజులనాటి ప్రయత్నం. 54 లో కర్నూలులో వున్నప్పుడు ఆ ప్రయత్నం చేయడం జరిగింది. కొన్ని కొన్ని చిక్కులవల్ల దానిలో ఒక పద్ధతి తీసుకురాలేకపోయినాము. మళ్ళీ యిప్పుడు ఒక ప్రయత్నం చేస్తాం.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇప్పుడు ఆ 82 వేల రూపాయలు ఏమైనట్లు? రైతులకు వాపసు చేశారా? లేకపోతే ఎక్కడ పెట్టారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—తాము సెలవిచ్చినట్లు, ప్రభుత్వానికి వచ్చినతరువాత అది ట్రెజరీలో వుంటుంది. మళ్ళీ నెక్స్టు లాండ్ రెవిన్యూ రిలెక్షన్సు వచ్చినప్పుడు వారిపేర కట్టవలసివుంటుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—అది ఫాజల్ ఎక్కౌంట్‌లో పెట్టారా? ఆ వివరాలు తెలియజేస్తారా? అంటే—14-లో పెట్టారా? ఆ విషయం రైతాంగానికి తెలియజేస్తారా? 42 గ్రామాల రైతుల విషయమిది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—దానికి సస్పెషన్స్ ఎక్కౌంట్ అని ప్రత్యేకంగా వుండదు. రైతులకు గవర్నమెంటు యింత బాకీవున్నది అని వుంటుంది. అది బాకీ పట్టీలను తయారుజేసినప్పుడు వారిపేర ఎడ్జెస్టు చేయడం జరుగుతూ వుంటుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—24-సి ఎక్కౌంట్‌లో పెట్టాలిగదా, ఆ విషయం వారు చెప్పటంలేదు.

మిస్టర్ స్పీకర్ :—ఆ విధంగా వారు చేస్తామంటున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ డబ్బు ఎడ్జస్టు చేయడం జరుగుతుంది.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు):—పాస్‌బుక్స్‌కూడా రైతులకు యింతవరకూ అందజేయలేదు. అందువలన, ఏ రైతుకు ఎంత కట్టాలో తెలియదు. రెమిషన్ వచ్చినప్పుడు ఆ రైతాంగానికి తప్పకుండా ఇన్‌ఫారమ్ చేయవలసిన అవసరమున్నది. లేకపోతే, అది వారికి అందదు. ప్రభుత్వం యీ విషయమై తగు ఏర్పాట్లు చేస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పన్నుకట్టేవారి అనుభవంలో అనేక విషయాలున్నాయి. దానిలో వుండే లోపాలన్నీ సవరించడానికి ప్రయత్నిస్తాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక పాయింట్ అర్థం చేసుకోవాలి మంత్రిగారు. ఫాజల్ ఎకౌంట్‌లో వ్రాయకపోతే వారికింద క్రెడిట్ కాదు. ఊరు మొత్తంపైన వుంటుంది. ఊరు మొత్తంపైన ఉండడంవలన ఎవరికీ లేకుండా పోతుంది. అందువలననే మేమంతా అడుగుతున్నాం—ఫాజల్ ఎకౌంటులో కట్టమని. ఆ విషయాన్ని తహసిల్దారుకూడా ఒకసారి చూడకపోతే యింత మేము ఎవరితో చెప్పుకోవాలి: ఫలానావాడిమొత్తం యింత అని అక్కడేమీ వ్రాయరు. అట్లా వ్రాయడంలేదు. వారికి ఆ విషయంకూడా చెప్పడంలేదు. మేము రెమిషన్ యిచ్చాము అంటున్నారు. అది వారికి తెలియజేయకపోవడంవలన. లేక ఫాజల్ ఎకౌంటులో జమచేయకపోవడం వలన, రెమిషన్ యిచ్చినా లాభమేమీ వుండదు.

Sri P. Thimma Reddy: - Noted, Sir.

NOTICE UNDER ANDHRA PRADESH LAND REVENUE ACT

310—

* 248 (6528) Q. Sri K. Govinda Rao. -Will the Hon. Minister for Revenue be pleased to state:

(a) whether Form I notices under Andhra Pradesh Land Revenue (Enhancement) Act have been issued to the ryots in the village of Kommika Mokhasa, Narsipatnam taluk, Visakhapatnam District taken over by the Government in 1964;

(b) if so, whether the objections filed by the ryots have been enquired into by the Tahsildar, Narsipatnam as required;

(c) if not, the reasons therefor;

(d) whether the rate of assessment fixed as per Form I happened to be far in excess over the ryotwari rates prevalent for similar classification of lands; and

(e) if so, why?

Sri P. Thimma Reddy:—(a) & (b) Yes, Sir.

(c) Does not arise.

(d) & (e) Yes, Sir. The rates of assesment for this village were fixed under section 23 of the Estates Abolition Act, 1948 as settlement operations under section 22 of the Act have not yet been completed in this village. These being adhoc rates they are reported to be slightly higher than in the adjoining ryotwari village, and consequently the additional land revenue fixed under the Andhra Pradesh Land Revenue (Enhancement) Act will also be slightly higher than the additional land revenue in the neighbouring ryotwari villages.

శ్రీ కె. గోవిందరావు :—ప్రభుత్వం ఈ విషయంలో లోగడ ఒక ఆర్డరు జారీచేస్తూ ఎక్కడెక్కడైతే యినాం భూములు మొఖాసాలో రైత్వారీ రేటుకంటె ఎక్కువ పన్ను వసూలుచేస్తున్నారో అక్కడ రైత్వారీ రేటుకి మించకుండా ఉండాలని ఆర్డరు జారీచేసినట్లు జ్ఞాపకం. దానిప్రకారం ఎందుకు అమలుజరగలేదు.

Sri P. Thimma Reddy :—It is huge expenditure. If has come to our notice and the Board of Revenue has been asked to look into it.

శ్రీ పి. సుబ్బయ్య :— పోయినసారి వెస్టు గోదావరిలో టెన్షన్ ఓవర్ విలేజస్ ఉన్నాయి. ప్రక్కనే రైత్వారీవిలేజెస్ వున్నాయి. రైత్వారీవిలేజెస్‌లో ఎంత రైత్వారీ ఉపెస్మెంటు ఉన్నదో టెన్షన్ ఓవర్ విలేజెస్‌లో అంతేచేస్తామన్నారు. ఇప్పుడు ఎక్కువవచ్చింది. ఈ ఎనామలీస్ రెక్టిఫై చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇదివరకే మనవిచేశాను. ఫైనల్ సెటిల్మెంట్ ఫిక్సప్ చేసినప్పుడు—they will look into the anomalies.

శ్రీ ఆర్. మహానంద :— లోగడనే ఎప్పుడైతే పట్టా రైత్వారీక్రింద ఉందెనో అన్ ఎ పార్ చేయాలని, దేర్ ఆర్ యినస్ట్రక్షన్స్. రెంట్ రిడక్షన్, అక్టు రెంటు రికవరీ అక్టు పాస్ అయి ఉన్నాయి. వాటిని అమలుచేయకుండా యింకా చేస్తామంటే 10 సంవత్సరాలు పడుతుంది. త్వరగా చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— త్వరగా చేయించడానికి చూస్తాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— మాజీ రెవిన్యూ మంత్రిగారు తమ టైమ్‌లో చట్టం తెస్తే బాగుండేది. దీనివిషయంలో ఎడ్జస్టెంట్ రైత్వారీ అసెస్మెంటుకి మించకుండా ఉండాలని ప్రభుత్వం ఒక ఆర్డరు జారీచేసినట్లు జ్ఞాపకం. అది దృష్టిలో పెట్టుకుని అమలుపరిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఆ విధముగా చేస్తారా?

Sri P. Thimma Reddy:—The matter requires examination whether any relief can be given to these villages under section 15 of the Act till such time as the settlement rates are introduced. The Board of Revenue has been requested to see into it. The Government is aware of these anomolies and we are on the move to correct all these anomalies.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మేము అది తీసుకోలేదు అన్నారు. రెంట్ రిడక్షన్ అక్టు గురించి తమకు తెలుసును. ప్రక్క ఉన్న ధరకంటె ఎక్కువ రాకూడదని జమీందారీ అబాలిషన్ అక్టుతో ప్రారంభమైనటువంటిది. ధర పెంచకూడదని తెలియకచేశారనుకుంటాను. తేడా ఎంత ఉన్నదో దానిని అకౌంట్సులో వ్రాయడం చేస్తారా? ఎక్కువ వసూలు చేయకూడదని చెబుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— వాదన మంచిదే. చట్టం ఏమి చెబుతుందో పరిశీలించాలి.

శ్రీ కె. గోవిందరావు :— ప్రక్కన ఉన్న రైత్వారీ రేట్సుకి రెడ్యూసు చేయాలనేది యివ్వాళ క్రొత్తగా చేయవలసినది కాదు. ఇంతకుముందు లాండ్ రెవిన్యూ ఎన్‌హాన్స్‌మెంటు అక్టు సందర్భంలో అదే రకమైన నిర్ణయం చేయడమైనది. ఎక్స్‌టెంటుతో నిమిత్తం లేకుండా దీనికి రైత్వారీ రేట్సు, కనీసం మీ ఎగ్జామినేషన్ పూర్తయేవరకు రైత్వారీ రేట్సు వసూలు చేయడానికి అమోదిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— కాదండి. దీనిలో వివిధ కేటగరీలు ఉన్నాయి. ఏదో కేటగరీ ఫిక్సు చేసినారు. Rates are of different categories. Whether that category is proper or not also is to be seen.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— వన్ క్లారిఫికేషన్. ఫైనల్ రేట్సు ఫిక్సు చేసుకోవడం అనే విషయం అలా ఉండనీయండి. పరిశీలన జరుగుతుంది. కాని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని లాండ్ రెవిన్యూ ఎన్‌హాన్స్‌మెంటు ఆక్టు ప్రకారం ప్రక్కన ఉన్న రైత్వారీ రేట్సుకంటె మించకూడదని నిర్ణయం చేసినది. దానిగురించి అడుగుతున్నాను. స్పష్టంగా సమాధానం రావడం లేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇప్పుడు ఫిక్సు చేసినది హెచ్చు ఉందంటున్నారు. తక్కువగా కూడా ఉండవచ్చు. సమానంగా కూడా ఉండవచ్చు. It is possible that it may be higher or it may be lower or it may be equal also. ఎక్కడెక్కడైతే అవకతవకలు, హెచ్చుతగ్గులు ఉంటాయో తప్పనిసరిగా we shall set it right as quickly as possible.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—రైత్వారీ రేట్సుకంటె మించకూడదని జరిగిన నిర్ణయాన్ని ఎందుకు అమలు జరపకూడదు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అదే మనవి చేశాను. Government is taking steps to see that these anomalies are not there.

Sri V. B. Raju :—Will the hon. Minister examine under the provisions of the Land Revenue Enhancement Act whether it would be possible to reduce by a certain percentage the rate of assessment when in the opinion of the Government the assessment has been high when the settlement has been made? In this particular case if the Government feels that the assessment which was made by the Settlement Officer is above the ryotwary rates, there is a provision under the Land Revenue Enhancement Act that the government on its own initiative. . .

Sri P. Thimma Reddy :—There is no particular case about this village alone. As many villages as they are coming under this category, all will have to be taken into consideration.

Sri P. Subbiah :— We want that, Sir.

ALLOTMENT OF FUNDS TO Z. P. ROADS

311—

* 11 (5421) Q.— Sri K. Anjana Reddy (Hindupur) :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether funds for the maintenence of Zilla Parishad Roads are allotted on population basis or mileage basis ;

(b) whether the funds are adjusted for maintenance of defunct district board roads exclusively or utilised to the roads of Samithis also on which buses are plying ; and

(c) whether 1/3rd of the vehicles tax is being given to Zilla Parishads and if so, whether that amount is allocated to samithis proportionately ?

The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy) :—(a) The funds under 30 paise grant are released on population basis and under the Ex-district Board grant on mileage basis.

(b) The 20 paise portion from 30 paise grant is given to Panchayat Samithis for the maintenance of Samithi roads. The balance 10 paise and the Ex-District Board maintenence grant are given to the Zilla Parishads for the maintenance of Ex-District Board roads and the Zilla Parishad roads.

(c) Grants for the maintenance of roads under Ex-District Board grant and 30 paise grant (20 paise for Panchayat Samithi and 10 paise 1/3rd) for Zilla Parishad) are allotted from the general revenues of the State on adhoc basis, and it has no relation to the Vehicle Tax.

శ్రీ జె. మల్లారెడ్డి (పెద్దపల్లి) :— అధ్యక్షా, తెలంగాణాలో 10 సంవత్సరాల క్రితం జిల్లాపరిషత్తు రోడ్లు తీసుకోబడినవి. ఇప్పుడు చాలా రోడ్లు పూర్తికానివి ఉన్నాయి. ఏ కారణంచేత పూర్తికాలేదు? ఎప్పుడైనా చీఫ్ యింజనీర్‌ని కాని మరొకరిని కాని ఆరునెలలకొకసారి పిలిపించి మీటింగు పెట్టి వాటిని పూర్తిచేసే ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ టి. రామస్వామి :—అధ్యక్షా. వారి ప్రశ్న బహుశా రీజనల్ కమిటీ ఫండ్సునుంచి తీసుకున్న రోడ్లు యిన్‌కంప్లీట్ రోడ్లు గురించి అనుకుంటాను. రీజియనల్ కమిటీ ఫైనాన్సెస్ వచ్చినప్పుడు — as and when they come, they will be completed.

TRAINING TO RYOTS IN HIGH YIELDING VARIETIES

312—

* 858 (2294) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the number of centres opened in our State during 1966-67 and 1967 68 under U. N. Development Programme for imparting training to ryots in High Yielding Varieties Programme and double system cultivation ;

(b) the names of areas where they have been opened ;

(c) the number of ryots who have been trained in those centres during 1966-67 and 1967-68 ;

(d) whether any "follow up" programme has been prescribed for them ; and

(e) whether there is any proposal with the Government to start ; such training centres at the rate of one for each district ?

The Minister for Agriculture (Sri K.Venkataratnam) .—(a) The answer is in the negative.

(b), (c), (d), & (e) :—Do not arise.

(ఎ) యు. ఎన్. డెవలప్మెంట్ ప్రోగ్రాము క్రింద ఏ కేంద్రాన్ని ప్రారంభించడం జరగలేదు.

(బి), (సి), (డి) ఈ ప్రశ్నలు ఉద్భవించవు.

శ్రీ ఆర్. మహానంద :—ఇదివరకు ప్రారంభించడం జరగలేదన్నారు 67-68 గురించి. ఇప్పుడు అలాంటి ఉత్సాహవంతులగు కర్షక యువకులకు శిక్షణ యివ్వడానికి కేంద్రాలు ప్రారంభించే ఆలోచన ప్రభుత్వం ముందు ఉన్నదా?

శ్రీ కె. వెంకటరత్నం :—యు. ఎన్. ప్రోగ్రాం క్రింద లేదు. సెంట్రల్ గవర్నమెంటు ప్రోగ్రాం క్రింద ఉన్నాయి. అవి చెబుతున్నాను. 1967-68 దరిమిలా అధిక దిగుబడి రకాల కార్యక్రమంలో రైతులకు శిక్షణ బోధన జరిగే సెంట్రల్ గవర్నమెంటు పథకం ఈ రాష్ట్రంలో అమలులో ఉంది.

JAGGERY FROM HYBRID MAIZE

313—

* 744 (1675) Q.—Sri D. Venkatesham (Kuppam) :—Will the hon. Minister for Agriculture be pleased to state.

(a) whether it is a fact that Sri Subramanyam, Sugarcane Development Officer, Chittor was sent to Kolar District, in Mysore State to find out the fact whether the ryots of Mooganapalli and Kolar have prepared jaggery from the cane of Hybrid Maizes;

(b) whether any samples have been brought, and

(c) if so, what is the percentage of sugar content?

Sri K. Venkataratnam :—(a) No, Sir.

(b) and (c) :—Do not arise.

(ఎ) వాస్తవం కాదు.

(బి) (సి) ఆ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ డి. వెంకటేశం :—మంత్రిగారికి యిన్ఫర్మేషన్ సరిగా వారు పంపలేదను కుంటాను. సుబ్రహ్మణ్యంగారు వచ్చారు. నేను పర్సనల్‌గా వెళ్ళాను. సాంపిల్ తీసుకువచ్చారు. ఉత్పన్నం కాదు అని మంత్రిగారు అనడం అర్థం కావడంలేదు. ఈ రిసెర్చివల్ల ఏదయినా బెనిఫిట్ ఉంటుందా? షుగర్ కేన్ పర్సెంటేజి ఎంత? ఇప్పుడైనా యోచన చేయడానికి పూనుకుంటారా?

శ్రీ కె. వెంకటరత్నం :—అధ్యక్షా. సుబ్రహ్మణ్యంగారిని మైసూరు రాష్ట్రానికి ఈ గవర్నమెంటు పంపలేదు. దానికి సంబంధించిన వివరం మాత్రం కొంచెం ఉంది. అది చెబుతాను. మైసూరు రాష్ట్రంలో బెల్లం తయారీకి సంకరజాతి మొక్కజొన్న కాడలు వినియోగం గురించి శాసనసభలో వచ్చినది. ఈ విషయాన్ని మన రాష్ట్ర వ్యవసాయ సంచాలకుడు మైసూరు రాష్ట్ర వ్యవసాయ సంచాలకునితో కరెస్పాండెన్సు చేశారు. మైసూరు రాష్ట్ర వ్యవసాయ సంచాలకుడు కోలారు జిల్లా వ్యవసాయ ఉప సంచాలకుని నుండి తనకు అందిన రిపోర్టు అందజేయడం జరిగింది. ఈ నివేదిక మినహా ఈ విషయంలో ఎటువంటి యితర సమాచారం లేదు. మోగనపల్లి, కోలారు రైతులు మేలురకం సంకర మొక్కజొన్న కాడనుండి బెల్లం తయారు చేశారేమో తనుగొనడానికి ప్రభుత్వం మైసూరు రాష్ట్రానికి మన శాఖాధికారులను పంపడం జరగలేదు. కోలారు వ్యవసాయ ఉప సంఘం సంచాలకుని నివేదికను బట్టి మైసూరు రాష్ట్రములోని బామనపల్లి వాస్తవ్యుడు శ్రీ చెంగారెడ్డి అనే పేరుగల వ్యవసాయదారుడు 67-68 కాలములో ముప్పాతిక ఎకరములో దక్కన్ హైబ్రీడ్ మొక్కజొన్న సాగుచేశారు. అతడు ఎ 15 85 క్వింటాల్సు పండించారు. చెరుకు నుంచి బెల్లము చేసే మాదిరిగానే ఆకుల నుంచి, కాడల నుంచి రసమును తీసేరు.

312 గాలన్ల రసమునుంచి 32వి పౌండ్ల బెల్లము పొందడము జరిగింది. ఆ బెల్లానికి సరియైన రూపముగాని, ఆకారముగాని లేదు. బెల్లపు రంగులో చప్పటి పాకముగా వున్నది. రుచి పులుపు, చేదుగా వున్నది. దానికి రేటు మార్కెటులో లేదు. సారా తయారీకి ఆ బెల్లము ఉపయోగపడుతుందేమో అని ఆ అధికారి అభిప్రాయము.

Sri D. Venkatesham :—It is clear from the report that he has prepared jaggery from hybrid maize cane. రాగి పంటనుంచి బెల్లము తయారు చేయడము నిజమే అని ఒప్పుకొంటున్నారు. మన రాష్ట్రంలో కూడా తయారు చేయడానికి ప్రయత్నము చేయకూడదా ?

శ్రీ కె. వెంకటరత్నం : దానివల్ల ఉపయోగము లేదని రిపోర్టు వున్నది. అది ఏమైనా సారా తయారు చేసుకోవడానికి, దీని వస్తుందేమో కాని ఇంకా దానికి పనికి రాదని రిపోర్టులో వున్నది.

LIVESTOCK INSPECTORS

314.—

* 1011 (1529-J) Q. —Sarvasri R. Satyanarayana Raju (Narasapur) and N. Raghava Reddy (Nakrekal). Will the hon Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that the Veterinary Livestock Inspectors in the artificial Insemination Centres have been replaced by Stockmen ;

(b) if so, how many have been so appointed : how many posts are still to be filled up ;

(c) whether it is also a fact that the remaining Veterinary Livestock Inspector have not been paid their salaries for the last seven months ; and

(d) if so, the reasons therefor ?

Sri K. Venkaratnam :— (a) Yes, Sir.

(b) Out of 35 posts of Veterinary Livestook Inspectors ordered to be down graded into Stockmen, only 28 posts of Stockmen have been filled up. Out of the remaining 7 posts, 6 posts were temporarily filled up with Stockmen. But they were subsequently withdrawn and Veterinary Livestock Inspectors were allowed to continue due to representation from the Public. No Stockmen was appointed in the remaining one post also.

(c) & (d) Necessary orders have since been issued by Government ratifying the above arrangements made by the Director of Animal Husbandry and for drawal of salaries of the concerned Veterinary Livestock Inspectors.

(ఎ) వాస్తవమే. (బి) లైవ్‌స్టాకు ఇనస్పెక్టరు పదవులు 35 మంది స్టాక్‌మన్ కాంపౌండర్సుగా గ్రేడు తగ్గించడము జరిగింది. 35 స్థానాలలోను 25 స్థానాలపైన లైవ్‌స్టాకు ఇనస్పెక్టరును స్టాక్‌మన్ క్రింద పంపడము జరిగింది. మిగతా 7 పదవులలోను ఆరింటిలో తాత్కాలికముగా స్టాక్‌మన్‌ని నియమించడం జరిగింది. ఆ

తరువాత వచ్చిన క్రమా విన్నపాన్నిబట్టి స్టాక్‌మెన్ ఉపసంహరించి వెటరినరీ లైవ్ స్టాక్ ఇనస్పెక్టర్లుగా కొనసాగించడము జరిగింది. మిగతా స్థానాలలో స్టాక్‌మెన్‌ను నియమించలేదు.

(సి), (డి.) : ఉపసంపర్కరాలు డైరెక్టరు చేసినపై ఏర్పాట్లను ధృవపరుస్తూ దానికి సంబంధించిన వెటరినరీ లైవ్‌స్టాక్ ఇనస్పెక్టర్లకు జీతాలు చెల్లించడానికి ఆలస్యముమాత్రము జరిగింది.

RAFFI VARILTY TOBACCO

315—

* 705 (1378) Q.- Sri C. V. K. Rao (Kakinada) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether 4 million Kgs. of "Raffi" variety tobacco is lying undisposed with growers in October. 1968 and if so. what are the reasons therefor; and?

(b) whether Government has taken any steps to get the stocks disposed off and if so what steps have been taken ?

The Minister for Marketing (Sri Ramachandra Rao Kalyani):—

(a) It is presumed that by Raffi tobacco the membe refers to country tobacco. If so, the answer is in the affirmative.

The accumulation was mainly due to the following reasons :—

(i) Lack of demand from Southern districts like Salem.

(ii) The National Tobacco Company of India purchased only 4 lakhs Kgs. as against 30 lakhs Kgs. purchased during 1966.

(iii) East European Countries who were purchasing country tobacco upto 1965 are reported to have stopped purchases subsequently since the minimum export price fixed by Government of India is unremunerative to them.

(iv) Certain grades of Inkollu tobacco which used to be exported to U. K. upto 1966 had a set back due to the shifting of Consumers preference to tobacco grown in Dindigal area in Tamilnadu State.

(b) Due to the persuasion of the State Government, M/s. I. L. T D. Co., and other traders have perchased so far 144 lakhs Kgs. of Country Tobacco. The period of retention of 1966–67 crop in consumers' private store rooms was got extended upto 13-12-1968 by the Collector, Central Excise.

Sri C. V. K. Rao—Will the hon. Minister tell us at what price the I. L. T. D. purchased the surplus? I suppose Mr. Thimma Reddy negotiated this matter then and what was the prevailing price and what was the price at which the I. L. T. D. made the purchase.

Sri Ramachandra Rao Kalyani:—Separate question, Sir.

Sri C. V. K. Rao:-The whole thing is whether the Government has taken any steps o get the stocks disposed of and if so what steps have been taken? It is part and parcel of that thing.

శ్రీ రామచంద్రరావు కళ్యాణి :— ప్రత్యేక ప్రశ్న వేయాలి. దానిలో ప్రైస్ లేదు. 1.44 కిలోలు కొనాలని గవర్నమెంటు కంపెల్ చేసినదానికి వారు తీసుకొన్నారు.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, 4 మిలియన్ల కిలోల స్టాకు వుండిపోయినది. I. L. T. D. ఎంత కొన్నారో చెప్పగలరా? 1.5 మిలియనులు కొనడానికి సిద్ధముగా వున్నారని మంత్రి తిమ్మారెడ్డిగారు చెప్పారా లేదా?

Sri Ramchandra Rao Kalyani:—The National Tobacco Company of India have purchased 4 Lakh kgs. as against 30 lakh kgs.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, 30 లక్షల కిలోలకుగాను 4 లక్షలు కొన్నారని చెబుతున్నారు. తిమ్మారెడ్డిగారితో ఆ మీటింగులో ఒప్పుకొన్న కండిషన్ ప్రకారము ఆ క్రిందటి సంవత్సరము పొగాకు కొంటాము అనేది. కాని ఈ సంవత్సరం పొగాకుమాత్రమే కొంటామంటున్నారు. అదికూడ లక్ష కిలోల పొగాకుకూడ కొనలేదు. ఏమి ఏర్పాటు చేశారు? కేంద్రముతో చెప్పి దానిమీద పన్ను తీసివేస్తే మట్టిలో అయినా కలుపుకొంటారు దానికయినా పెర్మిషన్ యిస్తారా?

Sri Ramachandra Rao Kalyani:—The Government of India is actively considering the question of forming a Statutory Development Board and the Government of Andhra Pradesh is pursuing this matter, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— పొగాకు కొంటున్నారు. 3 సం. ల పొగాకు వున్నది 2 సం. ల పొగాకు వున్నది. ప్రతిసారి పాత పొగాకు కొంటామని చెప్పి క్రొత్త పొగాకు కొంటున్నారు. పాత పొగాకు అట్లాగే వుండిపోతున్నది. మట్టిలో కలుపుకోవలయునన్నా పన్ను యిచ్చి కలుపుకోవాలి.

శ్రీ రామచంద్రరావు కళ్యాణి :— లేబర్ ట్రబుల్ వల్ల 1967లో నేషనల్ టొబాకో కంపెనీవారు కొనలేదు. 1964 స్టాకు వారిదగ్గర వున్నది. వారు ఉపయోగము చేస్తున్నారు. ఆస్టాకు అయినతరువాత చూద్దాము.

LAND FOR NATIONAL PARK AT TANK BUND

316—

* 686 (1205) Q.— Sri C. V. K. Rao :— Will the Hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether Hyderabad Municipal Corporation resolved four years ago to acquire 231 acres of land under Tank Bund for laying a National Park, if so, whether Government approved the proposals ;

(b) whether the Standing Committee has in the meanwhile adopted a resolution suggesting omission of 131 acres of land from the area proposed for park and if so, the reasons therefor; and

(c) whether Government is aware that some persons have unautohrisedly occupied the area and constructed houses and if so, who are the persons and what action has the Government land the Corporation taken ?

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu) :—

(a) The General Body of the Hyderabad Municipal Corporation resolved to acquire 231 acres of land under Tank Bund for laying National Park, but later on decided to acquire only 100 acres out of this area. This proposal was accepted and the Commissioner, Municipal Corporation of Hyderabad was instructed to place at the disposal of Land Acquisition officer an amount of Rs. 10 lakhs to speed up acquisition.

(b) Yes Sir, Due to limited funds it was suggested that 100 acres need be acquired.

(c) The following persons started and proceeded with the construction after applying for but before obtaining the permission.

1. Sri R. R. Thimmaji Rao in 1966
2. Dr. B. Suryanarayana on 27-4-67.
3. Sri T. Bala Subrahmaniam on 19-6-68.
4. Smt. R. Ambujamma on 8-2-68.
5. Sri L. Koteswara Rao on 27-4-68.

The above constructions were regularised on the dates mentioned against their names, after taking the legal opinion, by collecting compounding fee etc., according to rules. The Commissioner Municipal Corporation of Hyderabad was asked to place an amount of Rs. 10 lakhs at the disposal of the Land Acquisition Officer to enable speedy acquisition of 100 acres of land as decided by the Corporation.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, అది పబ్లిక్ ప్రాపర్టీ. టాంకు బండ్ క్రింద 231 ఎకరాలు నేషనల్ పార్కు కోసము వినియోగించాలని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను తీర్మానము చేసినది. అందులో 131 ఎకరాలు ఆక్రమించుకొన్నట్లయితే అది రెగ్యులరైజు చేశామని మంత్రిగారు అన్నారు. దీనిమీద మునిసిపల్ కార్పొరేషనులో వాదోపవాదాలు జరిగినవి. మునిసిపల్ కార్పొరేషను జనరల్ బాడీ చేసిన దానిమీద స్టాండింగ్ కమిటీ వారికి కావలసిన వారు ఆక్రమించుకోడానికి అవకాశము యిచ్చినది. పైవారు ఆక్రమించుకొనడము, దానిని రెగ్యులరైజు చేశామని ప్రభుత్వము అనడము న్యాయముగా వున్నదా? పేదలు ఇళ్లు కట్టుకొంటే తీసివేసి ధనవంతులకు 131 ఎకరాల స్థలము ఇవ్వడము జరిగింది. ఈ ఆక్రమాన్ని తక్షణమే ఆపాలని మనవిచేస్తున్నాను.

ఇదే కారణము. రెండు రకాలు బంజర్లు ఉన్నాయి. ఒక రకం ఏమిటంటే, సాధారణంగా ఊర్లలో ఉన్నటువంటి రాళ్ళనీ అనండి, బంజరు అనండి, గైరాన్ అనండి, అవి ప్రభుత్వపరంగానే ఉన్నాయి. రెండవది అటవీ భూమి తీసుకువచ్చి గరిష్ట పరిమితిని నిర్ణయించి గరిష్ట పరిమితిలో వచ్చినటువంటి దానిని పేదప్రజలకు ఇవ్వడంఅనేది ఒకటి వున్నది. ఈ రెండు రకాలుగా ఇంకొకటి Forests Forest area తగ్గింది గనుక, ఇదివరకు భూములుగా ఉండేవాటిని Forest లో చేర్చుతాము అంటున్నారు. మీరు గరిష్ట భూమిని నిర్ణయించేటప్పుడు అట్లా వుండగా కనీసం ఇప్పుడు ఉన్నటువంటి బంజర్లను Fores లో చేర్చకుండా ప్రభుత్వపరంగా ఉన్న బంజర్లను అయినా రైతాంగానికి ఇవ్వడం జరిగేట్లయితే నిజంగా ఇందిరాగాంధీ Nationalisation of Banks చేసింది అనేటటువంటి స్ఫూర్తితోటి ఇదా సంస్కరణలకూడా అమలుజరుపుతున్నది అనేటటువంటి విశ్వాసానికి అవకాశం వస్తుంది. కేవలం Election వరకే, Voting వరకే జరిపింది కాదు అనేటటువంటి మంచిప్రాయము దేశంలో ప్రచారము చేయడానికి ఈ కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రయత్నించుతూ ఉంటే, కనీసం ఇందిరాగాంధీగారి ప్రభుత్వముక్రింద ఉన్నాము అని అనుకోడానికి చోటు వస్తుంది. అందువల్ల నేను మనవిచేసేది, ఈ పెద్ద రైతులుపోయి భూములను స్వాధీనపరచుకొంటే వాళ్ళను వెళ్ళగొట్టడం చేతగాక, వాళ్ళకు పట్టాలు ఇవ్వడమూ, చేతకాకపోతే పోలీసు బందోబస్తు పంపించి పేదప్రజానీకాన్ని తరిమివేయడమూ జరుగుతున్నవి. చిన్న వర్గాలు, చిన్న కులాలవాళ్లు ఎవరైతే ఉన్నారో, వాళ్లు ఎక్కడైనా కుంటో, రెండో స్వాధీనపరచుకొంటే, వాళ్ళను అక్కడనుంచి వెళ్ళగొట్టడానికి ప్రయత్నించడం వాళ్ళ సిద్ధాంతానికి వ్యతిరేకం, సమసమసిద్ధాంతానికి వ్యతిరేకం, పేద సిద్ధాంతానికి వ్యతిరేకము, అందువల్ల నేను మనవిచేసేది, ఇందాక సరసింహారెడ్డిగారుకూడా మనవిచేశారు. ఆ petition కూడా ఉన్నది. అది రైతులు స్పీకరుగారికి అందజేయమని మా చేతికి ఇచ్చినటువంటి ఒక మెమొరాండము. అది తరువు సమర్పిస్తున్నాను. (The petition was handed over to the Chair) దానిలో ఈ విషయాలన్నీ వివరంగా మనవి చేయడం జరిగింది. అట్లాగే చాలాచోట్ల గ్రామాలలోకి వెళ్ళితే, ఆ విధంగా ఇవ్వడం జరుగుతుంది. ఉదాహరణకు ఒక petition ఇస్తున్నాము అది దయచేసి Petitions Committee కి పంపించమని కోరుతున్నాను. రెండవది, గ్రామాలలో ఉన్నటువంటి అందులో రైతాంగ బాంధవుడు అని చెప్పుకొనేటటువంటి తిమ్మారెడ్డిగారు ఇప్పుడు రెవిన్యూలోకి వచ్చారు. వారు ఒకప్పుడు Forest శాఖ మంత్రిగా ఉండేవారు. గోపిడి గంగారెడ్డిగారు అన్నారు అడవిమంత్రిగారు మాట్లాడుతున్నారని, అంటే అడవిశాఖ మంత్రిగారే అనుకోండి. ఇప్పుడు అడవిమంత్రిగారుకాకుండా రెవిన్యూమంత్రిగారు అయినారు, చాలా సంతోషము. కనుక ఈ భూములను అడవిలో కలపకండి అవి భూములను రైతులకు ఇచ్చే ప్రయత్నంలో, చిన్న రైతులకు ఇవ్వడానికి ప్రయత్నించండని కోరుతున్నాను. పెద్ద భూస్వాములు స్వాధీనపరచుకొన్నటువంటి వేలకొలది యకరాలు ఏమైనా ఉంటే వాళ్ళకు ఏమైనా ఇవ్వడానికి వీలవుతుంది. వాళ్ళకు ఇవ్వడానికి వీలులేదంటున్నారు. అందువల్ల అది basic policy అయినటువంటి మీ కాంగ్రెస్ policy కి విభిన్నమే అవుతుంది. అందువల్ల వారికి పోలీసు సహాయం

పంపించండి పేద రైతులకు, చిన్న రైతులకు సహాయం చేయండి. లేకపోతే దండముపెట్టి ఉరుకోండి ఈ మూడు policies గనుక మీరు అవలంబించకపోతే ఇందిరాగాంధీగారి Nationalisation of Banks తోనే ఆగిపోతుందని, జరగవలసిన ప్రయోజనం జరగకుండా మళ్ళీ Elections ఉపన్యాసములక్రిందనే మనము ఇందిరా గాంధీని మనము సమర్థించి ఆమెకు చాలా అన్యాయం చేసినవాళ్ళము అవుతాము. అయితే ఈ బంజరుభూములు ఎవరికో ఒకరికి ఇస్తాము అంటున్నారు బీదవాడికి ఇవ్వండి, నేను మాట్లాడను. బీదవాడిపేరట ఇంకొకరికి ఇచ్చి వాడు స్వాధీనపరచుకొన్నట్లయితే అది తప్పు అని చెప్పుతున్నాను. బీదవాడిపేరట పెద్ద రైతాంగము తీసుకొనడం అటువంటి పరిస్థితి ఉన్నది. దీనినిగనుక అరికట్టకపోతే, ఆ రోజు Nuxalites పెచ్చరిల్లిపోయి దేశంలోఉన్న పెద్ద రైతులేమిచేస్తున్నారు అప్పుడు. వీరు చేసినటువంటి ఘోరం ఆ బీద రైతుగనుక అది నాది అని అడిగితే నీవు Nuxalite గనుక arrest చేయమంటున్నారు. English లో ఒక సామెత ఉన్నది. "To call it a Dog, call it mad" అనేటటువంటి పద్ధతి ఉన్నది. అందువల్ల బీద రైతులనుకూడా Nuxalites అనేటటువంటి పద్ధతితోటి వారిని నెట్టిపారేస్తున్నారు. ఇప్పుడు ఆ pretext తోటి జైల్లో ఉన్నటువంటి బీద రైతాంగాన్ని తన్నడానికి, చంపడానికి ప్రయత్నం చేసేటటువంటి ఈ పోలీసు attitude, ఈ Government attitude చాలా తప్పు అంటున్నాను అసలు nuxalites సమస్యను మీరు మరచిపోతున్నారు. వాళ్ళకు ఎప్పుడైతే settlement ప్రకారం ఇవ్వవలసినటువంటి భూములు ఇవ్వకుండా ఉన్నారో, వాళ్ళ భూములలో పండించుకొనే పరిస్థితిలో లేకుండా ఉన్నారో, అప్పుడు అక్కడనుండి వచ్చిన జనమంతాకూడా తరిమిపారేసి దోచుకొంటున్నారు. వాళ్ళు ఆ ప్రదేశాలు దోచుకునేటట్టుచేయటంవల్ల, అది ప్రధానంగా ఆ విధంగా శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్నది. అది మీరేమైనా అర్థంచేసుకోవలసిన అవసరం ఉన్నది. గనుక వాటిని సమగ్రంగా ఆలోచించమని, బంజరుభూములను బీదలకు పరిష్కారం చేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, రాష్ట్రములో దాదాపుగా 30 పంతులు వ్యవసాయ కార్మికులు ఉన్నారు. తరువాత 30, 40 పంతులు వరకు చిన్న చిన్న రైతాంగము ఉన్నది. ఈ కాంగ్రెసుప్రభుత్వ పరిపాలనలో వీళ్ళ పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారైంది. అందువల్ల మాదాహం ఏర్పడింది, ఈ తరగతులలో. ఏదో భూమి చేసుకొని నేను, నా పిల్లలు బ్రతకాలి అనేటటువంటి ఆ భూదాహము పూర్తిగా ఈరోజు క్రింది అట్టడుగు జనములో ఉన్నది. దానికి ప్రభుత్వ విధానము చూస్తూ ఉంటే, అగ్గిమీద అజ్యము వేసినట్లు ఉన్నది. లక్ష ఎకరాల బంజరు భూమి ఉన్నదని చెబుతారు. ఆ లక్ష ఎకరాలు ఎందుకు పంచరో అర్థం కావటంలేదు. ఒకసారి 30 లక్షలన్నారు. తర్వాత 20 లక్షలన్నారు. ఆ మొత్తం ఎంతో స్పష్టంగా తేల్చి, యీ బంజర్లను పేదలకు ఒక టైమ్ లిమిట్ పెట్టి పంచుతారా? లేకపోతే వారే ఆక్రమించుకొని చేసుకోమంటారా? అది తేల్చవలసిన పరిస్థితి ఉన్నది. వారికి బంజర్లు పంచకుండా పోయారు. వారు బ్రతకాలి కాబట్టి ఎక్కడైతే బంజర్లు ఉన్నవో, ఆ బంజర్లలో ప్రవేశించి యీ రోజు సాగు

చేసుకొంటున్నారు. దానిని మీరు అడ్డుకొంటారా? ప్రభుత్వం ప్రవాహంలో ఎదురీదినట్లు అవుతుందని హెచ్చరిస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం చేస్తున్న పాడుపని ఏమిటి? బంజర్లను రాజకీయ బాధితులకు కట్టపెడుతున్నారు. మార్కాపురం తాలూకాలో 42 మంది హరిజనుల కుటుంబాలు చేసుకొంటున్న బంజరు భూములని వారికి కాదని, రాజకీయ బాధితునకు అప్పగించారు. బర్వేసర్లిలో ఫారెస్టు భూమి దీనికంటు ఇవ్వమంటే రూల్సు అడ్డం వస్తున్నవి. ఒనగానిపల్లి తాలూకాలో రాజకీయ బాధితులకు ఇవ్వలేదా అని ప్రశ్నిస్తున్నాను. రాష్ట్రం మొత్తంమీద పేదలు చేసుకొంటున్న భూమిని రాజకీయ బాధితులకు దఖలు చేశారా, లేదా, పట్టాలు ఇచ్చారా, లేదా అని ప్రశ్నిస్తున్నాను. రాజకీయ బాధితుల తరంగం అయిపోయింది అనుకొన్నాము. కాని కొత్త రెవిన్యూ మంత్రిగారు వచ్చేటప్పటికి రెడ్డి పిచ్చి మొదలు పెట్టమన్నట్లు రాజకీయ బాధితులకు పరల భూమి ఇవ్వాలనే పరిస్థితి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. అది విచారకరమైన విషయము. అది ప్రభుత్వం తొందరగా మానుకోవాలని కోరుతున్నాను. హుజూర్‌నగర్‌లో మల్లారెడ్డిగూడెం దగ్గర 300 ఎకరాలు బంజరు భూమి అక్కడి పేదలు, హరిజనులు చేసుకొంటూండే ఆ పైమీదను అక్కడి భూస్వాములు మేపారు. అది ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వారిని కొట్టి వారిపైన కేసులు పెట్టారు. మొన్ననే ఆ ప్రాంతం రాజేశ్వరరావుగారు పోయి వచ్చారు. అక్కడ ఎవరు మద్దతు ఇస్తున్నారన్నది గమనించాలి. ఇన్‌ఫర్మేషన్ మంత్రిగారైన వాసుదేవరావుగారు అక్కడ ఉన్న భూస్వాములకు మద్దతు ఇస్తున్నారన్న భావం బహిరంగంగా ఉన్న విషయం. ఇటువంటి ఘటనలు పునరావృతంగా జరుగుతున్నవి. దీనిలో పేదలను బ్రతకనిస్తారా? లేదా? రాష్ట్రంలో ఉన్నటువంటి ఎన్నో లక్షల ఎకరాల భూమిని ఫారెస్టు బంజర్ల పేరిట వారికి ఇవ్వటం లేదు. బరగానపల్లి దగ్గర మద్దులేటయ్య పాయ అని ఒకటి ఉంది. అక్కడ రైతులు చేసుకొంటున్నారు. ఎక్కువ రెవిన్యూ ఇస్తున్నారు. కాని ఫారెస్టువల్ల అక్కడ ఆదాయం రావటంలేదు. మనం అర్జీ ఇవ్వగానే దానిని ఫారెస్టు అధికారులకు పంపుతారు. ఫారెస్టుగా ఉంది కాబట్టి ఇవ్వటానికి వీలులేదని అక్కడ నుండి విచిత్రమైన ఎండార్స్‌మెంట్‌తో వస్తుంది. అసలు అది ఫారెస్టుయే కాదు. అక్కడ లెక్కలలో ఫారెస్టు పేరుతో ఉన్న విషయము. దానిని ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తున్నాను. ఇక గిరిజనుల విషయం చూస్తే—యీ రోజు శ్రీకాకుళం జిల్లాలో పోరాటం ఎందుకు వచ్చింది. వారు చేసుకొన్నటువంటి భూములపై వారికి అధికారం లేకుండా, వారికి పట్టాలు లేకుండా, హక్కులు లేకుండా పోయిన కారణంవల్ల అక్కడ నక్సలైట్ ఉద్యమం తయారు కావటానికి ఆస్కారం ఏర్పడింది. రెండు మాసాల లోపల, మూడు మాసాల లోపల—అని కొంత టైమ్ పెట్టి బంజర్లను యీ వ్యవసాయ కార్మికులకు పేద రైతులకు పంచిపెట్టాలని కోరుతున్నాను. లేకపోతే ఇప్పటికే ఉద్యమం ప్రారంభమైంది. ఎక్కడైతే బంజర్లు ఉన్నవో అక్కడ ప్రవేశించి చేసుకొంటున్నారు. వాళ్ళు అక్రమించుకొన్న దాంట్లోంచి మేము వెళ్ళగొడతామని మంత్రిగారు అన్నారు. వెళ్ళగొడితే వెళ్ళిపోయే ప్రశ్న కాదు. భూదాహం ఉంది. 100 కి 70 పంతుల జనం తిరగబడే పరిస్థితి ఉంది. మంత్రిగారు ఇంకా దీనిని గురించి ఆలోచిస్తే—చేతులు

కాల్చుకొన్న పర్వాత అటవీ భూములు పట్టుకొన్న చందంగా ఉంటుంది. మంత్రిగారు వెంటనే ఇందుకు చర్యలు తీసుకోకపోతే అది అప్పనిసరిగా సర్వనాశనం ఉద్యమంగా మారిపోయే పరిస్థితి ఉన్నదని హెచ్చరిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ని. వి. రమణయ్య :—అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. పేద ప్రజలకు సంబంధించిన సమస్య. ప్రభుత్వం పేద ప్రజలకు అనేక ఆశలు కల్పించి తీర్చనటువంటి సమస్య. మెట్రాపాలిటన్ ప్రొవిన్స్‌లో రెవిన్యూ డిపార్టుమెంటు ఉండకుండా గా. మంత్రిగారు చాలా శ్రద్ధ తీసుకోవటం ముఖ్యమని కోరుతున్నాను. 30, 40సంవత్సరాలు సాగులో ఉన్నటువంటి బంజరులకు అనేక పర్యాయాలు పిటీషన్ పెట్టుకొంటే, సాధారణంగా గ్రామసభలో ఆ మనిషిది, కరణములమీద ఆధారపడిన లెక్కేదో అప్ రెవిన్యూ వారికు వచ్చిన అపీల్‌లో మనకు ద్యోతకం అవుతున్నది. ఈ సాధారణాధికారాలు ప్రత్యేకంగా ఆర్.డి.ఒ లెవెల్‌లో స్వయంగాచూసి, విచారణ చేస్తేగాని ఇది సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. క్రిందివారు ప్రతివారు డ్రయినేజ్ పోరంబోకు అనో, ఇది అబ్‌జక్షన్ అనో; అబ్‌జక్షనబుల్‌లాండ్ అనో వ్రాస్తే గవర్నమెంటు వారికు వచ్చినప్పటికీ, ఆ అపీల్‌లో ఇది అబ్‌జక్షనబుల్ అని చెప్పి—నిజంగా సాగుచేసుకొంటున్న పేదవారికి అన్యాయం జరుగుతున్నది. కొంత మంది భూస్వాములకు, బాగా డబ్బు ఉన్నవారికి, పలుకుబడి ఉన్నవారికి ఇదివరకు పట్టా ఇచ్చిన కారణంచేత లీగల్ కాంప్లికేషన్స్ వస్తున్నవి. వాస్తవానికి—డిపేక్టోగా—బంజరుభూములు పేదలచేతులలో ఉంది. టైటిల్ ఒక భూస్వామి తెచ్చుకోవటం జరుగుతున్నది. దానికి క్రిమినల్ ట్రెస్‌పాస్ అని తెప్ప అని రాబరి అని, డెకాయిట్ అని చెప్పి అనేక కేసులు సామాన్య ప్రజానీకం మీద పెట్టటం చూస్తున్నాము. The title is in the hands of a landlord who got it from another source or from the Government or the Ministry. లీగల్ పొజిషన్ అన్నది పేదవారి చేతిలో ఉన్నది. ఈ ఎనామలీ పోగొట్టటానికి ప్రభుత్వం చాలా శ్రద్ధ వహించి, ఎవరి పొజిషన్‌లో అయితే 25 సం,ల నుండి యీ భూమి ఉన్నదో, వారికి లీగల్ టైటిల్ ఇవ్వటం చాలా అవసరము. ఈ లీగల్ టైటిల్ భూస్వాములచేతిలో ఉండటంవల్ల హైకోర్టు కూడ టైటిల్ ఎవరి పేరుతో ఉంటే, వారిదే న్యాయమని తీర్పులు చెప్పిన ఉదంతాలు ఉన్నవి. ఎవిక్షన్ విషయం పెనాల్టీస్ విషయంలో 10 రెట్లు, 20 రెట్లు వేస్తున్నారు. 5 రు. పన్నుకట్టేచోట—పెనాల్టీదానికి 20 రెట్లు వేసి జమాబందీలు వేస్తే 100 రూ. పేదరైతు కట్టుకోవలసివస్తున్నది. అతనికి రెండు మూడు ఎకరాలు ఉంటే 400, 500 రు. కట్టుకోవలసివస్తున్నది. డబ్బు ఎక్కువ వేయటంవల్ల వాడు తన పొజిషన్ వదలిపెట్టి వెళ్ళిపోతాడు అనే భావం ప్రభుత్వానికి ఉంటే అది అన్యాయమని మనవిచేస్తున్నాను. దీనిని పూర్తిగా రెవ్యూచేసి, వారికి పట్టాలు ఇప్పించి వారికి రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి తిమ్మారెడ్డి :—అధ్యక్షా, గా. సభ్యులు చెప్పిన విషయాలలో కొన్ని చాలా ముఖ్యమైనవి ఉన్నవి. ఈ కాన్‌సభలో గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చిన వారికి గ్రామీణ ప్రజల అనుభవాలతో సంబంధం ఉన్నవారికందరికీ విదితమే; యీ

సాగు లెక్కలు వ్రాయటంలో ఉండే పొరపాట్లను గురించి, [illegible] పట్టాలు [illegible] వస్తే బాగుంటుందని చాలా శ్రద్ధ చేసింది [illegible] నేను కొన్ని గ్రామాలు పోయినప్పుడు [illegible] చెప్పింది, ముఖ్యంగా తెలిసింది ఏమిటంటే [illegible] వారికి ఉపయోగం ఉండేటట్టుగా [illegible] బంజరుభూమిని సాగుచేస్తూ ఉంటే [illegible] ఇపుడు పట్టాలు ఇచ్చే [illegible] భూమి [illegible] వానిపల్ల వీరందరు [illegible] వస్తున్నది. [illegible] శిస్తులు కట్టేది [illegible] అది ఒకరకంగా ఉంటుంది. [illegible] సరికొన్ని ఇబ్బందులు [illegible]. తెలంగాణాలో [illegible] ఇనాముగ్రామాలలో లెక్కలు [illegible] నేను ఉన్నాను. [illegible] ఇపుడు ఇచ్చే [illegible] తయారు చేయడం [illegible] నేను కొంతమంది సభ్యులతో మాట్లాడటం జరిగింది. ఇదివరకు [illegible] మంత్రిగా ఉన్న శ్రీ రాజుగారు దీనిని గురించి [illegible] చేసారు. సాగులో [illegible] సాగులోఉండే భూములను [illegible] సభ్యులు చెప్పిన [illegible] బాగుంది. ఇదివరకు [illegible] గురించి చర్చచేసి, [illegible] ఇస్తాము. [illegible] లేకుండా [illegible] ఏర్పాటు అయ్యేదాకా [illegible] లేకుండా ఉంటుందో, [illegible] తోటలు వేసుకొనటానికైనా, దీనిలో సాగుచేసుకొని ఇస్తే బాగుంటుందనివారు [illegible] ఆ కార్యక్రమం ఇంకా ప్రారంభం కాలేదు. ప్రారంభం చేస్తామని మనవిచేస్తున్నాను. తెలంగాణలోనే కాకుండా ఆంధ్రలో కూడ erstwhile జమీందారీ, ఇనాందారీ ప్రాంతాలలో ఏ భూమి అయితే పట్టాలో లేకుండా ఉండిపోయిందో, ఏ భూమి అయితే considerable గా విస్తీర్ణం ఉండి ఉంటుందో దానినంతా అడవులలోకి చేర్చడం జరిగింది. ఇవి అడవులలో చేర్చకూడదు. బంజరుగా ఉంటాయని రెవెన్యూ department కు, Forest Department కు చర్చలు జరుగుతూ ఉన్నాయి. అందువల్ల యిది గవర్నమెంటుకు తెలిసిన విషయమే. ఏ భూములు అయితే అడవులలో చేర్చే అవకాశం ఉండదో ఆ భూములు సాగుకు యిచ్చేదానికి, పట్టాలు యిచ్చేదానికి ప్రయత్నం చేయాలని నిర్ణయం ఉన్నది. ఆ నిర్ణయాన్ని అమలులో పెట్టేదానికి ప్రయత్నం చేస్తామని నరసింహారెడ్డి గారు చెప్పిన సమస్యపట్ల ప్రాంతంలో ఉండే భూములను సంబంధించిన వివరాలు తెప్పించుకొని జాగ్రత్తగా పరిశీలన చేయవలసిన విషయం. ఇప్పుడు చాలకాలంనుంచి అటవీ ప్రాంతంలో ఉండి ....

శ్రీ బి. నరసింహారెడ్డి :— దాని వివరాలన్నీ ముఖ్యమంత్రిగారికి మెమొరాండం రూపంలో ఇచ్చాము. దీనిని కూడ ఒక copy యిస్తాము.

శ్రీ సి. రంగారెడ్డి :— సంతోషం. అటవీ ప్రాంతంలో ఉండే జనానికి సహాయపడాలనేదే ఈ ప్రభుత్వం ఉద్దేశ్యమని మీకు మనవిచేస్తున్నాను. ప్రత్యేకంగా సర్వే పార్టీ పేరిట ఏ భూములు అంటే వీళ్ళు సాగులో ఉన్నారో ఆ భూములన్నీ సర్వే చేయించి వాళ్ళకు పట్టాలు యిచ్చి ప్రభుత్వం దగ్గర ఋణాలు సేకరించుకొనే అవకాశాలు కలుగచేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యం. అది మీకందరికీ తెలిసిన విషయమే. అడవి ప్రాంతాలలో ఉంటేవారికే కాకుండా ప్లేన్స్‌లో ఉండే వారందరికికూడ Special drive పెట్టి మరి జరుగుతూ ఉన్నది. కాకపోతే కొన్నిచోట్ల కొంతమంది mislead చేసే దానివల్ల ఈ భూములు తెలుసు సాగు చేసుకోవలసిన భూమియా లేక ఎవరి సంబంధంగా ఉన్నదనేది తెలియక, కొన్నిచోట్ల తెలియని తనంతో చాల వివాదాలు జరుగుతున్నాయి. ఆ సంబంధించిన వివాదాలే ఇబ్రహీం పట్టణం తాలూకాలో కొన్ని గ్రామాలలో వచ్చినాయని వీరు మనవిచేస్తున్నాను. అక్కడ కేసులు విచారణలు జరుగుతున్నాయి. పూర్తి వివరాలలోకి పోవడం న్యాయం కాదు. ఒక్కటే నేను మనవి చేస్తున్నాను. ఈ భూములకు సంబంధించి మీ అందరి సలహాలు తీసుకొని యివి సర్వేచేసి ఎవరైతే సాగుచేస్తున్నారో వారికి పట్టాలు యిచ్చే ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి :— సేద్యంలో ఉన్న భూముల విషయంలో సానుకూలంగా ఆలోచిస్తామనే విషయం మంత్రిగారి సమాధానంలో వచ్చినది. మంచిదే. నైజాం పట్టా భూమి, ఈరోజు, చట్టం ప్రకారం కూడ పట్టా అడవిలో కలపాల్సిన తప్పనిసరి rule ఏమీ లేదు. కాని నాటి నైజాం పట్టాభూములు ఈ రోజు సేద్యం దారులు ఉండి సేద్యాన్ని కోరుతూ ఉంటే దానిని క్రొత్తగా అడవిలో కలుపుతున్నారు. కొన్ని లక్షల ఎకరాల భూమి ఉంటే దానిని క్రొత్తగా అడవి పెంచుతున్నారు. అది సేద్యానికి యోగ్యమైన భూమి. భూమి లేక వేలాది జనం ఆ భూమి కావాలని దరఖాస్తు పెట్టారు. కనుక సేద్యానికి యోగ్యమైన భూమి ఈనాడు బీడుగా ఉన్నప్పటికి అది పేద ప్రజలకు పట్టా యిస్తారా ?

(Mr. Deputy Speaker in the chair)

శ్రీ పి. సుబ్బయ్య :— మంత్రిగారు చెప్పినది మేము అడిగినదానికి సమాధానమే కాదు. బంజరు భూములు వెంటనే పట్టాలకు యివ్వాలని అడిగాము. Special drive ఉన్నదని అన్నారు. Special drive లేదు యిప్పుడు. వారు ఎట్లా అన్నారో నాకు అర్థం కావడంలేదు. Time నిర్ణయించి రెండు మూడు నెలల time లోపల బంజరు భూములు పేదలకు యిస్తామనే వాగ్దానం రాలేదు.

శ్రీ సి రంగారెడ్డి (పర్కాల) :— మంత్రిగారు బంజరు భూముల గురించి చెపుతున్నారు. తెలంగాణలో యింకా 5% కూడ ఉన్నది. ఆ 5% కూడ యిస్తారని కొంతమంది, యివ్వరని కొంతమంది ఊళ్లో గ్రామాధికారులు డబ్బులు వసూలు చేసుకుంటూ బంజరు భూములు పట్టాలకు యిప్పిస్తామని చెపుతున్నారు. ఇవి ఎన్నో

ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికీ ఏ మాత్రం చర్యలేదు. పట్టాలు యిచ్చినవారికి sub-division work లేక తగాదాలు గ్రామాధికారులు, గ్రామ న్యాయాధికారులు పెంచుతున్నారు. గాని ప్రజలు ఎక్కడా తగాదా పెట్టుకోవడం లేదు. Special staff ను వేసి sub-division work చేయుటకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఆర్. మహానంద. బంజరు భూములు పంపిణీలో చాల అన్యాయం జరుగుతున్నది. దానికి స్టాఫ్ లేకపోతే చిక్కు. ఆ గ్రామాలలో పాగుపడు లాయకీ అయిన బంజరులు ఎవరి ఆక్షేపణ పనటువంటివి ఏవి ఉన్నాయి అనే లిస్టులు లేవు. ఆ లిస్టులు పంచాయితీల దగ్గరగాని గ్రామ వాచదీల దగ్గరగాని పెట్టి ఒరిసితులు ఉంటే చిక్కు వస్తుంది. ఇక్కడ లిస్టులో ఉంటాయి తీరా అక్కడికి పోయేసరికి తగాదాలు వస్తున్నాయి. దీనివల్ల సరి లిస్టులు లేకపోయినందువల్ల పంచల వేల ఎకరాలు యితరులపేరు పెట్టి అధికారులను మభ్యపెట్టుకొని దొంగతనంగా పట్టాలు తీసుకుంటున్నారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా అధికారులను శిక్షించకుండా మెదలకుండా కూర్చుంటున్నారు. ఏదైనా పెంటూ టంటూ సాగు చేస్తూ ఉంటే వాడిది ఆక్షేపణ అని వాడి యిల్లు వేలం వేస్తాము అంటారు. పంచల వేల ఎకరాలు ఒక జిల్లానుంచి యింకో జిల్లాకు వచ్చి రాజకుంటే వాడి విషయం తలచుకోరు. దానికి కారణభూతులైన క్రిందినుంచి పైవరకు ఉండేటటువంటి అధికారుల నందరిని వదలిపెట్టడానికి కారణం ఏమిటి? దీనిలోనైనా ప్రభుత్వం ఒక పాలసీని నిర్ణయించి యాక్టివ్‌గా త్వరగా పనిచేయడానికి అవకాశం యిస్తారా?

శ్రీ కె. బుచ్చిరాయుడు :— బంజరు భూములు కొన్ని చాలమంది హరిజనుల సేద్యంలో ఉన్నవాటిని చెరువుక్రింద వ్రాస్తున్నారు. దానివల్ల వాడు ఎవిక్టు చేయవలసిన పరిస్థితి వస్తున్నది. మా కాన్‌స్టిట్యుయన్సీలో ఒక యిస్యు యిలా ఉన్నది. అది చెరువు అని వ్రాశారు. 30, 40 సంవత్సరాలనుంచి దున్నుకొంటున్నదానిని చెరువు అని వ్రాయడంవల్ల ఎవిక్టు చేయవలసిన పరిస్థితి వస్తున్నది కాబట్టి మంత్రిగారు వెంటనే దానిమీద చర్య తీసుకుంటారా?

శ్రీ బి. నిరంజనరావు :— మంత్రిగారు సాగుచేసేవారికి పట్టాలు యిస్తామని అన్నారు. చాల సంతోషం. ఏ గ్రామంలో బంజరు ఉంటుందో అక్కడ ఉన్న బీదలకు ముందు యిచ్చి తరువాత యితరులకు అది యిచ్చే ఏర్పాటునుకూడ మంత్రిగారు మనస్సులో పెట్టుకోవాలి.

శ్రీ సి. హెచ్. వెంగయ్య (మార్కాపూర్) :— తిమ్మారెడ్డిగారు పూర్వం కర్నూలులో మంత్రిగా ఉన్నప్పుడు 300 ఎకరాలు నా నియోజకవర్గంలో మాదుబూరు అనేచోట సుగాలివాళ్ళను చేసుకోమని చెప్పినారు. అప్పటినుంచి వారు చేసుకొంటూనే ఉన్నారు. కాని పట్టాలుమాత్రం యివ్వలేదు. చాల బాధ పెడుతున్నారు. దయచేసి అటువంటివాటిలో సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— రేపు బడ్జెట్‌లో పట్టాలకు సంబంధించిన చర్చలన్నీ యిప్పుడే జరిగినట్లుగా ఉన్నది. నరసింహారెడ్డిగారు మనవిచేసినట్లు నవాబుకు సంబంధించిన భూములు ఫారెస్టులో

చేరుస్తూవుంటే నేను పరిశీలన చేయించి దాని వివరం ఏమో కనుక్కుంటాను. గౌరవసభ్యులకు ఏదైనా భోగట్టా వుంటే అదికూడా నాకు పంపిస్తే దానికూడా ఉపయోగించుకొని ఏమి జరుగుతుందో కనుక్కొని చేయవలసిన న్యాయం చేస్తానని మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు పూల సుబ్బయ్యగారు చెప్పినది — స్పెషల్ డ్రైవ్ అంటే మేము తాఖీదులు యిచ్చి త్వరగా చేయండి అని అంటే డ్రైవ్ అనిపించుకోదా? స్పెషల్ స్టాఫ్‌ను వేస్తేనేనా?

శ్రీ పి సుబ్బయ్య:— తాసిల్దారుగారు అన్నారు. మాకు మల్టిపేరియస్ వర్క్స్ ఉన్నాయి. ఈ బంజరులది మాకు చిన్న విషయం కాబట్టి మేము యుజయల్ కోర్సులో చేస్తామన్నారు. ఒక ఉదహరణ చెపుతాను. మార్కాపురం తాలూకాలో 6 నెలలలో ఎన్ని పట్టాలు ఇచ్చారో తెప్పించుకొని చూడనునండి. దానికి వారే న్యాయం చేస్తారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అవి మామూలుగా జరుగుతున్నాయి. ప్రతి జిల్లాలో ప్రతి తాలూకాలో కార్యక్రమం జరుగుతున్నది. గౌరవసభ్యులు చెప్పినట్లు ఏదైనా పని ఉన్నప్పుడు కొంచెం మందకొడిగా ఉండవచ్చు. ఇప్పుడు పైరులు ఉన్నాయి. పైరులు ఉన్నప్పుడు ఏమి పని జరగదు. బీడులుగా వున్నప్పుడు యివి చూచేదానికి వీలు అవుతుంది. రెండవది, అవి సర్వే చేయనిదే పని జరగదు. చాలచోట్ల గయాళి భూములు, బంజరులు సర్వేచేసి రాళ్ళు ఫిక్స్‌చేసి తరువాత పట్టాను యిచ్చేదానికి వీలు అవుతుందిగాని, ఊరికే ఎవరు సాగుచేసుకొనే భూమి వారికి పట్టాకు ఇవ్వాలంటే సాధ్యంకాదు. ఫారెస్టుప్రాంతంతో వారు చాల యిక్కట్లలో ఉన్నారుకనుక అది సర్వే చేసేందుకు కొన్ని స్పెషల్ పార్టీస్ అక్కడికి పంపడం జరిగింది. తెలంగాణాలో అసలు సర్వేనే లేదు. ఆ ప్రాంతాలలో సర్వే చేసేదానికి కొన్ని పార్టీలు ఉపయోగించుకున్నారు కాబట్టి కొన్ని జిల్లాలలో కొన్ని తాలూకాలలో మందకొడిగా యున్నది. ఈ సర్వేయర్లు, టెక్నికల్ స్టాఫ్ కొరతున్నదని మొట్టమొదటనే మనవిచేశాను. మహానంద గారు చెప్పినది-ఈనామ్, ఎస్టేట్ ఎబాలిషన్ యాక్టు ఉన్నది. దీనిలో డాక్యుమెంట్స్‌ను బట్టి, కోర్టునుబట్టి, సెటిల్‌మెంట్ ఆఫీసర్స్‌నుబట్టి పోతున్నదిగాని గవర్నమెంటుకు దీనిలో సంబంధంలేదు. గవర్నమెంటుకు దీనిలో అప్పీల్ పవర్స్‌లేవు, రివిజన్ పవర్స్ లేవు. ఎక్కడైనా ప్రభుత్వానికి అభ్యంతరంఉంటే ప్రభుత్వంకూడా కోర్టుకుపోవలసిందే against the orders of the settlement officers. ఆ పరిస్థితులలో మహానందగారు చెప్పిన విషయం వారికి తెలుసు. నాకూ తెలుసు, కొన్ని భూములు మావి అని కొంతమంది డాక్యుమెంట్స్ చూపిస్తున్నారు. అవి సెటిల్మెంటు కోర్టు, ట్రిబ్యునల్ ఒప్పుకుంటున్నాయి. ప్రభుత్వం ఏమీ చేయలేని స్థితిలో వున్నది. ఈ వివరాలన్నీ నేను విచారణచేసి అవకాశం వున్నట్లయితే తప్పనిసరిగా నేను ఏదైనా చేయడానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను. నిరంజనరావుగారు చెప్పిన విషయంవుంది. ఏదైనా భూమి అంతవరకు బీదవారు సాగుచేసుకుంటూవుంటే ఆవూరే అయివుండాలని ఏమి వున్నది? పట్టాదారులుకూడా అట్లా వుంటారు. అధ్యక్ష, తమకు కర్నూలులో భూములు వున్నాయి. తాము ఇప్పుడు హైదరాబాదులో వుంటున్నారు. బీదవారు అవునా కాదా అనేది చూడాలికాని ఆ వూరివారే అయివుండాలని....

శ్రీ పి. సుబ్బయ్య :— అక్కడ భూములు స్థానికంగా వున్న పేదలకు యిచ్చి ఇంకా ఎక్కువగా వుంటే బయటనుంచి వచ్చినవారికి యివ్వాలికాని....

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నేను ఈ పేదలు ఈ భూములకు సంబంధించి చాలా కాలం పనిచేసినవాడను. ఒకచోట కొంతమంది పేదవారు సాగుచేసుకుంటూవుంటే ఆ ప్రక్కనేవున్న పల్లెలనుంచి కొంతమంది మనుషులు వచ్చి చేసుకుంటూ వుండవచ్చు. అందుచేత బీదవారైనా — నియర్ నెస్ టు ది లాండ్ అనేదా తో చేస్తే న్యాయమవుతుందా కాదేమోనని మనవిచేస్తున్నాను. నిరంజనరావుగారు చెప్పిన విషయాలగురించి వారు ఇంకా వివరాలు నాకు చెప్పగలరు — నేను పరిశీలన చేస్తానని మనవిచేస్తున్నాను. ఇది దీని కార్యక్రమం, భూములన్నిపట్టాలకు యివ్వాలనే ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker: Now we will go to the next item-Papers to be laid on the Table of the House.
(Members from the Opposition Benches wanted to speak, there were interruptions).

శ్రీ సి. జంగారెడ్డి :— తెలంగాణాలో 5% అనేది వుంటుంది. అదికూడా ఇవ్వడానికి అర్హత్ యిస్తున్నట్లుగా గ్రామాలలో పుకారులు వున్నాయి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— పుకారులేకాదు కొంతమంది పెద్దలు ఎంక్వయిరీ చేస్తున్నారు. ఎక్కడ భూమి సేద్యానికి అనుకూలంగా వుంది అంటే అక్కడ....

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం) : — మేము మీ మాటను రికార్డు చేస్తుంటే ఇప్పుడు మాట్లాడవద్దు అంటున్నారు. ఆ ప్రక్కనుంచి వారిని అలా చేస్తున్నారు. ఇదేమిటండీ ?

Mr. Deputy Speaker :— I have not allowed. Everybody is rising and speaking. If you also want to do that, you can do so.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అబ్జర్వేషనుల్ లాండ్స్ కొన్ని వున్నాయి. వాగు పోరంబోకులు, పశువుల పోరంబోకులు — ఇటువంటివి వున్నాయి. అవి కూడ కొంతమంది తెలియక, కొంతమందే తెలిసికూడ అక్కడక్కడ సాగుచేసుకోవడం జరుగుతోంది. అవి నోటీసుకు వచ్చినప్పుడల్లా ఉద్యోగస్థులు చర్య తీసుకొని ఎవిక్ట్ చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

(Many hon. Members rose in their seats)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— దీనిమీద ఇప్పుడు డిస్కషను చేయవద్దు రేపు రెవిన్యూ డిమాండు వచ్చినప్పుడు సభ్యులు మాట్లాడవచ్చును కదా. Everybody has something or other to ask. I request the hon. Members to co-operate. Now, Papers to be laid on the Table.

(There were repeated interruptions again.)

శ్రీ పి. సుబ్బయ్య :— ఇది బీదవారి వ్యవహారం.

శ్రీ బి. నరసింహారెడ్డి :— ఆ ఒక్క పాయింటు అలా చేయండి.

Mr. Deputy Speaker :— Every hon. Member rises and says he has an important point. I cannot allow this sort of thing. If you want you have got the discussion on Revenue Demand. The Minister has replied. Under what rule can there be a debate now ?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఈ సమస్య ఎప్పుడువచ్చినా వస్తుందనేది, అందరికీ సందేహాలు వస్తున్నాయనేది కాదు. అసలు యీ బంజరు భూముల సమస్య — పట్టాలిచ్చే విషయం ఎన్నాళ్లు వస్తుంది, దీనిని అంతిమంగా పరిష్కరించి ప్రజలను సంతృప్తి పరచడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం, ఇదమిద్ధమైన పద్ధతి ప్రకారం పరిష్కరించినాము అనిపించుకుంటారా లేదా అనేది తేలకపోతే ఏమి చేయమంటారు ?

Mr. Deputy Speaker :— This can be discussed any other time. Call - attention is over. Now we take up Papers laid on the Table.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారు కాల్ అటెన్షన్ మోషనుమీద ఒక స్పష్టమైన సమాధానం యివ్వవచ్చుకదా. ప్రభుత్వానికి ఒక విధానం వుండాలి కదా. ఈ విధంగా ఆలోచిస్తున్నాము మా విధానం యిది అని స్పష్టంగా వారు చెప్పవచ్చుకదా. ఇట్లా చేయడానికి ఒక నిర్ణయం తీసుకున్నాము అనేది చెప్పకపోతే యీ సమస్యపైన ఎంత తీవ్రంగా ఆలోచిస్తున్నామో, ప్రజలలో ఎంత ఆందోళన వున్నదో మంత్రిగారికి తెలియకపోతే చెప్పాలనే మా ఉద్దేశం.

Mr. Deputy Speaker :— This is not the way how we should democratically function here = i.e, insisting and getting a right - this is not a democratic method.

శ్రీ సి. వి. కె. రావు :— ఉదయం స్పీకరుగారు ఒక విషయంలో కొంచెం లాక్సిటీ చూపించారు ...

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— స్పీకరుగారినీ — ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యంలో మందలించడానికి యీనాడు కొత్త డైమెన్షన్సుతో అర్థం చేసుకుంటున్నాము.

శ్రీ పి. సన్యాసిరావు :— మంత్రిగారు పేదవారికి పట్టాలు యిస్తున్నామని చెబుతున్నారు. అసలు పేదవారు అంటే ఏమిటో నిర్వచనం వారు చెప్పాలి. విశాఖపట్టణ తాలూకాలో బంగారు వర్తకులకు, పెద్దపెద్ద బట్టల వర్తకులకు వందల సంఖ్యలో 2 ఎకరాల భూమి చొప్పున యిచ్చారు. వారంతా పేదవారు అనే నిర్వచనం చేసినట్లయితే తెల్సుకుంటాము. దానిమీద మంత్రిగారి అభిప్రాయం కావాలి.

శ్రీ జి. లచ్చన్న :— బంజరు భూముల పంపకం జరగలేదు, జరగలేదు అంటున్నారు. అసలు ఎవరి అక్యుపేషనులోనూ లేకుండా అనాక్యుపైడ్ బంజరు భూములుగా ఎన్ని వున్నాయో ప్రభుత్వం ఇంతవరకు లెక్క చెప్పలేదు, జిల్లాలవారీగా ఆ లెక్క సెలవిస్తే తరువాత పంచుకోడానికి ఆలోచిస్తే బాగుంటుందేమో.

శ్రీ పి. సుబ్బయ్య :— ఒక నిర్దిష్టమైన ప్రోగ్రాం పట్టాలు పేదలకు యివ్వడంలో ఏమిటి ? దాని ఏజెన్సీ ఏమిటి అనేది నా ప్రశ్న. There must be a definite programme and an agency to distribute the banjar lands to the poor.

శ్రీ కె. మునుస్వామి :— మంత్రిగారు భూములు ఎవరు దున్నుకుంటున్నారో వారికే పట్టాలు యిప్పిస్తామంటున్నారు. మా ఏరియాలో పేదవారికి పట్టాలు ఇచ్చారు కాని యీ పేదవారిని ఆ భూములలోకి ఎంటర్ కానీయకుండా రిజర్వు పోలీసును పెట్టి ఇతరులచేత సాగుచేయనిస్తున్నారు. అందువల్ల స్పెషల్ స్టాఫు ఏ కమీషనరు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు చేటగిరిలో అయినా పేయడానికి అవకాశం వుంటుందా ?

శ్రీ బి. నరసింహారెడ్డి :— ఈ మధ్యన హత్యలు, దౌర్జన్యాలు జరగడానికి కారణాలేమంటే — నేపథ్యంలో పెట్టుకొని దొంగచాటుగా పెట్టుకున్నవారికి ప్రభుత్వం పోలీసు మద్దతు యిస్తున్నందువల్ల యివన్నీ వస్తున్నాయి. నిరంజనరావుగారు అడిగిన ప్రశ్నకు ప్రత్యేక ప్రాముఖ్యత వున్నది. ప్రభుత్వం భూస్వాములకే పట్టాలిచ్చే కార్యక్రమం తీసుకుంటోంది. అందువల్లనే యీ చిక్కులు వస్తున్నాయి. దొంగ పట్టాలున్న భూస్వాముల చేతిలోనుంచి భూములు తీసుకొని ఆ పట్టాలు పట్టుచేసి పేదలకు పట్టాలు యిస్తారా ? లేదా ? స్పెషలు స్టాఫు కాకుండా, ఒకే నిర్ణయించడములో ప్రజాస్వామిక పక్షాలకు స్థానం వుంచి కమిటీలు వేయడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా ?

శ్రీ కె. బుచ్చిరాయుడు :— అధ్యక్షా, యీ సమస్య గురించి ప్రత్యేకంగా నాలుగైదు గంటల చర్చ పెట్టితే బాగుండుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో అట్లా నిర్ణయం చేస్తే నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :— ఇది బర్నింగ్ ప్రాబ్లెంగా వుంది అనేక మంది భావాలు యిక్కడ రిఫ్లక్టు చెయడం అవసరమయింది. అందువల్లనే నేను ప్రశ్న వేయడానికి మీ అనుమతికోసం ఎదేపదే కోరుతున్నాను. మీరు అవకాశమిచ్చినందుకు సంతోషం. దీనవారు సాగుచేసుకుంటున్న భూములనుంచి వారిని తొలగించి పొలిటికల్ సఫరర్సుకు యివ్వకూడదు అని ఒక ఆర్డరు పంపవలసిన అవసరం వుంది. అట్లాగే మిలటరీవారికి యిచ్చేటప్పుడుకూడా — మిలిటరీవారికి యిచ్చాము కాబట్టి సాగు చేసుకుంటున్న పేదవారిని మీరు తొలగిపోండి అని చెప్పడం వల్లకూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి అట్లా జరగకూడదు. ఎస్టేట్సు అబాలిషను క్రింద అనేక మంది చిన్న చిన్న రైతుల ఆధీనంలో కేవాయి జమాక్రింద కొన్ని భూములున్నాయి. సెటిల్మెంటు టైములో కొంత మంది ఇగ్నోరెన్సువల్ల అర్జీలు పెట్టుకోకపోతే వారికి పట్టాలు రావు అంటున్నారు గవర్నమెంటు అప్పుడు ఒకసారి టైము యిచ్చింది. అసెంబ్లీలోనే పోగడ రెవెన్యూ మంత్రిగారు అస్యూరెన్సు యిచ్చారు. కాని ఆ టైము స్వల్పము అవ్వడంవల్ల, అయిపోయింది. పెక్నివల్‌గా 20—30 ఏండ్లనుంచి వారి ఆధీనంలోవున్న పొలాలు యివి. కాబట్టి, వారికి పట్టాలు

రాలేదు. కాని టైములో వారు అర్జీలు పెట్టుకోలేదు కాబట్టి త్రోసేశారు. ఇప్పుడు టైము యిచ్చి అర్జీలు పెటుకోమంటే ఎక్జిక్యూటివ్ ఆర్డర్సుద్వారా ఫైనలు అయిపోతుంది. ఇది చెప్పడానికే నేను చప్పట్లు కొట్టాను. With your permission, I would like to have a clarification from the Minister and he must see that special staff is appointed because as per the assurance already given in this House. ఒక సంవత్సరం లోపల బంజరు భూములు పట్టాలకు యివ్వాలని తీర్మానం పెట్టినప్పుడు యీ హౌస్‌లో యాజ్ సూన్ యాజ్ పాసిబుల్ యిస్తామని అస్యూరెన్సు వున్నది కాబట్టి—ఇప్పుడున్న స్టాఫుతో ఇది జరగదు కాబట్టి స్పెషల్ స్టాఫ్ వేసి చేసినట్లయితే యీ ప్రాబ్లెమ్ సాల్వ్ కావడానికి అవకాశం వుంటుందని చెబుతున్నాను.

(Sri Vavilala Gopalakrishnayya rose in his seat)

Mr. Deputy Speaker :-I am happy that the matter is being dragged on, the Members are rising one after another.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీరు ఆ పద్ధతిలో మాట్లాడితే నేను ఇంటర్‌పియర్ కాదలచుకోలేదు.

Sri Ch. Rajeshswar Rao.—We are sorry to disturb the Chair

Mr. Deputy Speaker :—There would be no hindrance for the members who would like to participate in the discussion on the Budget. But on a call attention motion, when a reply is given there must be an end. It cannot go on like this.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మీరు అన్న ప్రకారం హౌస్ టైము—కంట్రోలు చేయడం గురించికాదు. అసలు యీ బంజరు భూముల సమస్యమీద కాల్ అటెన్షన్ తీర్మాం వచ్చినప్పుడు వారు మాట్లాడిన తరువాత మంత్రి గారు రిప్లయి యివ్వడం—అంతటితో ఆగిపోవాలని తమ కోరిక. ఇంతవరకు అట్లాగే జరుగుతూ వచ్చింది. అట్లా జరగవలసిందే. కాని....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఒక మోషను యిచ్చి అర్థగంట చర్చగాని. ఒక గంట చర్చగాని తీసుకోవచ్చుకదా.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అర్థగంట చర్చలు. గంట చర్చలు జరిగాయి. ఇప్పుడదికాదు. ఈ సందర్భంలో స్పెషలు స్టాఫునువేసి బంజరు భూముల సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పడానికి ప్రభుత్వానికి ధైర్యం లేక యిట్లాగే సమాధానాలు యిస్తూపోతూవుంటే ఇంక ఏమీ చెప్పడానికి వీలులేదు. ప్రభుత్వం తమ ఆలోచన ఏమిటో స్పష్టంగా చెప్పాలని కోరడమే ఇక్కడ మా ఉద్దేశం తప్ప..

Mr. Deputy Speaker ; - Sri Subbiah says that he will not allow the further business of the House and the next item to be taken up.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అది వారి ఉద్దేశం కాదు ఏదో విధంగా మంత్రిగారినుంచి సమాధానం రాబట్టుకోవాలనేతప్ప అంతకంటె ఏమీ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : —పెద్దవారు ఆక్రమించుకొని వున్నారు. రెండున్నర ఎకరాలు—5ఎకరాలుకంటె మించకూడదనే ప్రధాన సిద్ధాంతం అంగీకరించి వుండి, అది అమలుచేస్తే పెద్దవారి చేతులనుంచి తేలికగానే ఊడిపోతుంది. అప్పుడు బాధవుండదు. ఒకరికి పొలం వుంటుంది, ఒకరు చేస్తూ వుంటున్నారు. అందుచేత ఎట్లా చేయాలి అనే అంశం ప్రస్తుతానికి సంక్లిష్టంగా తయారైంది. భూములున్న వారికి 5 ఎకరాలు పైన మెట్టభూములున్నట్లయితే వుండనీయండి యివ్వడానికి వీలులేదు అనే పద్ధతి అవలంభిస్తే కొంతవరకు క్లియరెన్సు వస్తుంది.

శ్రీ పి. సుబ్బయ్య : —అధ్యక్షా, ఈనాడు యీ సమస్య చాలా బర్నింగ్ ప్రాబ్లెంగా వున్నది కాబట్టి తమరు అనుగ్రహించి పైన యివ్వాలనే ఉద్దేశంతోనే నేను ఆ మాట అన్నాను కాని ఇతరత్రా ఏమీ కాదని తమరు చెప్పుతుంటున్నాను.

శ్రీ ఆర్. మహాసుంద : —పేదలుగావుండేవారు చాలా పేదవారైనట్లయితే వారికి కూడా యిస్తే బాగుంటుందన్నారు. మంత్రిగారు యీ సభాచేతికనుంచి యీ అభిప్రాయం వెళ్లడిస్తే అసలు అధికారులు ఇప్పటికే గ్రామాలలోవున్న ఊరు ఆ గ్రామాలలోవున్న నిరుపేదలకు యిచ్చిన తరువాత, వారికి అక్కడకేని భూములు వుంటే ఇతరులకు యివ్వవచ్చు నిరుపేదల ఆఫీసులోవున్న ఫైలు నుంచి వారిని తొలగించకూడదు స్పెషలు స్టాఫును చేయకపోతే, ఇప్పుడున్న స్టాఫుతో యీ పని జరగదు. ఎస్టేటు పీరియాలో 11, 11 (ఎ) క్రింద చక్కటి జరిగితే ప్రభుత్వానికి అధికారం లేదు అంటున్నారు. ప్రభుత్వం ఆ అధికారం తీసుకోవాలని మేము కోరుతున్నాము. ఆ సెక్షన్సు క్రింద అధికారులయొక్క అజాగ్రత్తతో మోసం జరిగి పట్టాలు రద్దు అయినవాటినిగురించి ఆ అధికారులమీద చర్యలు తీసుకోవాలా, లేదా ?

శ్రీ ప్రతాపరుద్రరాజు (నాగూరు) : —సంవత్సరం క్రిందట మంత్రివర్యులు ఆర్డర్సు యిచ్చారు. ఆ భూములలోకూడ అక్కడవున్న రెవిన్యూ అధికారులు వారికి పట్టాలు రాసియకుండా బి. మెమోలు బుక్ చేశామని నాయకుడు పేపరాలు చూపిస్తున్నారు. బంజరు భూముల విషయంలో మంత్రిగారు ఆర్డర్సు యిచ్చినప్పటికీ కూడా రెవిన్యూ అధికారులు వారికి ఇవ్వకుండావున్నారు కాబట్టి వారికి పరిహారం యిప్పించవలసిందని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి : —చాలా చక్కటి సలహాలు వచ్చాయి. అన్నీ పరిశీలించి ఏమి చర్య తీసుకోవాలో ఆలోచిస్తాం.

శ్రీ జి. లచ్చన్న : —ఇదివరకు ఆలోచించలేదు. ఇప్పుడు ఆలోచిస్తారని నమ్ముతున్నాము.

PAPERS LAID ON THE TABLE

THE ANDHRA PRADESH SPLITTING UP OF JOINT PATTAS RULES 1965

Sri P. Thimma Reddy :—Sir, I beg to lay on the Table a copy of the amendments made to the Andhra Pradesh Splitting up of Joint Pattas Rules, 1965, issued in G. O. Ms. No. 89, Revenue, dated 8-2-69 and published on pages 48 to 50 of Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette dated 20-2-69, as required under section 9 (3) of the Andhra Pradesh Splitting up of Joint Pattas Act, 1965.

AMENDMENT NOTIFICATION ISSUED UNDER THE ANDHRA PRADESH DISTRICT COLLECTOS' (POWERS) DELEGATION ACT, 1961.

(G. O. Ms. No. 483, (Revenue) dated 14-5-69)

Sri P. Thimma Reddy :—I also beg to lay on the Table copies of the Amendment Notification issued under section 3 of the Andhra Pradesh District Collectors' (Powers) Delegation Act, 1961 in G. O. Ms. No. 483, Revenue, dated 14-5-69 and published at pages 863-864 of Part-I of Andhra Pradesh Gazette, dated 5-6-69 as required under section 5 of the said Act.

Mr. Deputy Speaker :—Papers laid on the Table.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1969-70.

GENERAL DISCUSSION.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, నిన్నటిరోజున తమముందు కొన్ని విషయాలు వెల్లడిచేసాను. రాష్ట్రం తీవ్రమైన సంక్షోభంలో పడిపోయిందని వెల్లడిచేసాను. రెండున్నరసంవత్సరాల పరిపాలనతరువాత ఈ సంక్షోభం ఏర్పడిందంటే ఇదిఅంతా స్వార్థంవల్లను ఆర్థిక అసమానత్వాలవల్లను ఏర్పడింది. ఇది పరిష్కారం కానంతవరకు ఇంకా విషమపరిస్థితులు పరిపాలనా విధానంలో ఏర్పడుతుందని చెప్పవలసి వుంటుంది. ప్రజాస్వామికంలో మనం జీవించేటప్పుడు అధికబలం కలిగిన పార్టీకి మనుష్యులకు అధికారం వుండడం వాస్తవం ఐనప్పటికి ప్రజాస్వామ్యం జీవితాన్ని బాగుచేయాలనేది దీనికి వున్న మూల లక్షణాలు, సిద్ధాంతాలు. వారిచేతులలో పెట్టిన పరిపాలనా యంత్రాంగాన్ని సక్రమమైన పంథాలోపెట్టనంతసేపు ప్రజాస్వామికం పూర్తిగా అరాచక విధానానికి తీసుకుపోయే నాయకత్వంగా తయారుఅవుతుంది. ఈ రాష్ట్రంలో ఇటువంటి దుస్థితి ఏర్పడింది. కేంద్రాన్ని తీసుకుందాము. అక్కడకూడా తగవులున్నాయి. అక్కడ కాంగ్రెసు నాయకురాలైన శ్రీమతి ఇందిరాగాంధీ కొన్ని పాలసీలు మూలంగా చేసుకుని పోరాటం సాగిస్తోంది. ఇక్కడ జరిగేపోరాటం అంతా పదవులగురించి, వున్నపదవులు నిలిబెట్టుకోవడం గురించి తప్ప మరేమీకాదు. సవ్యమైనమార్గాన్ని పోవాలని అంటే అటువంటివానిని అపసవ్యపు మనిషిగా జమచేస్తున్నారు. ప్రజల తరపున ఒక ప్రాంతం ప్రజల ప్రతినిధిగా ఎన్నికైన మాబోటివారికి ఇదిఅంతా చూచి సహించవలసి వస్తున్నది, లేదా చేతకానివారి మాదిరి కూర్చుని రోజులు గడుపుకోవలసి వస్తున్నది. ఇది సమస్య. పాలించే మనుష్యులను తొలగించడానికి డెమక్రటిక్ పద్ధతిలోనైనా తొలగించాలి, లేదా అధిక బలంతోనైనా తొలగించాలి. రెండవపద్ధతి విప్లవం అవుతుంది. బలప్రయోగంద్వారా తొలగించడం అనేది నిలబడదు. ప్రస్తుతం రాష్ట్రంలోని కాంగ్రెసుపార్టీ ఏపద్ధతి అనుసరించాలో తెలియని సంక్షోభ పరిస్థితిలో పడిపోయింది. దీనిఫలితంగా వందలు, వేలు అమాయకులైన ప్రజలు మధ్య వైషమ్యాలు, అరాచకాలు, వయలెన్సు ఇటువంటివి ఏర్పడ్డాయి. బలప్రయోగంద్వారా ప్రభుత్వాన్ని తొలగించాలంటే అది సాగేపనికాదు. ప్రత్యేకరాష్ట్రమైనా, ఒకేరాష్ట్రమైనా— రాష్ట్రంఅనేది పరిపాలనా సౌలభ్యంకోసం ఏర్పడుతుంది. నేను కోరేది పాలకవర్గం మనుష్యులు మంత్రివర్గం ఒకసారి కళ్లుతెరిచి చూడాలని అంటున్నాను.

మీతగాదాలగురించి ఆలోచించుకోండి. ముఖ్యమంత్రిగారు ఒకటి చెప్పవలసి ఉంటుంది. ఆయన తప్పనిసరి పరిస్థితులవారి అనుకుంటే అలా మంత్రిగారికి వారు సిద్ధపడవచ్చును. అది త్యాగంకాదు. ఒకదానే వ్యవహారం ఇది కేవలం సిద్ధాంతాల ఆధారంగా జరుగుతున్న వ్యవహారంకాదు. [illegible] తర్వాత, [illegible] ఆదిసీలిని, ఆంధ్రమాతను నిలబెట్టాలి వారికి ఇందులో [illegible] [illegible] పోతే ప్రజలను [illegible] [illegible] లో [illegible] అవుతుంది. ప్రజలమాట [illegible] చేయకూడదు. [illegible] ప్రజలే [illegible] వారిని [illegible] కరిగినవారు [illegible], ఏ సిద్ధాంతంతో చెందినవారైనప్పటికీ, [illegible] వ్యవస్థ ఏర్పడడానికి పూనుకుంటారని ఆశిస్తున్నాను. లేకపోతే ఈ గొడవ ప్రస్తుతానికి సాగించడమా అనేప్రశ్న మీరు నిర్ణయించుకుంటుంది.

శ్రీ టి. ఎస్. మూర్తి (పటంగళ్లు) — అధ్యక్షా, ఈ మధ్య అంతరాత్మ యుగంలో కాలుపెట్టాము. అయితే ఈ [illegible] ఈ బడ్జెట్‌పై [illegible] లేదు. ఈ బడ్జెట్ రూపొందించినవారు అంతరాత్మ [illegible] ఈ మధ్య ఒక [illegible] చదివాను. శ్రీ పి. వి. గిరిగారు ప్రెసిడెంటుగా ఎన్నుకోవడం ఒక విధంగా దేశానికి లాభించింది, 20 సంవత్సరాల [illegible] పరిచిపోయిన అంతరాత్మను తిరిగి వెలికితీసి స్థాపన చేసుకుంటున్నారు. అదివారా దేశానికి లాభమే అని వక్తలు పేర్కొంటారు. ఏమైనాసరే, ఏ కారణంవల్లనైనా, అంతరాత్మ ఒకటి వుందని జ్ఞాపకంవస్తే ఈ నాడు కాకపోతే రేపైనా దేశానికి మేలు జరుగుతుందనే ఆశ మనకు కలుగవచ్చును. బడ్జెటు మనమందు ప్రవేశపెట్టారు ఏదో డాక్టరవృత్తి చేసుకుని బ్రతికే నాబోటివాడికి అసలు బాగుపాలు వృద్ధిపాలు అంబులు ఆఫ్ ఫిగర్స్‌తో ఇచ్చి బ్రహ్మాండంగా చేసారు. నిజమే. పైనుంచి క్రిందివరకు ఎ నుంచి జెడ్ వరకు, అన్నిరకాలు, ఇది మూడవ బడ్జెటు మాట్లాడుతున్నాను. ఎంత ప్రయత్నించినా నాకు అర్థంకాదు. క్రిందటి సంవత్సరంకంటె ఈ సంవత్సరం ఎంతవరకు మెరుగుపడ్డాం అనేది సామాన్యుడికి కావలసింది. ఇక్కడ కాకుండా ఇన్‌కం ఎంతపెరిగింది, ఎన్నిఉద్యోగాలు పెరిగాయి, ఎన్ని హాస్పిటల్స్ పెరిగాయి—ఇటువంటివి కనబడవు.

శ్రీ జి. లచ్చన్న :— ఎన్నిరోగాలు పెరిగాయి—

శ్రీ టి. ఎస్. మూర్తి :— క్రిందటి సంవత్సరం మెడికల్ క్రింద 10 కోట్లు ఖర్చు ఐతే ఈ సంవత్సరం 26 కోట్లు పెట్టారు. దీనివి బట్టి పెరిగింది. పుస్తకాన్ని బట్టి అహా, ఎంతమంచిగా చేశారు అనవచ్చు. కాని నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్సు వల్లనే ఇది పెరిగింది. హాస్పటల్సు పెరిగికాదు. సైన్సుమీద హెల్త్ సెంటర్లు పెరిగికాదు, మందులు ఎక్కువగా ఇచ్చికాదు. అవన్నీ మామూలుగానే ఉన్నాయి. దీనివల్ల ప్రజలకు వచ్చిన లాభం ఏమిటి? హాళ్లకి హాళ్లు, సున్నపు సున్న. ఎవరో ఉపన్యాసంలో చెప్పారు పెరిపాలెమెన్సు బడ్జెటు అని. అట్లా ఐతే క్రితం సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఎంత మెరుగు పడడంలేదు తెలుస్తుంది. ఎవో గారంటీ మాదిరి అంటారు ఇస్తే మాకు తెలియదు. అంతరాత్మ యుగంలో కాలు పెట్టే ముందు ఎందుచేత పొగ్రెస్ లేదు దేశం మొత్తంపై కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్క

రాష్ట్రంలోను ఏదో విధంగా సంక్షోభం వచ్చింది, పశ్చిమ బెంగాలులోను, యు. పి. లోను, కేరళలోను ఒక్కొక్క రూపంలో వచ్చింది మనకు మరొక పద్ధతిలో వచ్చింది సంక్షోభం లేని రాష్ట్రం లేకుండా పోయింది. కారణం ప్రజలలో ఉన్న అసంతృప్తి. 1930లో కరాచీ కాంగ్రెసులో ప్రారంభించి మొన్న బెంగుళూరు సెషను వరకు సిద్ధాంతాలు వల్లించడం తప్ప ఇంతవరకు చేసినది ఎక్కడా కనపడదు. అది వారే ఈమధ్య ఒప్పుకున్నారు అని ప్రధానమంత్రి నోటంట వస్తున్నది : వింటున్నాం. సంతోషం. మేము చేసినది తప్పు అని వారు ఒప్పుకోవడం మంచిదే. కాని దాని వల్ల వచ్చింది ఏమీలేదు. సరిదిద్దడానికి ప్రయత్నాలు చేయాలి ఈ మధ్య ఒక పుస్తకం చదివాను. రివల్యూషన్ ఇన్ ది రివల్యూషన్ అని రెగిస్ డిబ్రే అనే ఆయన వ్రాశారు ఆర్గనైజేషనుని ప్రారంభించడం మిలిటెంట్ ఆశయాలతో ప్రారంభించి ఆర్గనైజేషన్‌కి యింపార్టెన్స్ యిచ్చి ఆశయాలకు అంతకంతకు తగ్గించి అనేకమైన మెంబర్సు రావడంతోటి సెనుక రజాకార్లు, జస్టిస్ పార్టీ, పెద్ద పెద్ద భూస్వాములు అందరిని దానిలో చర్చడం యూనిటీ డిసిప్లిన్ అనే పేరుతో ఆర్గనైజేషన్‌కి యింపార్టెన్స్ యివ్వడం అసలు మిలిటెంట్ సెక్షన్స్‌కి ఎలక్షన్స్‌లో రావడం అనే బాధపెట్టి ఆర్గనైజేషన్ స్థంభించిపోవడం, ఇది దేశాలలో జరుగుతున్నది. దీనికి రివల్యూషను రావాలంటే మిలిటెంట్ కేడర్ కావాలని ఒక సిద్ధాంతాన్ని ఆ పుస్తకంలో చెప్పారు. అది చదివితే చాలా ఉచితం అనిపించింది. లోపల కుళ్లి పోతోంది. పైకి మాత్రం ఆకారం నిలబెట్టాలని ప్రయత్నిస్తూంటారు. The appearance must be intact whatever happens inside and whatever the number of cracks that may occur inside. ఇటువంటి లక్షణాలు కాంగ్రెసు సంస్థలో ప్రవేశించాయి. 20 సంవత్సరాలలో అంతరాలు పెరిగాయి. లేనివారికి అసలు లేకుండా పోతున్నది. ఇప్పుడు చెప్పారు. 30 సంవత్సరాలు హుజూరునగర్‌లో లక్ష రూపాయలు పంట భూస్వాములు కోసుకునిపోతుంటే ప్రభుత్వం ఏమీ చేయలేదు. పంట నాశనం అయిపోతున్నది. ఈ రోజు ప్రొటెస్ట్ చేస్తూంటారు. ఏమి లాభం ? They go on dangling the carrot before the horse. Of what use is that? Ultimately the horse might bite the hand which is dangling the carrot. ఆ పరిస్థితికి యిప్పుడు వచ్చాము. పరిస్థితులు రాకుండా ఉండాలంటే ప్రభుత్వంలో ఉన్న వ్యవస్థలో మార్పులు జరగాలి. అసెంప్లాయిమెంటు తగ్గాలి. అంతరాలు తగ్గాలి. ఇందిరాగాంధీగారు ప్రకటన చేశారు. సంతోషం. నేను వ్యక్తులను గురించి చెప్పడం లేదు. ఆ సిద్ధాంతాన్ని ఎంత తొందరగా పూర్తిగా 15 పేజీలు దీప్‌గా పాతిపెడితేనే గాని దేశం ముందుకు రాదని మనవిచేస్తున్నాను. సిద్ధాంతాలు మార్చకుండా ఈ ప్రకారం చేస్తాం అనండి. ఇష్టం ఉంటే ఎన్నుకుంటారు, లేకపోతే లేదు. ఇక ముందయినా చెప్పిన మాటలకు కిట్టుబడి కాంప్రమైజ్ ఆశ వదులుకోవాలని ఇందిరాగాంధీగారు చెప్పిన ప్రవచనాన్ని తప్పకుండా ఆహ్వానిస్తున్నాము. సిద్ధాంతాలను చెబుతూ అమలులో పెట్టకపోవడం విచారకరం. నాలుగవ ప్లానులోనైనా పూర్తి చేసే పరిస్థితి ఉంటే అసంతృప్తి కొంత తగ్గుతుంది. వెంటనే మ్యాజిక్‌వలె జరుగుతుందని నేను అనడం లేదు. ఆ పద్ధతిలో నడుస్తుందనే నమ్మకం ప్రజలలో కలగాలి. కలిగితే అసంతృప్తి తగ్గుతుంది కాని చెప్పడమే కాని చేయడం లేకపోతే

ఆసంతృప్తి తొలగడం కష్టం. ఇందిరాగాంధీగారికి ఈ మధ్య వచ్చిన పాప్యులారిటీ చూసి ఒట్లకోసం ఇందిరాగాంధీకి జై అనే పరిస్థితి ఏర్పడుతుంది. ఆ విధముగా పాత పద్ధతికి తీసుకువచ్చే పరిస్థితి ఏర్పడింది. దానిని అరికట్టాలి. సిద్ధాంత రీత్యా సమ్మేళనము చేసి వ్యక్తులను చెడగొట్టాలి. ఇందిరాగాంధీగారి పెసకాలు తిరగబడిపోతే ఎలక్షన్లలో టెక్కెట్టు రావనే భయంతో చేస్తారు. ఆ విధముగా యిప్పుడున్న పరిస్థితులు పునరావృతం అవుతాయి. ఆ విషయంలో జాగ్రత్తగా ఉండవలసినదని కోరుతున్నాను ప్రజలనుంచి దూరం అవుతున్నారు. దూరం అయిపోయారనడానికి సందేహం లేదు. ఒక ఎపోక్రిఫల్ స్టోరీ చెబుతాను. ఒక తాలూకాలో ఒక పెందరు తండ్రితో మంత్రిగారు వస్తారు. ఎలక్ట్రిసిటీ యిస్తారు అని చెబితే ఆ మంత్రిగారు వచ్చే సరికి మనుష్యులు లేరు. ప్రజలలో సంబంధం లేకపోయింది. మంత్రిగారు వెళ్ళిన తరువాత తండ్రిని, "నాయనా, ప్రజలు రాలేదేం" అని అడుగగా నేను చెప్పాను. కొడుకా, మూడు లారీలు నిండుగా ప్రజలు నేను ఆ మాట చెప్పను కాని... కొడుకులు మీరే పూర్తి చేసుకోండి ఎవరూ రాలేదు. నేను ఏమి చేసేది అన్నాడట. ప్రక్కన ఉన్న ఒక పెద్దమనిషి. దొంగలు మీటింగు పెడితే ప్రజలు ఎవరు వస్తారని అన్నాడట. ఈ దొంగలు అనేటటువంటివారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నారు. కాని ప్రజలు అనేటటువంటివారు లేరు అని సిద్ధాంతాన్ని ప్రజలు అవగాహన చేసుకున్నారు. మంత్రిగారు వస్తున్నారు. మీ గ్రామానికి ఎలక్ట్రిసిటీ వస్తుందంటే పోపయ్యా ప్రత్యేకవాళ్ళకోసం పర్మిట్లు సంపాదించుకోవడం కోసం యిలాంటి చేస్తున్నారు దొంగలు మనకోసం ఎందుకు వస్తారు అనే యింప్రెషన్ ప్రజలలో ఉన్నదానిని తీసివేయకపోతే ప్రజలు చెప్పేవి ఉష్ణప్రియాలు తప్ప అందులో జరిగేది ఏమీ లేదు. ప్లానింగు అనేటటువంటిది నాలుగవ ప్లానుగురించి రెండు మూడు సంవత్సరాలనుంచి వింటున్నాం. దానిగురించి విశాలాంధ్ర పేపరులో గుణపూడి జంగాల కథ అని వ్రాశారు. గుణపూడి జంగాలు రోజూ పొద్దున్న లేచి బ్రహ్మాండమైన తీర్మానాలుచేసి పనిని తోసివేసి వారు పోతారు. మళ్ళా అదే రిపీట్ చేస్తారు. అదే విధముగా తీర్మానాలు చేయడం తప్ప దానిని ఆచరణలో పెట్టేది ఏమీ లేదు. రెండు సంవత్సరాలనుంచి ప్లానింగు చూస్తే ప్రభుత్వం దేనికి ఎంత ఖర్చు పెడతారో చెప్పకపోతే ఏమి ప్లాను అనుకోవాలి? తొందరగా తయారు చేసి ప్రజలకు అప్పచెప్పినట్లే ప్లానింగులోకూడా అంతరాత్మను ఉపయోగించి ప్రజలు ఉన్నారనేటటువంటిది గ్రహించకపోతే ప్లానింగ్ శ్రద్ధ పైయిల్యూర్ అవుతుంది. ఎంత తొందరగా తీసుకువచ్చి అమలు జరపడానికి ప్రయత్నం చేసినట్లయితే అంత తొందరగా ప్రభుత్వం ప్రజలకు మేలు చేకూర్చినది అవుతుంది. నీవ సైనామ్ కమిషన్ రిపోర్టు వచ్చింది. దీంలో కొంత లాభం ఉందని వావిలాల గోపాల కృష్ణయ్యగారన్నారు. చాలా సంతోషం. క్రొత్త రిసోర్సెస్ తీసుకుని రావడంలో కొన్ని పరిమితులు చేశారు. ప్రొహిబిషనును రద్దు చేయాలని అనేకపార్టీలు మొత్తుకున్నాము. గాంధీగారి అభిమానులు బట్టలు ధరించినందువల్ల అయినప్పటికీ ప్రేమ మిగిలిన వాటిలో ఏనాడో పోయినప్పటికీ అభిమానులు బట్టలు ధరించడంవల్ల వారి పెంపనరీ తరువాత శుభముహూర్తం చూసి అవార్డు చేస్తారనుకుంటాము. దానిని ఎంత తొందరలో రద్దు చేస్తే దేశానికి అంత లాభం ఉంటుందని మనవి చేస్తున్నాను అగ్రికల్చర్

యిన్కం టాక్సుగురించి అనేకరోజులనుంచి అసెంబ్లీలో మొత్తుకోవడం జరుగుచున్నది. ఏవో సాకులు చెప్పడం తప్ప ఏమీ జరగడం లేదు. ఒక పేపరు కటింగ్ నా దగ్గర ఉంది. ఇంకా చదవడానికి టైము యివ్వరనుకుంటాను. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ పదవి నిర్వహించిన శ్రీ దహేజా అనే ఆయన ఒక అంశం చెప్పారు. మూడువేల రూపాయం ఆదాయం ఏడాదికివచ్చేటటువంటి జనం ఎవరైతే ఉన్నారో ఆ క్రింద ఉన్న పరపతి 90% గా ఉన్నవారు 75% టాక్సు పే చేస్తున్నారు. అనగా అయిదారు ఎకరాలలోపు ఉన్నవారి దగ్గర వసూలు చేస్తున్నారుగాని పైవారు టాక్సెస్ ఏస్కేప్ అవుతున్నాదనే అర్థం స్ఫురిస్తున్నది. ఇక యిన్కం టాక్సు వేయడానికి ఎందుకు సందేహిస్తున్నారు? ఎవరివద్దనుంచి రాబట్టాలో వారివద్దనుంచి రాబట్టి మంచి కార్యక్రమాలకు ఉపయోగించాలి. అగ్రికల్చరు యిన్కం టాక్సు విషయంలో 5వ ఫైనాన్సు కమిషను చెప్పిన విషయాలు తెలిసిన తరువాత అయినప్పటికి దీనిని అమలులో పెట్టడానికి ప్రయత్నిస్తారా అని మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. అగ్రికల్చరు యిన్కం టాక్సుగురించి వారు తప్పకుండా అమలులో పెట్టించమనికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఆస్తులు ఒకరికి బాగా ఎక్కువగాను ఒకరికి బాగా తక్కువగాను ఉన్నాయి. ధరలు ఎందు కోసం పెరుగుతున్నవి? రోజు రోజుకు విషస్ సర్కిల్ అయిపోయింది. డబ్బు ఉన్నవారు ఎక్కువ డబ్బు సంపాదించి ఎలా ఖర్చు పెట్టాలో తెలియక అనేక విధాల బాజారుకుపోయి లక్సరీ ఆర్టికల్సు కారులు రేడియోలు కొనడానికి ఉపయోగిస్తే యినేప్లేన్సు పెరిగినకొలదీ ధరలు ఆకాశాన్నంటుతూ ఉంటవి. జీతాలు పెంచమని ఉద్యోగులు అడగడం మళ్లీ ధరలు పెరగడం ఈ విధముగావిషవలయంగా తయారయింది. దానికి ఉన్న డిఫెక్ట్ ఎక్కడ ఉంది? ప్రొడక్షను, డిస్ట్రిబ్యూషను గవర్నమెంటు చేతిలో పెట్టుకోక పూర్తిగా మోనోపలిస్టుల చేతిలో వదిలేసినందువల్ల వారి యిష్టం వచ్చినట్లు ఆర్థిక విధానాన్ని వారు డబ్బు సంపాదించుకొనడానికి మలుపు త్రిప్పడానికి తగిన పరిస్థితులు ఉత్పన్నం చేయడంవల్ల దేశం లోపల ఈ పరిస్థితులన్ని కలిగిస్తాయి. బ్యాంకులు నేషనలైజ్ చేశామని ఎన్నోమార్లు చెబుతున్నారు. దానితోపాటు, ఇంపోర్టు, ఎక్స్‌పోర్టు మొదలైన మోనోపలీస్ అన్నీ గవర్నమెంటు తీసుకొని సరియైన ధరల విధానమును సృష్టించకపోతే ఎన్ని చేసినప్పటికి రానురాను దెబ్బతీస్తుందని మనవిచేస్తున్నాను. ఎన్ని మంచిపనులుచేసినా, అడ్మినిస్ట్రేషనులో స్పిరిట్ ఆఫ్ డెడికేషను రాకపోతే ఇవన్నీ వమ్ముఅవుతాయి వ్యక్తిగతముగా నేను ఎవరిని నిందించడములేదు. బూజుపట్టిన ఐ. సి. ఎస్. సిద్ధాంతాలను చేతపట్టుకొని అవేపద్ధతులను నడిపించడము. కాగితాలమీద కాగితాలు పెంచడమువల్ల ప్రయోజనము చేకూరదు. బంజరుభూముల సమస్యనే తీసుకొందాము. వెంటనే అమలుపెట్టడానికి వార్ ఫుటింగ్‌లో చేద్దామని లేదు. కరణముగారిదగ్గర ప్రారంభిస్తే మధ్యలో 100 మంది చేతులు దాటి సెక్రటరీ లెవెల్ వరకు వచ్చి అన్నీ జరిగేటప్పటికి 2 సంవత్సరాలు వడుతున్నది. అందువల్ల అడ్మినిస్ట్రేషన్‌ను ఏవిధంగా బాగుచేయాలనేది అర్థము చేసుకొనకపోతే, హృదయపరివర్తన రాకపోతే ఎన్నిప్లానులువేసినా వృధాఅవుతాయని

మనవిచేస్తూ ఈ అవకాశము నాకు ఇచ్చినందుకు [illegible] తీసుకొంటున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు (సంగారెడ్డి) : [illegible] దించిన బడ్జెటును సమర్థిస్తున్నాను. అయితే [illegible] మా ఏరియాలో పున్న గుంటూర్ [illegible] 10 [illegible] కేటాయించారు కాని ఇది ఏమాత్రమువాటము. [illegible] ఈ పని పూర్తి చేయించవలసినదిగా కోరుచున్నాను. [illegible] స్కీము. దీనికింద రెవలుపు అనుకుము [illegible]. [illegible] తీసుకొని ఈ స్కీమును పూర్తిచేయాలని కోరుచున్నాను. [illegible] వీకర్ సెక్షన్సు గురించిగాను, చేనేత [illegible] విచారకరము. చేనేతపరిశ్రమకు [illegible] కాలిగాని సరియైన ధరలకు వారికి [illegible] మిల్సుతో తట్టుకొనడము చాల కష్టముగా [illegible] హైడ్రో సర్వేట్ ఆఫ్ సోడా [illegible] 10 10 పైసలు పుంటే మార్కెటులో [illegible] పబ్లిక్ సెక్టార్‌లో [illegible] దానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. [illegible] అవసరము. [illegible] అవసరాలకు సరిపోవడములేదు. [illegible] ఇబ్బందులు వస్తాయి. 28 రూపాయలు [illegible] ఈ సమస్యనుగురించి ఆలోచించి [illegible] చేనేతపరిశ్రమ రెండువర్గాలలో వున్నది. Those within the Co-operative fold and those outside the Co-operative fold. [illegible] కొంతసహాయము అందుచున్నది. [illegible] సహాయము చేయడములేదు. వారిని మార్కెట్ [illegible] చేనేత పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేకమైన [illegible] అవసరము వుంటుంది అని మనవిచేస్తున్నాను. [illegible] గాని ఇస్తే బాగుంటుంది. చేనేత పరిశ్రమలో [illegible] చర్చలలో వచ్చినది. [illegible] కేటాయింపుగురించి అనేకసార్లు వచ్చినది. [illegible] లేదు ప్రభుత్వము తగినశ్రద్ధ తీసుకోవాలి. [illegible] మాట చెప్పాలి. రూరల్ ఏరియాస్‌లో [illegible] విస్తున్నవి. దురదృష్టకరమైన విషయము [illegible] అప్పుడప్పుడు వింటున్నవి హ్యాండిక్రాఫ్ట్సు [illegible] యాక్షను తీసుకొని ఈ మచ్చను తుడిచివేయాలని మనవిచేస్తున్నాను. [illegible] హరిజన, గిరిజన సంక్షేమానికి కేటాయించినట్లు [illegible] చెప్పారు. అయితే ఒక చిన్న తేడావుంటుంది. [illegible] 78 లక్షలు ప్రావిజను తగ్గించి మరొక 22 లక్షలు [illegible] కోటిరూపాయలుగా

చూపించారు. హరిజన, గిరిజనసంక్షేమానికి సరియైనకేటాయింపులు చేయవలసివుంటుంది. కాని ఏదో అంకెల గారడీగా చూపిస్తే ప్రయోజనము వుండదు అన్‌ఎంప్లాయిమెంటు చూస్తే విపరీతము వేస్తోంది. ఎవరుపెచ్చినా మావద్దకు ఉద్యోగాలకోసము వస్తూ వుంటారు. దానిగురించి పబ్లిక్ సెక్టార్ ఎక్స్పాండ్ చేయవలసి వుంటుంది. చాల అవకాశాలు కలుగచేయడానికి Public sector must be expanded. Besides public sector expansion to the small-scale schemes also must be undertaken to relieve rural unemployment and to enthuse the people to patricipate in the plan development. ఆంధ్ర ప్రాంతములో మే నెలలో సంభవించిన తుఫాను భీభత్సము అందరకు తెలిసినదే. గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలకు ఎక్కువ తాకిడి తగిలినది. పునరావాస కార్యక్రమాలు ప్రభుత్వం ఉదారముగా చేపట్టినందుకు మనసారా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. బంగాళా ఖాతములో సుడిగుండము ఏర్పడినప్పుడు సకాలములో ఫోర్‌కాస్టు చేయకపోవడము వల్ల నష్టము జరుగుతున్నది. ఈ సందర్భములో రైతులకు, జెస్తవారికి వెదర్ వార్నింగ్ ఇవ్వడమువల్ల కొంత ఉపయోగపడుతుంది. దానికి గాను విశాఖపట్టణంలో తుఫాను హెచ్చరిక చేసే రాడార్ యంత్రమును 1969-70 అభరులో నెలకొల్పు తారనే వార్త విన్నాము అది ఒక్కటి సరిపోదు. తీరములో మరికొన్ని కేంద్రాలను ఏర్పాటుచేసి తుఫాను హెచ్చరిక సకాలములో చేసేటట్లుగా చూడవలసివుంటుంది. డ్రెయినేజి పథకాలు వున్నవి. ఈ ముంపు నివారణకు శాశ్వత పథకాలను చేపట్టాలి. రైతులు దెబ్బ తినకుండా క్రాప్ ఇన్సూరెన్స్‌ను ప్రవేశపెడితే మంచిది. రీజినల్ ఇంబాలెన్సును తొలగించాలి. తెలంగాణా వెనుకబడ్డ ప్రాంతము అని అనుకొంటున్నాము Backwardness wherever it is must be liquidated, whether in Andhra or Rayalaseema or in Telangana. It must be liquidated once for all. Backwardness, wherever it exists, should be removed and for that integrated development must take place. బ్యాంకుల నేషనలైజేషను అనేది చాల హర్షించదగిన విషయము. అది చాల ప్రోగెసివ్ మెజరు. It is a progressive measure and it is in the right direction. Loan and credit facilities are to be properly oriented so that the artisans and the small farmers can have a fair deal. దానికి తోడు దొంగ డబ్బును బయటకు తీయడానికి తగు చర్యలు తీసుకోవాలి. It is well known fact that black money or the unaccounted money is in the tune of crores which is in circulation and is damaging the national economy besides corrupting public morals. This has to be put an end to and strict and appropriate measures must be taken to correct this. ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. వెంకటరావు :— అధ్యక్షా, యీ బడ్జటు చాల నిస్సారంగా ఉంది. క్లుప్తంగా చెప్పాలంటే ఇట్ ఈజ్ నతింగ్ బట్ జగ్లరీ ఆఫ్ ఫిగర్స్. మూడవ బడ్జటు లోగడ బడ్జటుకంటె బాగుంటుందని ఆర్థికమంత్రిగారు మారారని ఎక్స్‌పక్టు చేశాం. కాని దిగజారిపోయింది. యీ బడ్జటులో రయితాంగంపట్లగాని వీకర్ సెక్షన్ ఆఫ్ ది సొసైటీ హరిజనులు, కూలీల గురించిగాని ప్రస్థావన లేదు. జనాభా పెరుగుదల ఉన్నప్పుడు ఆహారోత్పత్తి కూడ పెరగాలి. ఈ రెండు సెక్షనులలో ఇన్‌సెంటివ్

కలుగచేస్తేనే ఆహారోత్పత్తి పెంచగలము. మే నెల 16 న ఆంధ్రప్రాంతంలో నాలుగయిదు జిల్లాలు బాగా దెబ్బతిన్నాయి. అప్పుడు దాదాపు పైరువేసి పంట సిద్ధం చేసి కోతలు అయి భూమి మీద పంటలు పండి ఉన్నప్పుడు వరదలు వచ్చినాయి. చాలమంది మంత్రులు ముఖ్యమంత్రిగారు తిమ్మారెడ్డి గారు వి. బి. రాజుగారు అందరూ వచ్చి పర్యటన చేశారు. వీరేమో మాకు ఒకగ్యారంటీ ఇస్తున్నాం. కాని ఆ రైతులందరకూ ఆ సీటిలో ఉన్న పంట ఫుడ్ కార్పొరేషనుచేత కొనిపిస్తామని అస్యూరెన్సు ఇచ్చారు. కాని ఫుడ్ కార్పొరేషను జనరల్ మేనేజరు సత్యానుగారు అది లేదు ఇది లేదు అని కొనకుండా రిజక్టు చేశారు. అప్పుడు వీరు కొనమని అంటే ఆ పంట ఆ చేలలోనే వదిలేశేవారు. ఎంతో ఖర్చు చేసుకుని మార్కెటు చేసుకోలేని స్థితిలో రయితాంగం ఉన్నారు. అలా ఉండగా రయితుల పొలాలలో వరదలవలన పిడింగు గ్రోత్ అయింది. అది సాగుచేసి ట్రాన్స్‌ప్లాంటు చేసి ఎదానికి నాలుగువందల రూపాయలయింది. అప్పుడు లోన్సుకూడ ఇస్తామన్నారు. కాని యీ లోన్సు విషయం చూస్తే తెనాలి తాలూకాకు 8 లక్షలకంటె లోన్సు ఇవ్వలేదు. చిన్న చెంచెకరాల రైతుకు రెండువందల రూపాయలిస్తారు. ఆ రెండు వందల రూపాయలకు తాలూకా ఆఫీసు చుట్టూ నాలుగయిదు రోజులు తిరగాలి. రెవిన్యు ఇన్‌స్పెక్టర్లకు కనీనాలకు లంచాలు పెట్టే దౌర్భాగ్య స్థితిలో ఉంది. కాబట్టి త్వరగా లోన్ ఇప్పించాలి. యీ లోన్సుకు రయితులు ఇక్కడకు రాకుండా యీ తహసీలుదారుకు అదనంగా పిబ్బంది వేసి యీ రైతాంగానికి లోన్సు గ్రామంలో అందిస్తే బాగుంటుంది. పంచాయితీ సమితులక్రింద ఉన్న జీప్స్ విత్‌డ్రా చేసి అదనంగా తాలూకాలలో సిబ్బందివేసి రయితాంగానికి లోన్సు అందచేస్తే బాగుంటుంది. తరువాత డ్రయినేజి విషయం: 1964లో వర్షాలు రావడంవలన పంటలు దెబ్బతినడం జరిగింది. అప్పుడే ఓర్కా కమిటీ వచ్చి రిపోర్టు ఇచ్చారు. ముఖ్యమయిన డ్రయిన్స్ అన్నీ డెకప్ చేసి రిపేరు చేయాలన్నారు. కాని పని జరగలేదు. తరువాత మే నెలలో పెద్ద ఎత్తున తుఫాను వచ్చి పంటలు నష్టపడినవి. కాని ఇంతవరకు డ్రయినేజి పని చేపట్టలేదు. దానికి డ్రిడ్జర్స్ కావాలి. కాబట్టి త్వరగా డ్రయినేజి పని మీద కమిటీ సూచించిన డ్రయిన్స్ కాకుండా మిగిలినవికూడ వెంటనే రిపేరు చేయాలి. తరువాత సెంట్రల్ గవర్నమెంటువారు మన ముఖ్యమంత్రి గారిని నియ్యం పంపమంటే ఏవో వాగ్దానాలు చేస్తారు. సెంట్రల్ గవర్నమెంటు అసిస్టెన్స్ మనకు చాలా తక్కువగా ఉంది. మనమీద సీత కన్నువేసి నిర్దాక్షిణ్యంగా ఉండే వైఖరి చూస్తే విరసన తెలియచేయాలి. ఎందుకంటె యీ మధ్యన సైక్లోన్ రిలీఫ్‌కు 18న్నర కోట్లు ఇచ్చారంటే అంతా వడ్డీకిచ్చారు. సెంట్రల్ గవర్నమెంటు ప్రాఫిట్ మోటివ్‌తో నడుస్తోందని మనవిచేస్తున్నాను. కారణం ఏమంటే అర్ధశాతం వడ్డీకి తెచ్చుకొని మనకి నాగార్జునసాగరుకు నాలుగున్నర శాతం వడ్డీకి ఇస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటు మనకి రావలసినవికూడా రాకుండా చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు వారిమీద వత్తిడి తీసుకొచ్చి మనకు రావలసిన అలాట్‌మెంట్స్ తెచ్చుకోవాలని అంటున్నాను. తరువాత వ్యవసాయ కూలీల పరిస్థితి నానాటికి దిగజారిపోతోంది. మెరుగుపడలేదు. వారికి బంజరు భూములు పంపకం చేయాలి. అనేక లక్షల ఎకరాల బంజరు భూములు సాగుకు లాయికీ అయినవి ఉన్నాయి. ఇంతకుముందే కాల్ఎటెన్షన్ మోషనుపై కూడ మాట్లాడారు.

చేస్తాం అదనపు సిబ్బంది వేస్తాం అన్నారు కాని ఇంతవరకు ఏమి లేదు. కాకపోగా వారు కష్టపడి శ్రమించి రిక్లయిమ్ చేసిన భూమిని రాజకీయ బాధితులని పేరుతో ఆక్రమించుకొనడం వారు కోర్టుకు పోవడం జరుగుతోంది ఇళ్ళ స్థలాలిస్తామంటున్నారు. వారికి హౌసుస్ సైట్స్ ఎసైన్‌మెంటు జరగలేదు. ఆ ఎసైన్‌మెంట్స్ జరగాలి, తరువాత ఫయిర్ ప్రయిస్ షాప్స్ ఓపెన్ చేసి బియ్యం సబ్‌సిడైజ్‌డు రేట్సుకు అందించాలి. ఎలక్ట్రిసిటి గురించి రయితాంగానికి చాల గొడ్డలిపెట్టుగా ఉంది. ఏస్యువల్ మినిమం గారంటి 25 రూపాయలనుంచి 50 రూపాయలు చేశారు యూనిటుకు 8 పైసలు నుంచి 12 పైసలు చేశారు. మద్రాసుగాని మైసూరుగాని చూస్తే కన్‌సంప్షన్ యూనిట్ రేట్స్ చాల తక్కువ. మనకు బిల్స్ సక్రమంగా రావు బిల్స్ రాక చాల అవస్థ పడుతున్నారు. బిల్ కలక్టరును అడిగితే వర్క్ లోడ్ 500 కంటె ఎక్కువ సెర్వ్ చేయలేము అంటారు. బిల్స్ సెర్వ్ చేయరు. డిఫాల్టరు లిస్టులో పెట్టి డిస్కనక్టు చేస్తున్నారు. కన్‌సుమర్స్ చాల అవస్థ పడుతున్నారు. ఫ్రిక్వెంటు ఫయిల్యూర్స్ జరిగినప్పుడు ఎలక్ట్రిసిటి సబ్‌స్టేషనులో ఎ. ఇ. కిగాని ఒక వెహికల్ ఉంటే బాగుంటుంది. పంచాయితీ సమితులకిచ్చే జీప్స్ విత్‌డ్రా చేసి యీ ఎలక్ట్రిసిటీ బోర్డువారికి, బంజరు భూములు పంచడానికి తహశీలు దారులకు ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తరువాత యీ పంచాయితీ సమితులు పని చేసే తీరుని గురించి చెప్పవలసిన పనిలేదు. టీచర్సు టాన్సుఫర్సు విషయంలో నిన్నకూడ పలువురు సభ్యులు వ్యక్తపరచారు. భార్యభర్త ఒకచోట ఉంటే వారిని సమితి ప్రశిడెంటులు వేరుచేస్తున్నారు. వారికి ఆ పుసురు మాత్రం ఏనాడో తగులుతుందని మనవిచేస్తున్నాను. ఎందుకంటె టాన్సుఫర్సు చేయడం మళ్ళీ 200 రూపాయలు తీసుకుని వస్తే మళ్ళీ వేయడం యీ ధోరణిలో ఉంది. ఇక జీపులకు లాగ్ బుక్సు ఉండవు. ఎన్ని మయిళ్ళు తిరిగిందో తెలియదు. ఆ సర్పంచి కూతురు పెళ్ళయితే వంకాయలు మోసుకు రావడానికి జీప్స్ పోతున్నాయి. యీ ధోరణిలో జరుగుతున్నాయి. ఇక subsidised rates కు pesticides ఇచ్చే విషయంలో, ఈ pests వచ్చినప్పుడు, దాని progress ను చూసో, farm ను చూసో, బీద రైతును చూసో ఇవ్వడం లేదు. వాళ్ళు ఎంత సేపటికి, వాళ్ళ మనిషి అనుకొనేటప్పటికి, ఈ subsidised rates కు వచ్చిన pesticides అన్నీ వాళ్ళకు ఇస్తున్నారు. కాని నిజంగా అందవలసినటువంటి బీద రైతాంగానికి అందడం లేదు. పంచాయితీ సమితులు ఈ రీతిగా నడుస్తున్నాయి. కాబట్టి పంచాయితీ సమితులను కూడా రద్దు చేయాలని కోరుతున్నాను. ఇంకా చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చు. ఏ చిన్న విషయం అడిగినా, pausity of funds, ధనాభావంవలన ఏమీ చేయలేకపోయే పరిస్థితులలో ఉన్నామని చెప్పుతున్నారు. దానికి చెప్పుతున్నాను, బోలెడన్ని resources pluck out all the loophoes. Electricity అందులో బోలెడంత pilferage జరుగుతున్నది. పెద్ద పెద్ద వారే pilferage చేస్తున్నారు. అవన్నీ pluck out చేస్తే, బోలెడంత ఆదాయము సమకూరుతుంది. అలాగే autonomous bodies ఉన్నాయి. 14, 15 అవన్నీ రద్దు చేయండి. అంతేకాదు ఈ సమితులు రద్దు చేయవచ్చు. R T. C. లు వేలము వేయవచ్చు. అంతే కాకుండా, prohibition crap చేయవచ్చు. దీన్ని గురించి చాలాకాలంగా చెప్పుతున్నారు. వాళ్ళుకూడా

ఒప్పుకొన్నారు. కాబట్టి ఈ విధంగా డబ్బులు చేకూర్చుకొని ఈ వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు. శ్రీకాకుళం జిల్లా గురించి, వంశధార ప్రాజెక్టు విషయమై ఎప్పుడు చెప్పుతూనే ఉన్నారు. మన అచ్చన్నగారు కూడా అడిగారు. ఇదిగో చేయబోతున్నాము, చేయగోతున్నాము అని చెప్పడం తప్ప మరేమీ చేయడం లేదు. అట్లా చెప్పినందువలన లాభము లేదు, చేసి చూపించాలి. కాని, దాన్ని గురించి ఏమీ జరగడం లేదు. ప్రభుత్వం తీసుకొనినటువంటి వైఖరి ఏమీ బాగా లేదని నేను చెప్పుతున్నాను. కాబట్టి ప్రభుత్వ దృష్టికి మేము ఈ సూచనలు తెస్తున్నాము. మేము ఎన్ని సూచనలు చేసినా, అవన్నీ purely academic interest లాగా తయారైనాయి. ఆ సూచనలను గౌరవించి వాటిని కాస్తా అమలు జరపడానికి ప్రయత్నం చేస్తానని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి గోవిందదాస్ (ఆలూరు) :—అధ్యక్షా, మహాశయా, ప్రస్తుతం ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెటును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. అయితే మా కర్నూలు జిల్లాలోని ఆలూరు గ్రామం గురించి ఈ సభతో ఉన్నటువంటి ప్రతి మెంబరుకు తెలుసును అక్కడ త్రాగడానికి మంచి నీళ్లులేవని అందరికీ తెలుసును. లారీలలో నీళ్లు సప్లయి చేస్తున్నారు. ఇప్పుడు Central Government ఏదో 65 లక్షలో, 75 లక్షలో కేటాయించారని అన్నారు. కాని ఇంతవరకు అక్కడ ఏలాంటి పని కనపడడం లేదు. మన ప్రభుత్వము బాధ్యత లేకుండా, ఈ విధంగా లారీలతో నీళ్లతోడి ఆ ప్రజలకు ఏ విధంగా సౌకర్యము కలుగజేస్తారో మనకు అర్థం కాకుండా ఉన్నది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వము sanction చేసినటువంటి ఆ డబ్బును మన రాష్ట్ర ప్రభుత్వము తమ చేతికి తీసుకొని పనులు ప్రారంభించి ఇప్పుడు కాకపోయినా ఇంకొక సంవత్సరానికైనా అది పూర్తి అవుతుందనే దానికి ఆస్కారం లేకుండా ఉన్నది. ఎన్నో అవస్థలు పడుతున్నటువంటి ప్రజలకు మేము ఏమి చెప్పాలో తెలియకుండా, ప్రజలతో మేము అనిపించుకొనే టటువంటి మాటలు ఈ పరిస్థితి అంతా అసహ్యంగా ఉంటున్నది. కనుక దయచేసి Central Government నుంచి వచ్చినటువంటి డబ్బును మన రాష్ట్ర ప్రభుత్వము ఈ అభివృద్ధి పనులకు వినియోగించుకొనేందుకుగాను ఈ పనులను వెంటనే ప్రారంభించవలెనని కోరుతున్నాను. మా ఆలూరు తాలూకాకు ప్రతి సంవత్సరానికి రెండు సంవత్సరాలకు కరువు తప్పని సరిగా వచ్చేది అందరికీ తెలుసు. ఎన్నో సంవత్సరములనుంచి ఈ కరువు వస్తూనే ఉన్నది. అందరూ చూస్తూనే ఉన్నారు. ఈ రాయలసీమ కరువు నివారణకొరకే హోస్పేటు దగ్గర Dam కట్టించినారు గాని ఆ నీరు ఇంకెక్కడో పోతుందిగానీ మాకు మాత్రం సున్న. ఈ పరిస్థితులలో, లోపలికి త్రవ్వి నీరు తీసుకొందామంటే, మా ప్రాంతములో ఉప్పు నీళ్లు. పశువులుకూడా త్రాగడానికి సాధ్యం కాదు. ఇక మనుష్యులు అసలే త్రాగలేరు. అటువంటి నీటినుంచి వ్యవసాయం చేసుకొనేదానికి ఎప్పటికీ సాధ్యం కాదు. కనుక ఈ విషయంలో ప్రభుత్వము తగినంత బాధ్యత వహించి ఎక్కడినుంచీ అయినా సరే, High Level Canal నుంచి అయినా సరే నీటి సౌకర్యము కలిగించనిదే, ఆ కరువు నివారణ అయ్యే అవకాశం లేదు. ఎప్పటికీ కరువు అట్లనే ఉంటుంది. అసలు మంచి

నీళ్లే లేకుండా పోయినప్పుడు. ఇక మా కరువు పోతుందనే ఆశ, నమ్మకము మాకు లేకుండా పోయింది రెండవది, త్రాగుడు నీళ్లు ఏదో తెచ్చిపెట్టాము High Lavel Canal నుంచి అంటె ఏదో 6 క్యూసెక్కులు నీళ్లువస్తాయి అంటె, అది 2, 3 గ్రామాలకు కూడా చాలవు. అటువంటి పరిస్థితిలో ఉన్నటువంటి మా తాలూకాకు ఏ విధమైన తలంపులేకుండా ఉంటె. దాని గతి ఇక ఎవరు విచారించేది? అందరు వచ్చారు చూచారు, ముఖ్యమంత్రిగారు కూడా వచ్చిచూచారు కాని అక్కడ ఉన్న పరిస్థితిని అభివృద్ధిచేస్తారా లేదా అని అనుకొనేదానికికూడా అవకాశంలేకుండా, ఆ తాలూకా అంత అవస్థపడుతూ ఉంటే ఈ ప్రభుత్వముగాని, కేంద్ర ప్రభుత్వముగాని దానిపైన చర్య తీసుకోకుండాపోతే, ఇక అక్కడి వాళ్లను మనుష్యులని తలుస్తున్నారో, లేక మృగాలని తలుస్తున్నారో అర్థం కాకడం లేదు, చాలా విచారకరమైన పరిస్థితి. ముఖ్యంగా forest భూములు ఉన్నాయి గాని, అవి ఎవరు చేసుకొంటున్నారో, ఎవరు అనుభవిస్తున్నారో మా ప్రాంతాలలో తెలియకుండా పోతున్నది. కారణం ఏమంటంటె, ఆ పొలాలు ఎవరో చేసుకొంటూ ఉంటె, ఆ పొలాలు ఎవరికో పట్టాలు ఇస్తూఉంటే, ఎవరో అనుభవిస్తున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం, ఎక్కువ దౌర్జన్యంలో, ఎక్కువ ప్రోద్బలం ఉన్నవారు అనుభవిస్తున్నారు బీదలకు ఎలాంటి సహాయము లేకుండా పోతున్నది. అందువల్ల, ముఖ్యంగా హరిజనులకు, వెనుకబడిన జాతులకు, దాంట్లో సహాయము కలుగజేసేటటువంటి పని ప్రభుత్వానికి చాలా ముఖ్యము. అటువంటి పరిస్థితి లేకుండా ఎవరికి బలము ఉంటె వారు అనుభవించుకొంటూపోతే ఇక బీదల గతి చూసేది ఎవరు, వారిని రక్షించేది ఎవరు ప్రభుత్వము చేయలేకపోతె దేవుడు వచ్చి చేసేవానికి ఆయన కనపడే మనిషి కాదు. ఆయన ఎక్కడ ఉంటాడో, ఎప్పుడు ఏ గతి పట్టిస్తాడో మనుష్యులకు అది తెలిసే పని కాదు. గడచిన సంవత్సరం రెవిన్యూ మినిస్టరుగారు ఈ భూముల విషయంలో చాలా శ్రద్ధ వహించి, forest భూముల నుంచి కొంత బీదలకు సహాయం చేశారు, వారికి పట్టాలు ఇచ్చారు. మేము చాలా సంతోషించినాము. అటువంటి పనులు ఏదైనా చేస్తే బీదలకు బ్రతికేదానికి, వారికి జీవనాధారము కలుగుతుంది. కాని బలవంతుల చేతులలో ఉండేటటువంటిది బీదల చేతులలోకి వచ్చేదానికి అవకాశం లేదు, వారు పోతెకూడా, వారిని తన్ని అక్కడనుంచి తరిమివేస్తారు. అవసరమైతే ఖూనీ కూడా చేస్తారు, అటువంటప్పుడు ప్రభుత్వము బీదలకు సహాయం చేయడానికి పూనుకోకపోతే, వాళ్లకు దిక్కు లేకుండా పోతుంది. ఇంకొక విషయం, హరిజనుల హాస్టల్సు విషయంలో చాలా విచిత్రమైన పరిస్థితి జరుగుతున్నది. ఇప్పుడు ప్రతి ఒక్కరికి, increments ఇవ్వడం ద్వారానో, ఎక్కువ జీతాలు పెంచడం ద్వారానో అనేక సహాయాలు జరుగుతున్నాయి. అయితే హరిజనుల హాస్టల్సు విషయంలో నెలకు 20 రూపాయలు ఇస్తే, దినానికి 60 పైసలు పడుతుంది. 60 పైసలకు ఒక పిల్లవాడికి రెండు పూటలు అన్నముపెట్టి సంరక్షించాలంటె, దానితో ఎంతవరకు తింటాడు, ఎంతవరకు దానితో విద్యాభివృద్ధి చేసుకొని మంచి పరిస్థితికి రాగలడు? ఆకలితో బాధపడుతున్నటువంటివాడికి చదువుకొనడానికి ఇష్టం వుండదు. అతడు చదువుకొనలేడు. రెండుపూటలకు కలిపి రూ. 30 లైనా సహాయంచేయకపోతే

ప్రయోజనంలేదు. ప్రభుత్వం హరిజనుల పరిస్థితి గమనించి వారిపిల్లలకు కనీసం రు. 30 లైనా నెలకు జీతం ఇచ్చేపద్ధతి ఏర్పాటుచేయాలని కోరుతున్నాను కొన్ని ప్రయివేటు హాస్టల్స్‌లో పిల్లలులేరని, ఊరికే హాస్టల్స్‌పెట్టి డబ్బుకాజేస్తున్నారని అంటున్నారు. అటువంటివి పరిశీలించి, ఆవిధంగా ఉన్నవి ఏవైనావుంటే తీసివేయవచ్చును. మంచిగా, సక్రమంగా నడుస్తున్న హాస్టల్స్‌కు సహాయం చేయాలి చెడుమార్గంలో పోయేవారిని తొలగించి మంచిగా మేనేజ్‌మెంటు చేసే హాస్టల్స్‌కు సహాయంచేస్తే బాగుంటుంది. అక్కడ కుక్‌కు జీతంలేదు. వార్డన్‌కు జీతంలేదు. చాకలివానికి జీతంలేదు. సెక్రటరీగా పనిచేసేవారికి ఆనరోరియమ్ లేదు. ఇదివరకు మద్రాసు గవర్నమెంటులో సరైన మేనేజిమెంటు చేసేవారికి నెలకు రూ. 300, 400 ఆనరోరియమ్ ఇచ్చింది. నేను 1937 లో ఎం.ఎల్.ఎ. గా ఉండి చూచాను. ఇదివరకు అప్పటి గవర్నమెంటువారు రు. 6 లు సబ్సిడీ రూపంగా ఇస్తే తృప్తికరంగా భోజనం చేసే కాలం అది. ఇపుడు రు. 20 ఇస్తే- ఆ హాస్టల్స్‌లో ఎంత అవస్థగా ఉన్నదో చెప్పటానికి వీలులేదు హాస్టల్స్‌యొక్క పరిస్థితి దాగుచేయాలంటే గవర్నమెంటు కనీసం రు. 30 అయినా చేయటం అవసరము. ట్రయిబల్స్‌కు ప్రత్యేకంగా హాస్టల్స్ ఏర్పాటుచేశారు. సంతోషమే. ట్రయిబల్స్ వారికి ఒకటవ తరగతినుండి పిల్లలు ఆ హాస్టల్స్‌లో చదువుకోవచ్చును. వారికి కొంత గ్రాంటు ఇస్తారు. హరిజన హాస్టల్స్‌లో 3వ తరగతి చదివితేగాని, వారికి హాస్టల్‌లో ప్రవేశంలేదు. ప్రభుత్వం హరిజనోద్ధరణ చేస్తామంటున్నారు. హరిజనోద్ధరణ కావాలంటే, అన్నివిధాల వారికి సహాయపడి వారి అభివృద్ధికి తగినటువంటి చర్యలు తీసుకొంటేగాని- లేకపోతే ప్రయోజనంలేదు. ఏమండి ఇంతతక్కువ ఇస్తే, మేము ఎట్లా పిల్లలను సంరంక్షించుకోవాలి- అని అంటే- మేము ఇచ్చేది సబ్సిడీ, నీఇష్టంవస్తే జరుపు, లేకపోతే వదులు- అంటున్నారు. మేము పదలటానికి ఎంతో మంది సిద్ధంగా ఉన్నాము. కాని, ఆ హాస్టల్ ప్రభుత్వం తీసుకొంటుందా అంటే తీసుకోటానికి సిద్ధంగాలేదు అంటారు. వారికి చేయటానికి సామర్థ్యంలేదు. చేసేవారికి తగు సహాయం చేయకపోతే ఇక హరిజనపిల్లలు ఫ్రాడైపోవలసినదేనా? మేము ఆజాతిలో పుట్టి ఇక్కడకు వచ్చి ఏదోమాట్లాడి పోవటమేనా? ప్రభుత్వం ఇతరత్రా ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుచేస్తుంది. వీరికి నెలకు రూ. 30 లు ఇవ్వటం పెద్ద కష్టంకాదు. దానివల్ల కోట్ల రూపాయలు ఖర్చుకాదు. హరిజనులకు కోట్ల రూపాయలు ఖర్చుచేస్తే యీ దుస్థితి ఉండదు. హరిజనులకు పరీక్షలలో నూటికి 40, 30 ఏస్తే ముందు త్రోసేదానికి ప్రయత్నంచేస్తూ ఉన్నారు. వారు బాగా చదువుకోవాలంటే,

వారికి తిండి సరిగాఉండాలి. హరిజనపిల్లలు చదువుకొని విద్యావంతులు కావాలంటే— తప్పనిసరిగా ప్రభుత్వం రూ. 30 లు ఇస్తేగాని వారు బాగుపడటానికి అవకాశంలేదు.

శ్రీ కె గోవిందరావు :—అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఇచ్చినటువంటి ప్రసంగంలో మొదటిపేరా చదివితే ఇక వేరే చెప్పవలసినదని అట్టిలేదని అనిపిస్తున్నది We have therefore to content ourselves with the budget merely with the revision of estimates in the light of preliminary accounts for 1968-69 and so on.

(Sri G. Venkata Reddy in the Chair)

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఆ పుడు ఉన్న పరిస్థితులలో చెప్పాము. తర్వాత ఫైనాన్స్ కమీషన్ రిపోర్ట్ వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొని చెప్పండి—

శ్రీ కె. గోవిందరావు :—ఒక రకంగా ప్రతి సంవత్సరం మనం చేసేటటువంటి బడ్జెటింగ్ ఎక్సర్‌సైజ్ మళ్ళీ చేస్తున్నామా అనిపిస్తున్నది. 5 వ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, మనం జాగ్రత్తగా వెనక్కుపోయి ఆలోచించినపుడు మనయొక్క ఆలోచనా విధానంలో, ప్లాను విషయంలో మనయొక్క ఎప్రోచ్‌లో ప్రభుత్వ యంత్రాంగం నడిపిస్తున్న తీరులో తగినంత మార్పు రాలేదని అనిపిస్తున్నది. శ్రీమతి ఇందిరాగాంధిగారు ఆగస్టు 15 న మాట్లాడుతూ మనదేశంలో మన రాజకీయ వాతావరణంలో కొత్త గాలి వీస్తున్నదని సెలవిచ్చారు. నిజమే. ప్రజలకు సంబంధించినంతవరకు బెంగుళూరు కాంగ్రెస్ సెషన్ దగ్గరనుండి ఇటీవల వరకు జరిగిన ఘటనలు ప్రజానీకంలో ఆసక్తిని రేకెత్తించిన మాట వాస్తవమే. ప్రజలు బ్యాంక్ నేషనలైజేషన్‌ను ఒక సరైన మొదటి మెట్టుగా చూస్తున్నారు. దానివల్ల ప్రజానీకానికి చాలా ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నారు. ఇంకా ఇట్లాంటివి అనేకమైన చర్యలు రావాలని కోరుతున్నారు. కాని ఇక్కడకు సంబంధించినంతవరకు మన ప్రభుత్వంయొక్క ఆలోచనా విధానంలో యీ కొత్త గాలియొక్క ప్రభావం ఎంతవరకు సోకుతున్నది. ఎంతవరకు పనిచేస్తున్నది అన్నది కొంత సందేహాస్పదంగా ఉన్నది. రెండు మూడు రోజులుగా మన హౌస్ ముందుకు వచ్చిన సంఘటనలు చెబుతాను. ఒక కృష్ణా జిల్లాలో ఒక గ్రామంలో బంజరు భూమి ఉంటే, అక్కడ వ్యవసాయ కూలీలందరు కలిసి ఒక సొసైటీ పెట్టుకొంటే, ఆ సొసైటీని రిజిస్టర్ చేసిన తర్వాత వారు దానిని సాగుచేసుకొన్న తర్వాత, ఆ భూమిని తిరిగి వారి దగ్గరనుండి విత్తనాల కేంద్రం కోసం తీసుకొన్నారు. తీసుకొన్న తర్వాత వాటికి నష్టం వచ్చిందట. మళ్ళీ తిరిగి దానికి వేలంపాట పెడతామని చెప్పటం జరిగింది. అందుకు ప్రక్కన భూస్వాముల భూములు లేవా? నిజంగా విత్తనాల కేంద్రాలకు భూమి కావాలంటే, పెద్ద పెద్ద భూస్వాములు, కొంతమంది అధికారులు,

వీరంతా కలిసి బంజర్లు ఆక్రమించుకొన్న వాటిని మీరు తీసుకొంటే ఎన్ని వందల క్షేత్రాలైనా పెట్టవచ్చును. దానిని గురించి జాగ్రత్తగా యోచించే యోచన మన ప్రభుత్వానికి ఉన్నదా? మొన్న ముఖ్యమంత్రిగారు వేలంపాట స్టాప్ చేస్తామని చెప్పారు. అయితే ఇప్పటికే వేలంపాట జరిగిపోయిందనే నా అనుమానం ఇది చిన్న విషయమే అనుకోండి. చిన్న విషయంలో మనం జాగ్రత్తగా లేనపుడు పెద్ద విషయాలలో అసలు ఉండదు. ఇవాళ నక్సలైట్స్ సమస్య విషయంలో ప్రభుత్వం తీసుకొన్నటువంటి వైఖరి ఏమిటి? రోజుకు ఇద్దరు, ముగ్గురును కాలుస్తున్నమాట వాస్తవము. బ్రహ్మాండమైన పోలీసు బలగం పెట్టిన మాట వాస్తవం నిజంగా అక్కడ జరుగుతున్న దారుణమైన దోపిడి - చింతపల్లి తాలూకాలో ఒక గ్రామంలో 200 రూ. మాత్రం షావుకారు అప్పు ఇచ్చి ఆ గ్రామంలో ఉన్నటువంటి 100 ఎకరాలు పల్లపు భూమి మొత్తం అంతా వారు తీసుకొన్నారు దానికి మనం ఇస్తున్న రక్షణ ఏమిటి? మీరు చెప్పవచ్చును. 1917 రెగ్యులేషన్స్ పెట్టాము; చట్టం పెట్టాము: 1959 లో మళ్ళీ సవరణ చట్టం పెట్టామని—చెప్పవచ్చును అక్కడ ఉన్నటువంటి ఏజన్సీ రైతాంగానికి న్యాయం సమకూర్చాలనే ఉద్దేశ్యం, సిన్సియారిటీ, సీరియస్‌నెస్ యీ ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను. 1959 లో ఇల్లీగల్ ట్రాన్స్‌ఫర్స్ చేయడానికి, ప్లేన్స్ వాళ్లు తీసుకోడానికి వీలు లేదని సవరణ చట్టం పెట్టారు. కాని ఈ రోజువరకు దానికి రూల్స్ ఫ్రేమ్ చేయకపోవడంవల్ల అక్కడ ఉన్నటువంటి రైతాంగం అంతా భూమి పోగొట్టుకొంటున్నారు. నేను యివ్వాళ చెప్పదలచుకొన్నది—సీరియస్‌నెస్ ఉండాలి. కొంత కాకపోతే కొంత అయినా మన ఆలోచనలపైన ప్రభావం నోకించకపోతే మనం ఎన్ని మాటలు చెప్పుకున్నా ప్రయోజనం ఉండదని మనవిచేస్తున్నాను భూసంస్కరణల గురించి మొన్ననే ఇందిరాగాంధిగారు సర్క్యులర్ పంపించారు. ఇందాక మిత్రులు మాట్లాడారు మళ్ళీ నేను చెప్పదలచుకోలేదు. ఇవ్వాళ ఆంధ్ర దేశంలో సీలింగ్ లిమిట్‌కు మించిన భూస్వాములు లేరని మీ ఉద్దేశ్యమా? ఆ ఉన్నటువంటి వాటిని తీసుకోడానికి చేతకాదని మీ ఉద్దేశ్యమా? ఈ రెండింటిలో ఏదో ఒకటి బైట పెట్టమని కోరుతున్నాను. చేయదలచుకుంటే—where there is a will there is a way. నిజంగా భూసంస్కరణలు అమలు జరిపి స్వంత శ్రమతో కృషి చేసే వ్యవసాయదారునికి ఎంత అవసరమో అంతవరకు భూమి విడిచి పెట్టండి. మిగిలినది తీసుకొని ఒక పూల్ పెట్టి ఒక కో-ఆపరేటివ్ సొసైటి పెట్టి వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు వ్యవసాయోత్పత్తికి కావలసిన ఉత్సాహాన్ని కలుగజేయండి నిజంగా మీరు చేయదలచుకొన్నట్లయితే రికార్డ్ ఆఫ్ రైట్స్ ప్రిపేర్ చేయండి. రికార్డ్ ఆఫ్ రైట్స్‌కు ఒక టైమ్ పెట్టండి మూడు నెలలు నాలుగు నెలలు టైమ్ పెట్టి రికార్డ్ ఆఫ్ రైట్స్ ప్రిపేర్ చేయండి. జాయింటు కుటుంబాలయొక్క ఆస్థులు ఎంత ఉన్నాయో చూడండి. వాళ్ళ కూతుళ్ళ పేరిట, కొడుకుల పేరిట ఎంతెంత పెట్టుకొన్నారో తీయండి ఆ లెక్కలన్నీ ఏ గ్రామానికి ఆ గ్రామంలో తెలుస్తాయి. ఒక రైతు న్యాయంగా సేద్యం చేసుకోడానికి ఎంత కావాలో ఆ గ్రామంలో ఉన్న గ్రామసభనే నిర్ణయించమని చెప్పండి. That is the same way of tackling this matter. కనీసం బంజరులైనా యివ్వండి. ఇవ్వాళ

భూస్వాములు ఆక్రమించిన బంజరులకు నెల రోజులు టైమ్ పెట్టి అది యిప్పించక పోతే ఈ గవర్నమెంటుయొక్క ఉద్దేశ్యం—భూస్వామ్య తత్వం కాకపోతే యిది ఏమిటి అని నేను అడుగుతున్నాను. ఈ విషయంలోనే కాదు ఇంతకన్న ముఖ్యమైన విషయం, నాలుగవ పంచవర్ష ప్రణాళిక రాబోతున్నది. దీనిపట్ల మనయొక్క వైఖరి ఏమిటి ? అప్రోచ్ ఏమిటి ? మన ప్రభుత్వం 1950-51 నుంచి ప్రారంభించి 15 సంవత్సరాల పాటు మూడు పంచవర్ష ప్రణాళికలు మనం పూర్తి చేశాము. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన తరువాత మనం వేసుకొన్న టార్గెట్స్‌కు. మనం తీసుకువచ్చిన అచీవ్‌మెంట్స్‌కు ఉన్న గాప్ పెరుగుతున్నదా, తరుగుతున్నదా అనే విషయం యోచించవలసిన అవసరం లేదా ? మళ్ళీ యింకొక ఎక్సర్‌సైజ్ ఆఫ్ బడ్జెటింగ్, మళ్ళీ ఒక ప్లాన్ తీసుకువచ్చి ప్రారంభం అయిందని రాగాలు తీస్తూ మన ముఖ్యమంత్రిగారు చాల సాగదీసి చమత్కారంగా చెప్పారు ప్లాన్‌లో రాడికల్‌గా రి ఓరియన్‌టేషన్ లేకపోయే మాట అయితే యిట్లాంటి ప్లానులు ఎన్ని తీసుకువచ్చినా శుద్ధదండగ అని. అనవసరంగా సష్టం కలిగించడం తప్ప యింకొకటేమి కాదని మనవి చేస్తున్నాను. రు. 20 వేల కోట్లు ఖర్చు పెట్టినప్పుడు మనం ఆదర్శాలు ఏమని పెట్టుకొన్నాము ? పర్ కాపిటా ఇన్‌కం 15, 20 ఏళ్లలో రెండు రెట్లు పెంచాలి అనుకొన్నాము. కాని ఆచరణలో చూస్తే 21 పర్సంట్ మాత్రమే పెరిగింది. అదే విధంగా ఫుడ్ గ్రెయిన్స్ సెల్ఫ్ సఫిషియన్సీ 1965-66 కు తీసుకువద్దాము అనుకొన్నాము. ఇవ్వాళ ఉన్న పరిస్థితి ఏమిటి ? 100 కోట్ల రూపాయలు పెట్టి ప్రతి సంవత్సరము మనం దిగుమతి చేసుకోవలసిన పరిస్థితిలో ఉన్నాము. అలాగనే ఇన్ ఈక్వాలిటీస్ ఆఫ్ ఇన్‌కమ్‌ను తొలగించాలి అనుకున్నాము. వాటిగి గురించి నేను చెప్పనక్కరలేదు. హజారీ కమిషన్ రిపోర్టులో అనేకమైన వివరాలు ఉన్నాయి. అన్నిటికన్న ముఖ్యమైనది 1965-66 నాటికి యితర దేశాలమీద మనం ఆధారపడడం పూర్తిగా మానేద్దాము అని టార్గెట్ పెట్టుకొన్నాము. ఇవ్వాళ ఉన్న పరిస్థితి ఏమిటి ? విదేశాలపైన మనం చేసిన ఋణాలు 5,413 కోట్ల రూపాయలు. ఈ పద్ధతిలో పోయే మాట అయితే మరొక 20 వేల కోట్ల రూపాయలు 4వ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెడతారు అనుకోండి, ఎప్పటికైనా సరే వ్యవసాయ కూలీలకు పేద రైతులకు కార్మికులకు లివింగ్ స్టాండర్డ్స్ పెంచగలరా అని అడుగుతున్నాను. పెంచలేరు. అందుచేత 4వ ప్లాన్‌కు కావలసిన అప్రోచ్ విషయంలో మనం మార్చుకోకపోయే మాట అయితే మనం అనుకొన్న ఫలితాలు, ఆశించిన ఫలితాలు తీసుకురాలేము. మనదేశం యింకా యింకా అధోగతిలోకి పోతూ ఉంటుందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అయితే మన ప్లాన్‌లో ఉన్న లోపం ఏమిటి ? ఇటువైపు ఉన్న ఒక మిత్రుడు చెప్పారు. గవర్నమెంటు నడుపుతున్న కొన్ని ఫాక్టరీలు బాగాలేవు, కాబట్టి పబ్లిక్ సెక్టార్ అంతా యూస్‌లెస్. అవన్నీ ప్రైవేటు సెక్టారులో యిస్తే పోతుందనే డైరక్షన్ రత్నసభాపతిగారు మనవి చేశారు. నేను వారికి ఒక్కటే చెప్పదలచుకొన్నాను. అందులో ఉన్న పొరపాటు అదికాదు. ఇవ్వాళ గవర్నమెంటు టేకప్ చేసిన రైల్వేస్ ఉన్నాయి. దానిలో లాభం వస్తున్నది. పి. అండ్ టి

డిపార్టుమెంటు తీసుకున్నాము. దానిలో లాభం వస్తున్నది. అలాగే మరికొన్నిచోట్ల మంచి ఆఫీసర్స్ ఉన్నచోట, అనేకమైన కన్‌సరన్స్‌లో చాల జాగ్రత్తగా నడిచిన చోట్ల బాగా లాభాలు వచ్చిన కాలం ఉన్నది. పొరపాటు అక్కడ కాదు ఉన్నది? పొరపాటు ఎక్కడ అంటే—మన యొక్క ప్లాన్‌లో, మూలమైన విషయాలు మనం తీసుకొన్నప్పుడు, కాపిటలిస్టు పాత్ ఆఫ్ డెవలప్‌మెంటు మనదేశం తీసుకొన్నది తప్ప సామాన్య ప్రజలకు కావలసిన పద్ధతిలో తీసుకోలేదని మనని చేస్తున్నాను పబ్లిక్ సెక్టార్ తీసుకొన్నప్పటికిని పబ్లిక్ సెక్టార్ కూడ ప్రైవేట్ కాపిటల్‌ను యింకా పెంచి పెద్దది చేసి మనోపలీస్‌ను పెంచడానికి ఉపయోగపడింది. మన దేశంలో, అపునో కాదో మనమందరము చూడనే చూశాము. ఇవ్వాళ కమ్యూనిస్టు పార్టీ తరపున మేము చెప్పదలచుకొన్నది ఏమంటే—మీ యొక్క ఆలోచన విధానం లాభం లేదు. మన దేశంలో ఉన్న ప్రజాస్వామిక శక్తులన్నీ చాల జాగ్రత్తగా ఆలోచించవలసింది ఒకే ఒక అంశం. పెట్టుబడిదారీ పద్ధతిలో ఈ ప్లానింగ్ చేసినంతకాలం దీనిని మార్పు చేయలేము. దీనివల్ల ప్రయోజనం ఉండదు. ఎన్నివందల వేల కోట్ల రూపాయిలు తీసుకువచ్చి ఆ చిల్లి కుండలో పోసినప్పటికి అవి క్రింద నుంచి పోతూనే ఉంటాయి. అయితే నేను చెబుతున్న మార్గం ఏమిటి అని అడగవచ్చు రిసోర్సెస్ లేకుండా ఏ పని చేయలేము మా ప్రాంతానికి వెడితే మాకు స్టీలు ప్లాంట్ గురించి ఏమి చేస్తున్నారని ప్రజలందరు అడుగుతున్నారు. గోదావరిలో 90 పాళ్ల నీరు సముద్రంలోకి పోతున్నది. ఒక్క ప్రాజెక్టు కట్ట లేకపోవడం ఎమిటి? యిన్ని సంవత్సరాలైంది స్వతంత్రం వచ్చి అని జనం అడుగుతున్నారు. అలాగనే తెలంగాణలో, అలాగనే రాయలసీమలో, అన్నిచోట్ల సత్వరమే మాకు డెవలప్‌మెంటు కావాలి అని అడుగుతున్నారు. ఏది చెప్పినా ముఖ్యమంత్రిగారు రిసోర్సెస్ లేవు, డబ్బు లేదు, మమ్మల్ని ఏమి చేయమంటారని చెపుతున్నారు. ఈ దేశాన్ని బాగు చేయాలనే ఆలోచన మనస్సులో కించిత్తు అయినా ఉండే మాట అయితే మేము మార్గాలు చెపుతున్నాము అనుసరించండి. రిసోర్సెస్ విషయంలో ఒకటి చెప్ప దలచుకొన్నాను. మొదటిది నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంక్స్. అది చేశారు. నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంక్స్ ఎప్పటినుంచో కమ్యూనిస్టు పార్టి చెపుతూ ఉంటే కొంతమంది మమ్మల్ని హేళన చేస్తూ ఉండేవారు. పార్లమెంటులో ఎక్కడో మాట్లాడుకోవలసింది, మాకు ఎందుకు ఈ గొడవ అని. ఈ రోజున ప్రతి రైతుకు కూడ దీనితో సంబంధం ఉన్నది. 1,300 కోట్ల అగ్రికల్చరల్ క్రెడిటు రిక్వయిర్‌మెంట్సు అయితే అందులో కో అపరేటివ్స్ ద్వారా యిస్తున్నది 300 కోట్లు మాత్రమే రు. 1000 కోట్లకు మనం మనిలెండర్స్ దగ్గరకు పోతున్నాము.

కాబట్టి అది చాలముఖ్యమైనది. మేము ఎప్పటినుంచో చెపుతున్నాము. ఇప్పటికైనా చేశారు చాల సంతోషము. కాని బ్రిటన్‌లో చేసిన కోల్ బోర్డు నేషనలైజేషన్ మాదిరి జరగకుండా వుండాలి. అక్కడ కోల్ పరిశ్రమ నేషనలైజ్ చేసినప్పుడు అందులో ఎవరైతే పరిశ్రమదారులు వున్నారో వాళ్లే నెమ్మదిగా అందులో బోర్డు ఆఫ్ డైరక్టర్స్ స్థానాలు సంపాదించుకొని దానిని సాబటైజ్ చేశారు అట్లా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. టాక్సివాడి దగ్గరనుంచి రిక్షావాడి దగ్గరనుంచి దీనివల్ల నాకు లాభం ఏమిటి అని అడుగుతున్నారు. వారికి కావలసిన సెక్యూరిటీ యిచ్చి సమస్యలను పరిష్కారం చేయాలి. ఇంపోర్టు అండ్ ఎక్స్‌పోర్టు ట్రెడ్ గురించి చెప్పారు అగ్రికల్చర్ ఇన్‌కంటాక్సు గురించి ఎప్పటినుంచో ప్రపోజల్ వున్నది. ఇప్పటికైనా డెసిషన్ తీసుకోమంటున్నారు. జనరల్ ఇన్సూరెన్సు విషయం యింతకుముందు అనేకసార్లు చెప్పడం జరిగింది. ఈ జనరల్ ఇన్సూరెన్సు విషయంలో యింకా అలస్యం చేయవలసిన అవసరంలేదు. ఇదివరకు ప్రభుత్వం అప్పుడప్పుడు క్రాప్ ఇన్సూరెన్సు పెడతామని అంటూ ఉండేవారు. కాని యిప్పుడది చెప్పడం మానివేశారు. క్రాప్ ఇన్సూరెన్సు పెట్టాలంటే మళ్ళీ డబ్బుకావాలి. జనరల్ ఇన్సూరెన్సులాంటిది తీసుకుంటేతప్ప ఎట్లా ఈ మార్పులు చేయగలుగుతారా అని అడుగుతున్నాను. ప్రొహిబిషన్, భూదీబోర్డు ఒక్కమాటతో ఒక్క కలంగీటుతో ఎగరగొట్టి పారేశారు. ఇంకా ఈ రోజువరకు వారి రాజకీయబంధువులకు కావాలని పెట్టుకోవడం యిది ఒక క్రయిమ్ అని ఫీల్ అవుతున్నాను ప్రొహిబిషన్, భూది ఈ మాటలు తీసిపారేయడం మంచిది. వాటి కాలం అయిపోయింది. అదేవిధంగా 75 మోనావలి హౌసెస్ వున్నాయి. వాటిని సత్వరమే తీసుకోవడమే మంచిది. ఈ రకమైన పద్ధతులలో ఆలోచన చేయకపోతేమాత్రం మనదేశం బాగుపడడం చాల కష్టం. ఎన్ని వందల కోట్లు మనం ఖర్చుపెట్టినప్పటికి మళ్ళీ ప్రజలను పీడించి, మళ్ళీ అమెరికానుంచి 5,4000 కోట్లు యింకా మరికొంత తీసుకురావలసిన పరిస్థితి ఎందుకు? విదేశాలనుంచి పి. ఎల్. 480 కాని యు. ఎస్. ఎయిడ్ ప్రోగ్రాంకాని పూర్తిగా ఆపుచేయవచ్చును. టెక్నికల్ నో హౌ కోసం రీజనబుల్ టరమ్స్‌మీద ఎగ్రిమెంటు చేసుకోవచ్చును. ఎయిడ్ కోసం ఎంతమాత్రం అభివృద్ధికావలసిన దేశాలు ఇప్పుడున్న పరిస్థితులలో అంగీకరిస్తే ప్రమాదకరం. ఎడ్యుకేషను గురించి చెప్పి ముగిస్తాను. మనం అనేక ఎక్స్‌పెరిమెంట్లు చేస్తున్నాము. రకరకాలైన ఎక్స్‌పెరిమెంట్లలో విద్యార్థులు ఎందుకు పనికిరాకుండా పోతున్నారు. అందరికి ఎట్లాగు ఉద్యోగాలు ఇవ్వలేకపోతున్నాము. పాలిటెక్నిక్సులోను ఐ.టి.ఐ. లలోను విద్య వర్క్ ఓరియంటెడ్‌గా లేదు. థియరీ మాత్రం నేర్పుతున్నారు. చిన్న వర్క్‌షాప్ పెట్టుకుని నడుపుకోవాలన్నా వారివల్ల కాదు. వేరే ఎప్రెంటిస్ చేస్తే తప్ప ఎందుకుపనికిరాదు. అక్కడ ఎడ్యుకేషన్ మెథడ్‌లో మార్పు తీసుకురాకపోతే చిన్న యూనిట్లను పెట్టుకుని బ్రతికే అవకాశం కల్పించకపోతే ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ వై. చిన్నయ్య (రేపల్లె) :—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్నివిషయాలు సభవారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో కొన్నిజిల్లాలలో తుఫాను రావడం, దానివల్ల రైతులకు తీవ్రమైన

నష్టం సంభవించడం అందరికి తెలిసిన విషయమే. గుంటూరు జిల్లాలోని బాపట్ల, రేపల్లి తాలూకాలలో దాల్వా పంట సిద్ధంగా వున్న సమయంలో తుఫాను వచ్చి అంతా నాశనమైపోయింది. నాముందు వెంకట్రావుగారు చెప్పారు కాని ప్రభుత్వం చేసిన సహాయానికి కూడా అభినందించి వుంటే బాగుండేది.

శ్రీ వై. వెంకట్రావు —అది మీరు చెప్పండి.

శ్రీ వై. చిన్నయ్య :—ఇండ్లు వాకిళ్ళు పోయిన ప్రజానీకానికి అన్నదానం చేస్తారు. బట్టలు ఇచ్చారు. అనేకవిధాల సహాయంచేశారు. కొన్ని లోట్లు ఉంటాయి. ఏదైనా చేసినప్పుడే లోట్లుకూడా ఉంటాయి. వాటిని సర్దుబాటు చేయవలసిన బాధ్యత అందరిపై ఉంది. దెబ్బతిన్న రైతులకు లోన్సు ఇచ్చే ఏర్పాటు ప్రభుత్వంచేసినా లోన్సు పంచడంలో కొన్ని లోపాలు జరిగాయి. గ్రామ మనసబులు, కరణాలు రైతులను బాధపెట్టారు. రేపల్లి తాలూకాలో తెనాలి తాలూకానుంచి వచ్చే డ్రెయిన్సు రెండు ఉన్నాయి వాటిని రిపేరు చేస్తేనే కాని రైతులకు ప్రయోజనం లేదు. వాటిని తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అక్కడ మత్స్య పారిశ్రామికులు ఎక్కువగా ఉన్నారు. వారి ప్రయోజనానికై ఒక స్కీమును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు :—అధ్యక్షా, ఈ రోజున ప్రవేశపెట్టిన బడ్జెటును చూస్తే ప్రజల కష్టాలు గురించి కాని ఏ ఇతర ప్రజల సమస్యలను గురించి కాని ప్రస్తావించ కుండా దారితెన్ను లేకుండా ఉన్నది. బ్రిటిషువారి కాలంలో మాదిరిగానే స్వతంత్రం వచ్చిన తరువాత కూడా అధికారులు వ్రాసి ఇచ్చిన దానికి సంతకాలు పెట్టడమే తప్ప రాష్ట్రం మొత్తంమీద ఉన్న పరిస్థితి ఏమిటి, దానినుంచి బైటపడడం ఎట్లా, వెనుక బడిన ప్రాంతాల అవసరాలు తీర్చడానికి ఏమి చేయవలసి ఉంటుంది, ఇటువంటి ముఖ్య మైన వాటిపై ఎటువంటి ప్లాను లేని కారణంవల్ల మొత్తం సమస్యలు పరిష్కారం కాకుండా ఉండడం జరుగుతోంది. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయక రాష్ట్రం అని చెబు తున్నాము. అటువంటప్పుడు ఇక్కడ వ్యవసాయ సంస్కరణలు తీసుకువస్తామని చెప్పడం, లేదా తీసుకువచ్చినట్లు వ్యవహరించడమే తప్ప, వాటి ప్రాముఖ్యత గమనించి వ్యవహారం చేస్తున్నట్లు కనబడదు. భూస్వాములతో కూడిన ప్రభుత్వం కనుక ఆ మనస్తత్వంతోను తమ ఆదాయాలు పోకుండా ఉండడానికి కావలసిన భౌతిక పరిస్థితు లను కల్పిస్తూ శాసనాలు చేయడమే తప్ప పేద జనానికి మధ్య తరగతి ప్రజానీకానికి కావలసిన పరిస్థితులు కలిగించకుండా ఉండడం జరుగుతోంది. పేదవారికి బంజరు భూములకు పట్టాలు లేకపోయినా వందల ఎకరాలున్న వారికి మాత్రం పట్టాలు ఇస్తు న్నారు. ఎమ్. టి. రాజు గారిని గురించి అనేకసార్లు సభ్యులు చెబుతూ వచ్చారు. ఆయన వందల ఎకరాలు ఎట్లా పొందగలిగాడు ? అదే పరిస్థితి పేదవారికి ఎందుకు కలుగ చేయలేకపోతున్నాము ? భూస్వామ్య మనస్తత్వం కలిగిన ప్రభుత్వం కనుక తన వర్గానికి కావలసిన సదుపాయం కలిగిస్తోందని అనుకోవాలి. 20 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలోను తేటతెల్లం అవుతున్న విషయం ఇదే. ఆంధ్ర రాష్ట్రంలో

పరిశ్రమలు తక్కువ. ఏమైనా ఉంటే హైదరాబాదులోను విశాఖపట్నంలోను ఉన్నాయి. పరిశ్రమలలోని కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తే, తమ సంఘాల ద్వారా తీర్మానాలు చేసి లేబరు డిపార్టుమెంటుకు పంపితే పరిశీలించడం జరుగుతోందనడమే కాని కావలసిన సదుపాయాలు కలుగజేయునప్పుడు, ఉత్పత్తి ఎట్లా అవుతుందనేది ప్రభుత్వం ఆలోచించకుండా, సమ్మెలను అణచివేయడమే విధానంగా పెట్టుకుంటే, ఉత్పత్తి ఎట్లా ఎక్కువ అవుతుంది, దేశం ఎట్లా అభివృద్ధి అవుతుంది అని అడుగుతున్నాను. కార్మికులు సమ్మెచేస్తే దాని విచ్ఛిన్నం చేయాలని నాయకత్వాన్ని దెబ్బ కొట్టాలని అరెస్టులు చేయాలని ప్రయత్నమే తప్ప సమస్యలను పరిష్కరించడానికి చూడకపోతే పెట్టుబడిదారీ విధానానికి కావలసిన పరిస్థితులు ప్రభుత్వం కలిగిస్తున్నది తప్ప ఏమీ కనబడదు. పెట్టుబడిదారులకు అనుకూలంగా ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్టును ఉపయోగించి వారికి రక్షణ కలిగిస్తున్నది. అనేక సమ్మెలను నిషేధించడం, నాశనం చేయడానికి పూనుకోడం, కార్మికుల హక్కులను ఒప్పుకోకుండా ఉండడానికి ప్రభుత్వం పూనుకుంటోంది అంటే విచారకరమైన విషయం. ఈ విధంగా రైతాంగం విషయంలోను కార్మికుల విషయంలోను కూడా ప్రభుత్వ విధానాలు సరిగా లేవని చెప్పవలసిఉంది. కార్మికులు తమ హక్కులకోసం పోట్లాడుతుంటే సెక్షను 144 క్రింద తుపాకులు కాల్చడానికి కూడా వెనుకాడలేదంటే కార్మికుల హక్కులను కాలద్రోసి పెట్టుబడిదారులు తమ ఇష్టం వచ్చినట్లు దోచుకోడానికి వీలు కల్పించడం తప్ప మరేమీ కాదు. ఈ రకంగా లా అండ్ ఆర్డరు పేరుతో ఎంతవరకు వెళ్లారో ఆలోచించవలసి ఉంటుంది. మాజిల్లాలో పరిశ్రమలు పెరుగుతున్నాయి, కాని నీరు లేదని అవికూడా పోతున్నాయి. పరిశ్రమలకోసం గోదావరినీరు కొన్ని లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుఅయినా తీసుకురావలసిన అవసరం వున్నదా లేదా అంటే చూస్తున్నాము, పరిశీలిస్తున్నాము అనే సమాధానాలు చెబుతున్నారు. వ్యవసాయికంగా మాజిల్లా చాలా వెనుకబడివుంది. 5 లక్షల రూపాయల ఖర్చుఅయ్యే తమిరిగడ్డ కావాలని 20 సంవత్సరాలనుండి కోరుతున్న ప్రజలు చనిపోతున్నారు, మంత్రివర్గాలుకూడ మారిపోతున్నాయి. మరి ఏ మంత్రివర్గములో యీ తమిరిగడ్డ కట్టుతారో నాకు అర్థంకావడంలేదు. ప్రజల సమస్యలు పరిష్కరించినవాడే ఏ ప్రభుత్వమైన ఎల్లకాలం వుండడానికి ఆస్కారం వుంటుంది. లేకపోతే, ఎప్పుడువుంటుందో, ఎప్పుడుపోతుందో దేవుడికే ఎరుక.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి (ఒంగోలు) :— అధ్యక్షా, ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును సమర్థిస్తూ మీద్వారా ప్రభుత్వ దృష్టికి కొన్ని సూచనలు తెస్తున్నాను వర్జీనియా పొగాకు గుంటూరు జిల్లాలో ముఖ్యమైన వ్యాపార పంట. అక్కడ రైతులు పొగాకు పండించటంవల్ల, పొగాకు ఎగుమతులవల్ల కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వానికి విపరీతమైన ఏక్సయిజు డ్యూటీ, విదేశీమారకం లభిస్తున్నవి. కాని, ప్రభుత్వం పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించడం లేదు. పొగాకు తోటలు విపరీతంగా వేసి రైతులు చాలా నష్టపడుతున్నారు. పొగాకు విలవలు చాలా వుంటున్నాయి తద్వారా రైతాంగం ఆర్థిక పరిస్థితి చాలా అన్యాయంగా వున్నది. పొగాకుకు సంబంధించినంతవరకు ఒక పొగాకు బోర్డు ఏర్పాటు చేయవలసినదని

రైతులు చాలాకాలంనుంచి ఆందోళన చేస్తున్నారు. పొగాకు బోర్డు ఏర్పాటు చేస్తే పొగాకుకు లాయకీకాని భూములలో ఆ పంట పండించకుండా వుండటమే గాక, విదేశాలకు నాణ్యమైన సరుకునే ఎగుమతి చేసే అవకాశం వుంటుంది. ప్రభుత్వం వెంటనే టుబాకో బోర్డు నిర్మించి పొగాకు ఉత్పత్తిదారులను రక్షించవలసినదిగా కోరుతున్నాను. కొన్ని చవిటిపర్ర భూములలో కూడ పొగాకు పండుతుందని ఎక్స్‌పోర్టు కౌన్సిలువారు చెప్పినందువల్ల ఆ భూములను నాగార్జునసాగరు ఆయకట్టులో చేర్చకుండా రైతులు పొగాకు పండించుతున్నారు. సాయిల్ టెస్టుచేసి ఆ భూములు పొగాకుకు అనువైనవి కాదని తేల్చినప్పటికీకూడా ఆ చవిటిపర్రలను నాగార్జునసాగరు ఆయకట్టులోనుంచి తొలగించి పొగాకు పండిస్తే, అది నాణ్యమైనదికాక, ఎక్స్‌పోర్టు కానందువల్ల రైతులు చాలా నష్టపడుతున్నారు కాబట్టి లక్షల ఎకరాలు— చవిటిపర్ర భూములుగా వున్నవాటినన్నిటినీకూడా నాగార్జునసాగర్ ఆయకట్టులోచేర్చి ఈ పొగాకు రైతులు నష్టపడకుండా చేయవలసిందిగా ప్రభుత్వంవారికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం పొగాకు రైతులకు సహాయం చేయడంలేదు. పొగాకు బారెన్సుకు బొగ్గు రేకులు, ఇనుప సామానులు కావలసి వున్నాయి. బొగ్గు కొరతగా వుంది. మన రాష్ట్రంలో సింగరేణి బొగ్గు గనులున్నాయి. కాని, అక్కడినుంచి రైతులకు బొగ్గు సకాలంలో సప్లయి కావడం లేదు. కేంద్రప్రభుత్వం—రైల్వే బోర్డు వేగన్సు సకాలంలో సప్లయి చేయనందువల్ల నార్త్ ఇండియానుంచి ఎక్కువ ధరకు బొగ్గు దిగుమతి చేసుకోవలసివస్తోంది. మన రాష్ట్రంలో వున్న సింగరేణి కాలరీస్‌లో విపరీతంగా బొగ్గు నిలవ వున్నది. రైల్వేవారు వేగనులు అలాటు చేయడం లేదు. అందువల్ల రైతులకు సకాలంలో బొగ్గు సప్లయి కావడంలేదు. వెనువెంటనే రైల్వే బోర్డువారిని సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసాలలో పొగాకు పరిశ్రమకు ఎక్కువగా వేగన్సు ఎలాటు చేయవలసిందిగా కోరాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బొగ్గు గొట్టాలు చాలా అవసరం. ఈ మధ్య వచ్చిన తుఫానువల్ల బారెన్సు ఎక్కువగా పాడయిపోయాయి. గొట్టములు, రేకులు అగ్రికల్చరు డిపార్టుమెంటు ద్వారాగాని, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుద్వారాగాని సప్లయి చేయించాలి. ఇవి మార్కెటులో చిక్కడంలేదు. తాతా కంపెనీకి ప్రత్యేకంగా వ్రాసి కో ఆపరేటివ్ సొసైటీలకు అలాట్‌మెంట్ వచ్చేటట్లుగా చేయవలసిందిగా కోరుతున్నాను. గ్రామీణ మంచినీటి విషయం వుంది. మెట్టతాలూకాలలో బావులు త్రవ్వినాకూడా త్రాగడానికి నీరు లేదు. మా ప్రాంతములోకి నాగార్జునసాగర్ కాలువ వస్తున్నది. ఇరిగేషనుకు సప్లయి చేయకపోయినా చెరువుకు సప్లయిచేసి త్రాగునీటి వసతి వెంటనే కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి.—ఆ విధంగా యిస్తున్నారా లేదా?

శ్రీ సి హెచ్. రామచంద్రారెడ్డి :—ఇస్తున్నారు; లేని ప్రదేశాలలో చెరువులు నింపి మంచినీటి సప్లయికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. నదులలో వృధాగాపోయే నీటిని తీసుకొని లిఫ్టు యిరిగేషనుద్వారా భూములు సాగుచేసుకుంటున్నారు. ఆ నీటికి ప్రాజెక్టుక్రింద వాటర్ సెస్సులు వేసినట్లుగానే వేసి వసూలుచేస్తున్నారు.

రైతులు నీరు వృధాగా పోకుండా చేస్తున్నారుకాబట్టి వారికి ఒక ఇన్‌సెంటివ్ వాటర్ సెస్ లేకుండా చేయవలసిందిగా కోరుతున్నాను. కొన్ని పట్టణాలలోనూ, గ్రామాలలోనూ ప్రభుత్వంవారి క్వారీలు వున్నాము. వాటిని ప్రభుత్వంవారు ఒక ప్రత్యేక వ్యక్తికి కౌలుకు యిస్తున్నారు. అటువంటి క్వారీలను స్థానిక సంస్థలకు ఆదాయం వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం వుంటుంది. మునిసిపల్ ఏరియాలలో వున్న క్వారీలు మునిసిపాలిటీలకు. పంచాయితీ ఏరియాలలో వున్న క్వారీలు పంచాయితీలకు అప్పగించినట్లయితే ఆయా సంస్థలకు లాభం వచ్చి అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం వుంటుంది కాబట్టి అట్లా అప్పగించవలసిందిగా కోరుతున్నాను. హరిజనుల ఇండ్లస్థలాల విషయంలో చాలా జాప్యం జరుగుతున్నది. ఒక ఊరిలో ఒక చిన్న రైతుకు రెండు యకరాల భూమి కావాలని దరఖాస్తు చేసుకుంటే—రైతుకు 20, సం. క్రిందట మార్కెటు వాల్యు యిస్తున్నారు. ప్రస్తుతపు మార్కెటు వాల్యూ యిచ్చినట్లయితే ఆ డబ్బు తీసుకొని ఆ బీదవారు యింకొకచోట కొనుక్కోటానికైనా అవకాశం వుంటుంది. ప్రస్తుతపు మార్కెటు రేటు యిస్తే భూములుకూడా వస్తాయి. ఇండ్లస్థలాల సమస్య కొంతవరకు పరిష్కారంకూడా అవుతుందని మనవి చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో ఒక హార్స్‌పవరుకు 25 రు. ల నుంచి 50 రు. లకు పెంచారు. దానివల్ల రైతులు చాలా బాధపడుతున్నారు. ఎలక్ట్రిసిటిబోర్డువారు దానిని వెంటనే తగ్గించి రైతులకు సహాయం చేయవలసిందిగా మనవిచేస్తూ యీ అవకాశమిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదా లర్పిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి -అధ్యక్షా, మన త్రిలింగదేశం త్రివిధమైన యిబ్బందులకు గురైంది. తెలంగాణా ప్రాంతములో అలజడులు, కోస్తాజిల్లాలలో తుఫాను, రాయలసీమలో కరువుకాటకాలు; సంభవించాయి. ఈ విధంగా వున్న పరిస్థితులలో దురదృష్టవశాత్తు గవర్నరు ఆంధ్రసులో రాయలసీమప్రాంతానికి సంబంధించిన క్షామ పరిస్థితుల గురించి తడవకపోవడం చింతించవలసిన విషయం. ఈ మూడు సమస్యల నుంచి బయటపడడానికి ప్రయత్నం చేయడం అందరి కర్తవ్యం. ఏ పవిత్రమైనభాష భావ సమైక్యతకోసం పెద్దలు త్యాగాలు చేశారో అది యీనాడు వమ్ము అయిపోయే పరిస్థితి వుంది. మనసులు విప్పి సమస్యలు పరిష్కారం చేసుకోడానికి అందరూకూడా పట్టింపులు వదలి, యీ ప్రాంతములో శాంతియుత వాతావరణం ఏర్పడడానికి, యీ భయోత్పాతాలనుంచి బయటపడటానికి ప్రయత్నం చేయాలి. అట్లాగాకపోతే పెద్దలు చేసిన త్యాగాల ఫలితం మనకు దక్కకుండా పోతుందనే విషయం దృష్టిలో పెట్టుకొని విశాలాంధ్ర దృక్పథంతో ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. క్షామానికి గురి అయిన ప్రాంతాలకు తెలంగాణా ప్రాంతానికి ధాన్యాన్ని ఇచ్చే పరిస్థితిలో ఉన్న ప్రాంతాలలో కూడా ప్రకృతి వైపరీత్యంవల్ల, తుఫాను రావడంవల్ల, పంటలకు నష్టం రావడం చాలామంది రైతులకు నష్టానికి గురికావడం జరిగింది. కేంద్రం 1.15 కోట్లు యిస్తానంటోంది. దానితో ఆ ప్రాంతం బాగుపడే అవకాశంలేదు. కేంద్రప్రభుత్వంతో తగాదాపడి అయినాసరే గట్టిగా వత్తిడి తెచ్చి తుఫానుకు గురి

ఐన ప్రాంతాలలో అభివృద్ధి పథకాలు చేపట్టడానికి తగు సహాయం అందించడానికి ప్రయత్నం చేయాలి. కేంద్ర సహాయం ఎంతైనా అవసరం. రాష్ట్ర బడ్జెటుచూస్తే చాలా డిఫిసిట్‌లో ఉన్నది. ఈ పరిస్థితులే కొనసాగిస్తే ఏమాత్రం సహాయం చేయగలిగే పరిస్థితి లేదు. కాబట్టి కేంద్ర సహాయం తీసుకురావాలని కోరుతున్నాను. వరుసగా క్షామానికి గురియైన ప్రాంతం రాయలసీమ. ఇది పదే పదే వల్లిస్తుండే మాటగా తోచవచ్చును. కాని దురదృష్టవశాత్తు దీనినుంచి బైటపడడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లుమాత్రం కనబడడంలేదు. అక్కడ వర్షపాతం చాలా తక్కువ కావడంవల్ల కొన్ని ప్రాజెక్టులు కట్టినప్పటికి కొన్ని కాలువలలోనికి నీళ్ళు పారడం లేదు. నీళ్ళు పంపడం ఆలస్యం అవుతున్నది. పులివెందుల కాలువ ఐనా శ్రీశైలం ప్రాజెక్టు అయినా త్వరగా పూర్తి అయినతరువాత కృష్ణనీరు ఆ ప్రాంతానికి తీసుకు పోవడానికి అవకాశం ఉంటుంది అంటే 10 సంవత్సరాలలోకూడా పూర్తి అవుతుందనే ఆశ కనబడటంలేదు. దీనిని వెంటనే పూర్తిచేసి కొన్ని ప్రాంతాలకు నీరు అందించడానికి ప్రయత్నం చేయాలి. ఏ ప్రాంతానికి నీరు పంపడానికి అవకాశం ఉండదో అట్టి ప్రాంతములో పరిశ్రమలను స్థాపన చేయాలి. ఇటువంటి ప్రయత్నం ఇంతవరకు జరగకపోవడం దురదృష్టకరం. పరిశ్రమలన్నీ పట్టణాలలో ఉండడాన్ని గాంధీజీ వ్యతిరేకించారు. మనం పెద్ద పరిశ్రమలన్నీ పట్టణాలలోనే కేంద్రీకరించి పెట్టడం చాలా దురదృష్టకరం. ఇటువంటి కేంద్రీకరణవల్ల యుద్ధం తటస్థించినా ఏ యితర తగాదాలు వచ్చినా, పరిశ్రమలు దెబ్బతినే అవకాశం ఉటుంది. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండా పోతుంది. రాయలసీమ ప్రాంతంలోకూడా వ్యవసాయానికి అవకాశం లేని ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య పోగొట్టడానికి పెద్ద పరిశ్రమలు పెట్టడం అవసరం. దానివల్ల వాటిపై ఆధారపడిన అక్షిలరీ పరిశ్రమలుకూడా డెవలప్ కావడానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా చేసినట్లయితే అనంతపురంవంటి జిల్లాలలో నిరుద్యోగసమస్య పోగొట్టడానికిమాత్రమే కాక ఆ ప్రాంతం ఎడారిగా మారుతుందనే భావం పోగొట్టడానికి అక్కడ మనుష్యులు ఇకముందుకూడా ఉండవచ్చుననే విశ్వాసం కలగడానికి వీలుంటుంది. కేంద్రంపై వత్తిడి తెచ్చి అయినాసరే పరిశ్రమలు ఇకముందు ఈ విధానాన్ని అనుసరించి పెట్టాలని కోరుతున్నాను. ఈ బడ్జెటులో ఇచ్చిన అంకెలను చూస్తేమాత్రం నిరాశ కలుగక తప్పదు. జీతాలు పెంచడం అనేది ఒకటి యిందులో కనబడుతోంది. ఇంతవరకు జిల్లాపరిషత్తులలో ఆడిటర్లు లేరు. ఈ బడ్జెటులో కనబరిచారు. సంతోషం. ఉపాధ్యాయులకు సంబంధించికూడా వెంటనే కాబినెట్ నిర్ణయం తీసుకుని జీతాలు పెంచే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు బంజరుభూముల సమస్య తీవ్రమైనదిగా ఉంది. 1953 లో కర్నూలులో ఉండగా చేసిన తీర్మానం ఈరోజున 1969 సెప్టెంబరు ఒకటవ తేదీనకూడా పరిష్కరింపబడలేదంటే ఆశ్చర్యం. అనంతపురం జిల్లాలో బంజరుభూముల పంపకానికి ఉద్యమం తీవ్రరూపం దాల్చి భూములను ఆక్రమించుకోవడం జరుగుతున్నది. ఈ సమస్యా పరిష్కారానికి ప్రయత్నం చేయాలి. దేశంలో వచ్చిన మార్పులవల్ల గతంలో చేసిన పొరపాట్లు దిద్దుకోడానికి అవకాశం ఉంది. భూ సంస్కరణల్ల ప్రాధాన్యతను ప్రధానమంత్రికూడా

గుర్తిస్తున్నారు రాష్ట్రప్రభుత్వాలు వెంటనే చర్య తీసుకోవాలని ఆదేశాలు పంపినట్లు తెలుస్తున్నది. ఒక ప్రాంతంలో చాలామందికి బినామీ పట్టాలు ఇవ్వడం జరిగింది. కుటుంబాలలో ఉండే అందరిపేరున, పుట్టినవారికి పుట్టబోయేవారికి, అంత మందిపేరున మార్చారు. అస్థిమాత్రం కొద్దిమంది చేతులలోనే కేంద్రీకరింపబడి వుంది. వ్యవసాయ రంగంలో ముందడుగువేసే పరిస్థితి కలుగలేదు భూ సంస్కరణలు నిక్కచ్చిగా అమలుచేయడానికి ప్రయత్నం చేయాలి అట్లా చేస్తేనే కేంద్రంలో బ్యాంకుల జాతీయ కరణవల్ల వచ్చే అప్పులు దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడానికి, వ్యవసాయ రంగంతో అట్టడుగున ఉన్నవి అభివృద్ధిచెందడానికి వీలు కలుగుతుంది. వ్యవసాయ రంగంలో ఒక రకమైన విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి, భూ సంస్కరణలను వెంటనే అమలుచేస్తేతప్ప దేశాన్ని ముందుకు తీసుకువోలేమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ANNOUNCEMENT

re : SUBSCRIPTION TO STATE LOAN

Sri K. Vijayabhaskara Reddy :—Sir, I am glad to inform the the House that the State Loan has been subscribed before 12 Noon today ; we wanted Rs. 14.5 crores and got 16.5 crores.

Mr. Chairman :—The House now stands adjourned till 8-30 a. m tomorrow.

(The House then adjourned till Half-Past-Eight of the Clock, on Tuesday, the 2nd September, 1969.)